# మనం
జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ - శనివారం 26 ఏప్రిల్ 2025 | సంపుటి: 9 | సంచిక: 119 | పేజీలు:12 | వెల రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


## కస్తూరి రంగన్ కన్నుమూత



శాస్త్రవేత్తగా, సామాజికవేత్తగా, విద్యావేత్తగా శిఖరాయమాన కృషి

- ఇస్రో ఛైర్మన్‌గా లూనార్, సోలార్ ప్రయోగాలకు శ్రీకారం
- భారతీయుల కీర్తిని గగనాంతరాళాలకు చేర్చిన ఘనుడు
- ప్రధాని మోడీ విచారం

2

## తండ్రీబిడ్డలు ఒకేసారి పదో తరగతిలో పాస్





2

### లష్కర్ ఏ తోయిబా టాప్ కమాండర్
## అల్తాఫ్ లల్లీ హతం

బందిపొరా ఎన్ కౌంటర్లో లేపేసిన భారతీయ భద్రతా దళాలు

పహల్గాంలో ఉగ్రదాడి వెనక లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్



2



పహల్గాం మృతులకు నివాళిగా ప్రభుత్వం నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో సీఎం, తదితరులు

## కేంద్రం కఠినంగా వ్యవహరించాలె

ఉగ్రవాదంపై భారత ప్రభుత్వం చేపట్టే ప్రతీ చర్యకూ మద్దతిస్తం

పాకిస్తాన్‌కు గట్టిగా బుద్ధిచెప్పిన 'దుర్గామాత' ఇందిరా గాంధీ

ఆమె స్ఫూర్తితో పీఓకేను భారత్‌లో కలిపేయండి: రేవంత్

2

### పాక్ జాతీయులను
## తక్షణమే వెనక్కి పంపించేయండి

రాష్ట్రాల ముఖ్యమంత్రులతో అమిత్ షా



ఢిల్లీ, ఏప్రిల్ 25: తమ రాష్ట్రాల్లోని పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్ని ...మిగతా 2లో

మిలిటరీ బలగాల సెలవులు రద్దు 2

## భారత్‌పై కాల్పులు

నియంత్రణ రేఖ వెంట మన సైనికులపై దాడులకు తెగబడ్డ పాక్

దీటుగా బదులిస్తున్న భారత వీర జవాన్లు

పహల్గాం ఉద్రిక్తతల నేపథ్యంలో పాక్ సైన్యం కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి దుశ్చర్యకు పాల్పడింది. నియంత్రణ రేఖ వెంబడి పలు ప్రాంతాల్లో పాక్ పోస్టుల నుంచి కాల్పులకు తెగబడింది. అయితే, ఈ శత్రువుల దాడిని భారత ఆర్మీ సమర్థంగా ఎదుర్కొంటోంది. పాక్ సైన్యానికి తుపాలకులతో దీటుగా బుద్ధి చెబుతోంది. అర్ధరాత్రి నుంచి ఈ కాల్పులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ...మిగతా 2లో

## భారత్ సమ్మిట్ షురూ

100 దేశాల నుంచి 450 ప్రభుత్వాల ప్రతినిధులు, కార్పొరేట్ దిగ్గజాల హాజరు

సత్యం, సామాజిక న్యాయాలే ఎజెండా : డిప్యూటీ సీఎం భట్టి

ప్రపంచానికి శాంతిని చాటిన దూత కాంగ్రెస్ : పీసీసీ చీఫ్ మహేశ్

సంతాపదినం కారణంగా హైదరాబాద్ డిక్లరేషన్ నేటికి వాయిదా

2



## ఉగ్రవాదులకు నిధులు, శిక్షణనిస్తున్నం

- ఒప్పకున్న పాకిస్తాన్
- అమెరికా చెప్పడంతోనే టెర్రరిస్టు శిబిరాలకు సహకారమందిస్తున్నామన్న ఆ దేశ రక్షణ మంత్రి



కరాచీ, ఏప్రిల్ 25: తమ గడ్డపై ఉగ్రవాదులే లేరంటూ ఇంత కాలం బుకాయిస్తూ వస్తున్న పాకిస్తాన్ టెర్రరిస్టు గ్రూపులకు ఆశ్రయమిస్తున్నట్టు ఒప్పుకుంది. ఉగ్ర సంస్థలకు నిధులు, ఉగ్రవాదులకు నిజంగానే ...మిగతా 2లో



## హాసన్ గెలుపు

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీపై ఎంఐఎం విజయం

ట్యాంక్‌బండ్, మనం న్యూస్: హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థి మీర్జా రియాజ్ ఉల్ హాసన్ విజయం సాధించారు. పోలైన ఓట్లలో ఎంఐఎం అభ్యర్థి హసన్‌కు 63 ఓట్లు వచ్చాయి. హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసిందని రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి తెలిపారు.

### ఎంఐఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే

బీజేపీ నేత గౌతంరావు

హైదరాబాద్, మనం బ్యూరో: ఎంఐఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్ మూడు వేర్వేరు పేర్లతో ఉన్నప్పటికీ అంతర్గతంగా ఈ పార్టీలన్నీ ఒక్కటేనని ...మిగతా 2లో

## రేపటిలోగా వెళ్లిపోవాలె

తెలంగాణలో ఉన్న పాక్ జాతీయులకు డీజీపీ ఆదేశం

హైదరాబాద్‌లో అక్రమంగా 208 మంది పాకిస్తానీలు

ఐబీ అలర్ట్‌తో రాష్ట్రాన్ని జల్లెడపడుతోన్న పోలీసులు



హైదరాబాద్, మనం ప్రతినిధి: పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థానీయులు భారత్ విడిచి వెళ్లాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు తమ రాష్ట్రాల్లోని పాక్ పౌరులను తక్షణమే వెనక్కి పంపించాలంటూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా శుక్రవారం అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సూచించారు. ఈ నేపథ్యంలో దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని పాకిస్థాన్ జాతీయులను ఆయా ప్రభుత్వాలు గుర్తించి.. వెనక్కి పంపిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా చర్యలకు ...మిగతా 2లో



## నోటీసులకు నో



నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌కు నోటీసులివ్వాలన్న ఈడీ అభ్యర్థనకు ఢిల్లీ కోర్టు నిరాకరణ

నేషనల్ హెరాల్డ్ కేసుకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియా గాంధీ, ఆమె తనయుడు రాహుల్ గాంధీకి నోటీసులు ఇవ్వడానికి ఢిల్లీ కోర్టు నిరాకరించింది. కొత్త చట్ట నిబంధనల ...మిగతా 2లో

## పాకిస్తాన్ నశించాల్సిందే

రావణుడిలా హతమవడం తప్పితే.. కొందరు ఎప్పటికీ మారరు

దుష్టశక్తులకు భారత ప్రభుత్వం సరైన జవాబిస్తుందన్న ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్



హైదరాబాద్, మనం ప్రతినిధి: పహల్గామ్‌లో అమాయక పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటనపై ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కశ్మీర్లో జరిగిన ఈ హత్యలను తీవ్రంగా ఖండించిన ఆయన, ఇది కేవలం మతాల మధ్య యుద్ధం కాదని, ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్న పోరాటమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రామాయణాన్ని ప్రస్తావించిన భగవత్... రావణుడు చివరివరకు మారనట్లే?? కొందరు ...మిగతా 2లో

వక్ఫ్ చట్టంపై కౌంటర్ అఫిడవిట్ సుప్రీం కోర్టుకు సమర్పించిన కేంద్రం 2

## అమెరికాలో 'మేక్ ఇన్ ఇండియా' ఐఫోన్‌లు



పిట్ట పోరు.. పిట్ట పోరు.. పిల్లి తీర్చినట్టు చైనా, అమెరికా వాణిజ్య ఘర్షణలతో లాభపడనున్న భారత్

చైనా నుంచి తరలివస్తున్న యాపిల్ ఐఫోన్ తయారీ యూనిట్

సఫలమవుతున్న మోడీ సర్కారు వ్యూహం



ఢిల్లీ, ఏప్రిల్ 25: అమెరికా, చైనా పరస్పర సుంకాలు విధించుకుంటూ వాణిజ్య యుద్ధానికి పాల్పడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే టారిఫ్ ల నుంచి తప్పించుకునేందుకు ప్రఖ్యాత తయారీ సంస్థ యాపిల్ తన ఐఫోన్ల తయారీ మొత్తాన్ని భారత్‌కు తరలించాలని నిర్ణయించినట్టు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. 2026 నాటికే అమెరికా మార్కెట్ కోసం ఐఫోన్ల తయారీ ప్రక్రియ మొత్తం భారత్ కేంద్రంగానే జరిగేలా యాపిల్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సదరు కథనాల సారాంశం. ఇప్పటివరకు అమెరికా వెలుపల తయారు చేస్తున్న ఐఫోన్లలో భారత్ వాటా 14% కాగా.. దాదాపు 80 శాతం ఐఫోన్లు చైనాలోనే తయారవుతున్నాయి. ఇప్పుడు సుంకాల నేపథ్యంలో యాపిల్‌పై అదనపు భారం పడనుంది. చైనా నుంచి అమెరికాలో దిగుమతి చేసుకుంటే, 145% పన్ను కట్టాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో చైనా, భారత్ లో తయారు చేసే ఐఫోన్ల ధరల మధ్య అమెరికా విపణిలో భారీ వ్యత్యాసం ఉంటోంది. ఈ క్రమంలోనే ...మిగతా 2లో




# పాక్ జాతీయులను తక్షణమే వెనక్కి పంపించేయండి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రాలను కోరారు. రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్ లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసిన విషయం విదితమే. వీసాలు పొందిన వారికి మాత్రం ఏప్రిల్ 29వ తేదీ వరకు అవకాశం ఉంది. ఇక పాక్ నుంచి కొత్త దరఖాస్తుదారులకు వీసా సర్వీసులను తక్షణమే నిలిపివేశామని విదేశాంగ శాఖ పేర్కొంది. దీంతోపాటు పాక్లో ఉన్న భారత జాతీయులు తిరిగి వచ్చేయాలని అడ్వైజరీ జారీ చేసింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్తాన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ నిర్ణయించింది.

# మిలిటరీ బలగాల సెలవులు రద్దు

ఢిల్లీ, ఏప్రిల్ 25: పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో దేశంలోని పారామిలిటరీ బలగాలకు సెలవులు రద్దు చేసినట్లు ఉన్నతాధికారులు వెల్లడించారు. సెలవులపై వెళ్లిన జవాన్లు వెంటనే రిపోర్ట్ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. జమ్మూకశ్మీర్ పరిస్థితులపై అన్ని మిలిటరీ విభాగాల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేశారు. శ్రీనగర్లోని విమానాశ్రయంలో సైన్యం భద్రతను కట్టుదిట్టం చేసింది. జమ్మూకశ్మీర్ అంతటా భద్రతా దళాలు మోహరించాయి. ఉగ్రవాదుల ఆచూకీ కోసం వేట మొదలుపెట్టాయి. జమ్మూకశ్మీర్లో పరిస్థితిని సమీక్షించడానికి భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేదీ కశ్మీర్కు చేరుకున్నారు. శ్రీనగర్, ఉదమ్పూర్లో ఆయన పర్యటించనున్నారు. కశ్మీర్ లోయలోని ఆర్మీ కమాండర్లు, ఇతర భద్రతా ఏజెన్సీల ప్రతినిధులతో భేటీ కానున్నారు.

**ఇంట్లో ఐఈడీలు పెట్టి.. భద్రతా దళాలకు పహల్గాం ఉగ్రవాదుల ట్రాప్..?**

మరోవైపు ఈరోజు సాయంత్రం 4 గంటలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా నివాసంలో కీలక సమావేశం జరగనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. దీనికి విదేశాంగ శాఖ, జల్ శక్తి ఉన్నతాధికారులు హాజరవుతారని సమాచారం. సింధూ జలాల ఒడంబడిక నిలిపివేత, సరిహద్దుల వద్ద కాల్పుల విరమణ, పహల్గాం దాడి (ట్బ్జుజూజ్బురు ఖ్ఫ్యటటౌట ఙ్బుఛిజు), పాక్ దౌత్యవేత్తలకు సమన్లు వంటి భారత ప్రభుత్వ చర్యల నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సైతం నేడు శ్రీనగర్లో పర్యటించి.. ఉగ్రదాడిలో గాయపడిన బాధితులను కలవనున్నారు.

# కస్తూరి రంగన్ కన్నుమూత





అంతరిక్ష శాస్త్రవేత్తగా, జేఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్నాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా, రాజ్య సభ సభ్యుడిగా, ప్రణాళికా సంఘం సభ్యుడుగా, నూతన జాతీయ విద్యావిధాన ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా.. బాధ్యతలు నిర్వహించి రికార్డులకెక్కిన డా. కృష్ణస్వామి కస్తూరిరంగన్ బెంగళూరులోని శుక్రవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన 1994 నుంచి 9 ఏండ్ల పాటు ఇస్రో ఛైర్మన్ గా బాధ్యతలు నిర్వహించారు. ఇస్రో లూనార్ మిషన్‌కు శ్రీకారం చుట్టిన ఘనత రంగన్ దే. జేఎన్‌యూ ఛాన్సలర్గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003-09 మధ్య రాజ్యసభ సభ్యుడిగానూ ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. అలాగే, 2004 నుంచి 2009 మధ్య కాలంలో బెంగళూరులోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ కు డైరెక్టర్ గా పనిచేశారు. మోదీ సర్కార్ తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా పనిచేశారు. కస్తూరిరంగన్ మృతిపట్ల

**మోదీ విచారం..**

ప్రధాని నరేంద్ర మోదీ విచారం వ్యక్తం చేశారు. ఆయన దార్శనిక నాయకత్వం, నిస్వార్థ సహకారం దేశానికి ఎల్లప్పుడూ గుర్తుండిపోతుందన్నారు. భారతదేశ అంతరిక్ష రంగాన్ని కొత్త శిఖరాలకు చేర్చారని కీర్తించారు. ఆయన నాయకత్వంలో ఇస్రో ప్రతిష్ఠాత్మక ఉపగ్రహ ప్రయోగాలను చేసిందని గుర్తు చేసుకున్నారు. ఇస్రో మాజీ ఛైర్మన్ మృతిపట్ల కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ఉగ్రవాదులకు నిధులు, శిక్షణనిస్తున్నం



తమ దేశం శిక్షణలనిస్తున్నది స్వయంగా ఆ దేశ రక్షణమంత్రే అంగీకరించారు. ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టిస్తున్నాయి. అయితే, అమెరికా కోరిక మేరకే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ ఆ మంత్రి వ్యాఖ్యానించడం గమనార్హం. పహల్గాం దాడి తర్వాత భారత్ తో నెలకొన్న ఉద్రిక్తతలపై పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ 'స్కై న్యూస్' మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ''ఉగ్ర సంస్థలకు నిధుల సమీకరణ, ఉగ్రవాదులకు శిక్షణ, మద్దతు వంటివి పాక్ చాలాకాలంగా చేస్తోంది? దీనిపై మీ స్పందన ఏమిటి?'' అని ఆ జర్నలిస్టు ప్రశ్నించారు. దీనికి ఖవాజా బదులిస్తూ.. ''అమెరికా, బ్రిటన్ సహ పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు మేం ఈ చెత్త పనులన్నీ చేస్తున్నాం. అయితే అది పొరబాటు అని అర్థమైంది. దానివల్ల మా దేశం చాలా ఇబ్బందులు పడింది. సోవియట్ యూనియన్ కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో మేం చేరకపోయి ఉంటే.. మాకు తిరుగులేని ట్రాక్ రికార్డ్ ఉండేది'' అని అన్నారు. ఇదే ఇంటర్వ్యూలో లష్కరే తోయిబా గురించి ప్రస్తావించారు. అది పాత పేరు అని, ఇప్పుడు తమ దేశంలో దాని ఉనికిలేదని అన్నారు.

**నియంత్రణ రేఖకు పాక్ సైనికులు..**

మరోవైపు, ఉద్రిక్తతల నేపథ్యంలో సరిహద్దుల్లో పాక్ తన బలగాలను పెంచుతున్నట్లు తెలుస్తోంది. అఫ్గానిస్థాన్ సరిహద్దులతో పాటు బలోచిస్థాన్లో ఉన్న మిలిటరీ సిబ్బందిని నియంత్రణ రేఖ వద్దకు పంపిస్తున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. అటు జవాన్ల సెలవులను కూడా పాక్ మిలిటరీ రద్దు చేసినట్లు సమాచారం. కొత్త సెలవులను ఆమోదించొద్దని కార్ప్స్ కమాండర్లను ఆదేశించినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి.

# లష్కర్ ఏ తోయిబా టాప్ కమాండర్ అల్తాఫ్ లల్లీ హతం

శ్రీనగర్, ఏప్రిల్ 25: జమ్మూకశ్మీర్లో ఉగ్ర మూకలపై భద్రతా దళాలు విరుచుకు పడుతున్నారు. ముష్కర మూకలపై సైనికుల తుపాకులు గర్జిసున్నాయి. ఈ క్రమంలోనే లష్కరే తోయిబా టాప్ కమాండర్ అల్తాఫ్ లల్లీని హతం చేశాయి. పహల్గాం దాడి టెర్రరిస్టుల కోసం జల్లెడపడుతున్న భద్రతా దళాలకు బందీపొరాలో అల్తాఫ్ ఆచూకీ తెలిసింది. దానితో శుక్రవారం ఉదయం ఆర్మీ-పోలీసు దళాలు జాయింట్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో అల్తాఫ్ ను మట్టుబెట్టాయి. పహల్గాంలో ఉగ్రదాడి వెనక లష్కరే చీఫ్ హఫీజ్ సయీద్ పాత్ర నేరుగా ఉన్నట్లు దర్యాప్తు బృందాలు గుర్తించాయి. కశ్మీర్లో చురుగ్గా పనిచేస్తున్న మాడ్యూల్ ను వీడే స్వయంగా నియంత్రిస్తున్నట్లు గుర్తించారు. దీనిలో అత్యధిక మంది విదేశీ ఉగ్రవాదులు, కొందరు మాత్రమే స్థానికులు ఉండేటట్లు చూసుకొన్నారు. వీరికి అండగా క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ, లాజిస్టిక్స్, దాక్కొనేందుకు ప్రదేశాలు ఏర్పాటుచేసేందుకు కొందరు స్థానికులు పనిచేసేవారు.

ఈ ఉగ్రబృందం కొన్నేళ్ల నుంచి ఇక్కడ చాలా దాడుల్లో పాల్గొంది. గత రెండేళ్లలో జరిగిన సోనమార్గ్, బూటపత్రి, గందర్బాల్ జరిగిన హైప్రొఫైల్ దాడుల్లో కూడా ఇవి పాల్గొన్నాయి. గతేడాది అక్టోబర్లో బూటపత్రిలో ఇద్దరు ఆర్మీ సిబ్బందిని హత్య చేసింది. అదే నెలలో సోనమార్గ్ సొరంగంలో పనిచేస్తున్న ఆరుగురు కార్మికులను కాల్చిచంపింది. ఈ ఉగ్ర బృందంలో కీలక సభ్యుడైన జునైద్ అహ్మద్ భట్ డిసెంబర్లో భద్రతా దళాలు దాచిగామ్ వద్ద ఎదురు కాల్పులు జరిగాయి. మిగిలిన ఉగ్రవాదులు పారిపోయారు. ఆ తర్వాత ఈ బృందం చాలాకాలం అడవుల్లో ఎవరి కంటా పడకుండా గడిపింది. ఈ బృందం నేరుగా హఫీజ్ సయీద్, అతడి డిప్యూటీ సైఫుల్లా నుంచే ఆర్డర్లు తీసుకొనేది. ఇంటెలిజెన్స్ బృందాల అంచనాల ప్రకారం వీరికి భావజాలంతోపాటు ఇతర ఏర్పాట్లు వ్యూహాత్మకంగా సలహాలు, సూచనలు పాక్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ, మిలిటరీ నుంచి వచ్చేవని తెలిపారు. ఈ ఉగ్ర మూక పహల్గాంలో మూడు ప్రదేశాల్లో అత్యధికమందిని చంపారు. తొలుత ఒకచోట ఐదుగురిని కాల్చగా.. మైదాన ప్రాంతంలో ఇద్దరిని.. పారిపోయేందుకు యత్నించిన వారిలో చాలామందిని కంచె వద్ద హత్య చేశారు. ఈ ఉగ్రమూకలో హషీమ్ ముసా, అలిభాయ్ పాక్ జాతీయులు. ఈ మొత్తం బృందంలో ప్రతి సభ్యుడిపైనా రూ.20 లక్షల రివార్డు ఉంది.

## ఎంఐఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ నేత ఎన్.గౌతం రావు అన్నారు. శుక్ర వారం హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్ని కల ఫలితాల అనంతరం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడుతూ 15 నిమిషాలు పోలీసులను పక్కనబెడితే హిందువులను నామ రూపాలు లేకుండా చేస్తామన్న ఎంఐఎం పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు సంపూర్ణ మద్దతు పలి కాయన్నారు. ప్రత్యక్షంగా కాంగెస్ పార్టీ మద్దతిస్తే పరోక్షంగా బీఆర్ఎస్ మద్దతిచ్చి ఎంఐఎం విజ యానికి సహకరించిందని ఆరోపించారు. భవిష్య త్తులో ఎంఐఎం పార్టీని తెలంగాణ ప్రజలు నామ రూపాలు లేకుండా చేస్తారనీ, దీంతో పాటు ఆ పార్టీకి నిస్సిగ్గుగా మద్దతిచ్చిన కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు సైతం తగిన బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా గౌతం రావు వ్యాఖ్యానించారు.

# పాకిస్థాన్ నశించాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

దుర్మార్గులు కూడా ఎప్పటికి మారరని ఉగ్రవాదులు, పాకిస్థానుద్దేశించి వ్యాఖ్యానించారు. 'పాకిస్థాన్‌కు ఎన్నో అవకాశాలు ఇచ్చాం?... అయినా వారు మారలేదు?. అలాంటి వారు నశించాల్సిందే?? అంటూ తీవ్ర స్వరంతో అన్నారు. ధర్మం అంటే సత్యం, న్యాయం, మానవతా విలువలు అని, కొన్ని చీకటి శక్తులు దేశంలో శాంతికి భంగం కలిగించడానికి ప్రయత్నిస్తున్నా యని ఆయన విమర్శించారు. ఇలాంటి దాడులను నివారించడానికి, దుష్టశక్తులను నిలువరించడానికి సమాజంలో ఐక్యత అత్యంత కీలకమని భగవత్ నొక్కిచెప్పారు. 'మనం ఐక్యంగా ఉంటే, ఎవరూ మనవైపు దురుద్దేశంతో చూసే సాహసం చేయరు. ఒకవేళ ఎవరైనా అలా చేస్తే, వారి కళ్లు పేలిపోతాయి' అని హెచ్చరించారు. ప్రజల భద్రత విషయంలో అంచనాలు ఉన్నాయని, అవి నెరవేరతాయని అన్నారు. పాకిస్థాన్‌కు భారత ప్రభుత్వం దీటుగా సమాధానం ఇస్తుందని తాను విశ్వసిస్తున్నట్లు తెలిపారు.

# వక్ఫ్ చట్టంపై కౌంటర్ అఫిడవిట్

ఢిల్లీ, ఏప్రిల్ 25: వక్ఫ్ (సవరణ) చట్టం-2025 చట్టబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై కేంద్రం సుప్రీంకోర్టులో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. వక్ఫ్ చట్టం సరైందేనని సమర్థించుకుంది. ఈ చట్టం చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను కొట్టివేయాలని కోరింది. ఈ చట్టంలో చేసిన పలు సవరణలు మత స్వేచ్ఛకు సంబంధించిన ప్రాథమిక హక్కుల్ని హరిస్తాయనే తప్పుడు ప్రాతిపదికపై పిటిషన్లు ఉన్నాయని ఆరోపించింది. ఆర్టికల్ 32 ప్రకారం ఒక చట్టాన్ని సుప్రీంకోర్టు సమీక్షించవచ్చని తెలిపింది. కాకపోతే, పార్లమెంటరీ ప్యానెల్ ద్వారా సమగ్రమైన, లోతైన, విశ్లేషణాత్మక అధ్యయనం అనంతరమే వక్ఫ్ చట్టానికి సవరణలు చేసిందని తెలిపింది. గతంలో ఉన్న నిబంధనలతో ప్రైవేట్, ప్రభుత్వ ఆస్తుల దుర్వినియోగం జరిగిందని ఈ సందర్భంగా సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది. ఈ మేరకు 1332 పేజీలతో దాఖలు చేసిన ప్రాథమిక కౌంటర్ అఫిడవిట్లో ఈ చట్ట సవరణల్ని సమర్థించుకుంది. 2013 తర్వాత ఆశ్చర్యకరంగా వక్ఫ్ భూమి భారీగా పెరిగిందని పేర్కొంటూ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ షేర్షా సి షేక్ మొహిద్దీన్ అఫిడవిట్ దాఖలు చేశారు.

వక్ఫ్ చట్టం రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ 72 పిటిషన్లు దాఖలు కాగా.. వీటిపై ఏప్రిల్ 17న సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఈ నేపథ్యంలో మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చే ముందు దీనిపై సమాధానం ఇచ్చేందుకు కేంద్రం వారం గడువు కోరగా.. న్యాయస్థానం అందుకు అంగీకరించింది. తదుపరి విచారణ వరకు వక్ఫ్ ఆస్తులను డీనోటీఫై చేయబోమని కేంద్రం తెలిపింది. అయితే, అప్పటివరకు వక్ఫ్ కౌన్సిల్లో ముస్లిమేతరులను సభ్యులుగా నియమించవద్దని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది.

# భారత్ సమ్మిట్ షురూ

హైదరాబాద్, ఏప్రిల్ 25, మనం బ్యూరో : తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్ 2025 హెచ్ఐసీసీలోని నోవాటెల్ వేది కగా శుక్రవారం ప్రారంభమైంది. పెట్టుబడులు, న్యాయం, అహింస, ప్రపంచ శాంతి లక్ష్యంగా ఈ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నారు. ఈ సమ్మిట్ కోసం దాదాపు 100 దేశాల నుంచి 450 మంది విదేశీ ప్రభు త్వాల ప్రతినిధులు, కార్పొరేట్ దిగ్గజాలు, తరలి వచ్చారు. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా బోనాల డప్పులు, సాంస్కృతిక కార్యక్రమాలతో కళా కారులు, పలువురు కాంగ్రెస్ నేతలు వారికి సదస్సుకు ఘన స్వాగతం పలికారు. కాగా, రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు విదేశీ ప్రతినిధులు ముగ్ధుల య్యారు. ఇదిలా ఉండగా, సమ్మిట్ తొలిరోజున కార్య క్రమాలన్నీ శనివారానికి వాయిదా పడ్డాయి. కేంద్ర ప్రభుత్వం పహల్గాం ఉగ్రవాదుల ఘాతుకానికి బలైన పర్యాటకులకు నివాళిగా శుక్రవారం సంతాపదినంగా ప్రకటించడంతో సీఎం రేవంత్ రెడ్డి చేయాల్సిన హైద రాబాద్ డిక్లరేషన్ సైతం శనివారానికి వాయిదా పడింది. ఈ సందర్భంగా భారత్ సమ్మిట్ ప్రాంగ ణంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ భారత్ సమ్మిట్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో ఈ సమ్మిట్ నిర్వహించడం చారిత్రాత్మకమన్నారు. కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతా లైన అహింస, సత్యం, సామాజిక న్యాయం ప్రధాన అజెండాలుగా సమ్మిట్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులు, వివిధ రంగాల్లో నిపుణులైన నిష్టాతులు హాజరయ్యా రనీ, వారికి తెలంగాణలో సామాజిక న్యాయం, అభి వృద్ధి, సంక్షేమ పథకాలను సవివరంగా వివరించడం జరిగిందన్నారు. ఈ సమ్మిట్‌కు హాజరైన ప్రతినిధు లంతా తెలంగాణలో జరుగుతున్న సంక్షేమం, అభివృ ద్ధిని గొప్పగా అభినందించారని పేర్కొన్నారు. ప్రోగ్రె సివ్ ఆలోచనలో ప్రపంచానికి తెలంగాణను ఒక మోడ ల్‌గా చూపేందుకు భారత్ సమ్మిట్ ఉపయోగపడు తుందని ఈ సందర్భంగా భట్టి వ్యాఖ్యానించారు. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ సత్యం, శాంతి, అహింస కాంగ్రెస్ పార్టీకి మూల సిద్ధాంతాలనీ, ఈ సిద్ధాంతాల ఆధారంగానే కాంగ్రెస్ పార్టీ శాంతిదూ తగా మారిందన్నారు. ప్రపంచ దేశాలన్నింటికీ కాంగ్రెస్ పార్టీ ప్రవచించిన బోధనలే మార్గదర్శకాలన్నారు.

## భారత్‌పై కాల్పులు

(మొదటి పేజీ తరువాయి)

**బందిపొరాలో ఎన్కౌంటర్..**

మరోవైపు, జమ్మూకశ్మీర్లోని బందిపొరా జిల్లా కుల్నార్ బజిపొరా ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు నిఘా వర్గాల సమాచారంతో భద్రతా సిబ్బంది నిర్బంధ తనిఖీలు చేపట్టారు. ఈక్రమంలో జవానకు, ముష్కరులకు మధ్య మొదలైన ఎన్కౌంటర్ కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు.

**కశ్మీర్‌లో ఆర్మీ చీఫ్..**

తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది నేడు జమ్మూకశ్మీర్ కు వెళ్లారు. శ్రీనగర్, ఉదమ్పూర్లో పర్యటించనున్నారు. కశ్మీర్ లోయలోని ఆర్మీ కమాండర్లు, ఇతర భద్రతా ఏజెన్సీల ప్రతినిధులతో భేటీ కానున్నారు. సరిహద్దుల వద్ద కాల్పుల విరమణ, పహల్గాం దాడి నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది.

# 27 లోపు వెళ్లిపోవాలె

(మొదటి పేజీ తరువాయి)

ఉపక్రమించింది. హైదరాబాద్‌తోపాటు తెలంగాణలో ఉన్న పాకిస్థాన్ పౌరులు వాగా సరిహద్దు దాటాలని, లేదంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని డీజీపీ జితేందర్ హెచ్చరించారు. ఇప్పటికే వీసాలు పొందినవారికి ఈ నెల 27వ తేదీలోపు వారు ఈ ప్రాంతం నుంచి నిష్క్రమించాలని హెచ్చరించారు. అటారీ సరిహద్దు ఈ నెల 30వ తేదీ వరకు మాత్రమే తెరిచి ఉంటుందని పేర్కొన్నారు. ఈ నెల 30వ తేదీ తర్వాత దేశంలో ఎవరైనా ఉంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్య వీసా కలిగిన వారికి ఈ నెల 29 వరకు మాత్రమే గడువు ఉందని డీజీపీ హెచ్చరించారు. పాకిస్థానీలపై నిఘా కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో ఉన్న పాకిస్థాన్ పౌరులు వెంటనే దేశం విడిచి వెళ్లిపోవాలని స్పష్టం చేశారు. గుట్టుచప్పుడు కాకుండా 'హైదరాబాద్‌లో 208 మందికిపైగా పాకీలు నక్కి ఉన్నట్లు సమాచారం. వీళ్లను వెతికి పంపించే పనిలో ఉంది. హైదరాబాద్ నగరంలో ఎక్కడెక్క పాకిస్థానీలు ఉన్నారో ట్రాకింగ్ చేస్తున్నామని డీజీపీ తెలిపారు.

స్పెషల్ బ్రాంచ్‌లలో నమోదైన పాకిస్థానీ పౌరుల వివరాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. సాధారణంగా విదేశీయులు శంషాబాద్‌లోని ఫారినర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ (ఎఫ్ఆర్ఆర్ఓ)లో నమోదు చేసుకోవాల్సి ఉండగా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ జాతీయులు మాత్రం నగర పోలీసు కమిషనరేట్ పరిధిలోని పాతబస్తీ పురానీ హవేలీలో ఉన్న ప్రత్యేక విభాగంలో రిజిస్టర్ చేసుకోవాలి. ఈ విభాగం వద్ద లభించిన సమాచారం ప్రకారం, ప్రస్తుతం నగరంలో మొత్తం 208 మంది పాకిస్థానీ పౌరులు అధికారికంగా నమోదై ఉన్నారు. వీరిలో 156 మంది లాంగ్ టర్మ్ వీసా (ఎల్టీవీ) కలిగినవారే. సాధారణంగా ఇక్కడి వారిని వివాహం చేసుకున్న వారికి, వారి రక్త సంబంధీకులకు ఈ రకం వీసాలను జారీ చేస్తారు.

## నోటీసులకు నో

(మొదటి పేజీ తరువాయి)

ప్రకారం నిందితులను విచారించకుండా ఛార్జిషీట్ ను పరిగణనలోకి తీసుకోలేమని.. కాబట్టి విచారణకు హాజరయ్యేలా వారికి నోటీసులు ఇవ్వాలని ఈడీ కోరింది. ఈ విషయంలో తాము ఏమీ దాచట్లేదని.. ఈ కేసు విచారణకు ముందు అభిప్రాయాన్ని వ్యక్తం చేయడానికి గాంధీ కుటుంబానికి అవకాశమిస్తున్నామని ఈడీ అధికారులు తెలిపారు. నోటీసులు ఇచ్చే ముందు, ఏదైనా ఆర్డర్ ను జారీ చేసేముందు అందులో ఏదైనా లోపం ఉందా అనే విషయాన్ని న్యాయస్థానం పరీక్షించాల్సి ఉంటుందని ప్రత్యేక న్యాయమూర్తి జస్టిస్ విశాల్ గోగ్నే అన్నారు.

## అమెరికాలో 'మేక్ ఇన్ ఇండియా' ఐఫోన్‌లు

(మొదటి పేజీ తరువాయి)



తయారీని భారత్ కు మార్చాలని యాపిల్ యోచిస్తోంది. అదే జరిగితే ఇక అమెరికా మార్కెట్లో 'మేక్ ఇన్ ఇండియా' ఐఫోన్లే కన్పిస్తాయి.

**సఫలమవుతున్న భారత్ యత్నాలు..**

అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ తొలిసారి ఎన్నికైనప్పుడే చైనాతో వాణిజ్య విరోధం మొదలైంది. ఫలితంగా బలమైన ప్రత్యామ్నాయ తయారీ కేంద్రంగా మరో దేశాన్ని ఎంచుకోవాలని యాపిల్ సహా పలు బహుళజాతి సంస్థలు భావించాయి. అదే సమయంలో స్మార్ట్‌ఫోన్లపై తయారీ ఆధారిత ప్రోత్సాహకాలు కల్పిస్తామని 2020లో భారత ప్రభుత్వం ప్రకటించింది. దీంతో యాపిల్ మనదేశంలో ఐఫోన్ల అసెంబ్లింగ్ను ప్రారంభించింది. గత ఆర్థిక సంవత్సరంలో యాపిల్ 22 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లను భారత్లో తయారు చేసింది.

# గిన్నిస్ రికార్డ్ సాధించిన క్విన్సీ రత్న

- గంట వ్యవధిలో 1046 కీబోర్డ్ వాయి స్తున్న వీడియోలు ఇన్‌స్టాలో అప్లోడ్



హైదరాబాద్, ఏప్రిల్ 25, మనం బ్యూరో : భారత సంగీత చరిత్రలో ప్రత్యేక ఘట్టం ఆవిష్కృతమైంది. హల్లేల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకుడు ఆగస్టీన్ డి.వే ణుగోపాల్ నేతృత్వంలో నిర్వహించిన సంగీత విభావ రిలో కె.క్విన్సీ రత్న కేవలం గంట వ్యవధిలో 1,046 కీబోర్డ్ వాయిద్యం వాయిస్తున్న వీడియోలు ఇన్‌స్టాగ్రా మ్‌కి అప్లోడ్ చేసిన అరుదైన అవకాశాన్ని దక్కించు కుంది. సంగీతంలో ఉన్న ప్రావీణ్యత, సామర్థ్యాన్ని అలాగే, డిజిటల్ సమన్వయాన్ని చాటి చెప్పే విశేష సందర్భంగా విజయవాడ నగరంలో జరిగిన ఈ ఘటన నిలిచింది. ఒక గంటలో అత్యధిక మంది కీబోర్డు వాయిద్యం వాయిస్తున్న వీడియోలు ఇన్‌స్టాగ్రామ్‌లో అప్లోడ్ చేసిన గరిష్ట సంఖ్య కావడంతో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గుర్తింపు పొందింది. ఈ పోటీల్లో పాల్గొన్న కె.క్విన్సీరత్న యువ సంగీత ప్రపంచంలో ఒక నిష్ణాతులైన యువతిగా సంగీత ప్రపంచానికి ఒక గొప్ప ఖ్యాతిని చూపిన వ్యక్తిగా నిలిచారు. ఈ సందర్భంగా ఆగస్టిన్ డి.వేణుగోపాల్ మాట్లాడుతూ ఇది సోషల్ మీడియా శక్తిని, సమాజంలో సానుకూల మార్పు తీసుకురావ డంలో కీలకం కానుందన్నారు. ఈ రికార్డులో భాగమ వడం ద్వారా క్విన్సీ రత్న తమ కళా ప్రతిభను ప్రపంచా నికి చాటి చెప్పారనీ, ఆమె తల్లిదండ్రులు కిషోర్, ప్రగతి తమ కూతురు కనబరచిన విశేష ప్రతిభ పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## మంత్రి పొంగులేటి పేరిట వసూళ్లు, ఇద్దరు అరెస్ట్

**అధికారాన్ని దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు : పొంగులేటి**

హైదరాబాద్, మనం బ్యూరో: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పీఏల మని చెప్పి అమాయకులను మోసగిస్తున్న ఇద్దరు వ్యక్తులను నాగోల్ పోలీసులు అరెస్టు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బుస్సా వెంకటరెడ్డి, మచ్చ సురేశ్ నాగోల్‌లో నివాసం ఉంటున్నారు. వీరిద్దరూ గత కొంతకాలంగా మంత్రిగారి పీఏలమంటూ రెవెన్యూ అధికారులు, పోలీసులకు ఫోన్లు చేసి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ విషయం మంత్రి దృష్టికి రావడంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ జరిపిన పోలీ సులు అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. కాగా, ఈ విషయంపై మంత్రి పొంగులేటి మాట్లాడుతూ తన పీఏలమంటూ ఎవరైనా ఫోన్ చేస్తే ఎలాంటి చిన్న అనుమానం కలిగినా సచివాలయంలోని తన కార్యాలయం 040-23451072/73 నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

# తండ్రీబిడ్డలు ఒకేసారి పదో తరగతిలో పాస్





అమరావతి, ఏప్రిల్ 25 : ఆంధ్రప్రదేశ్‌లో బుధవారం పదో తరగతి ఫలితాలు విడుదలైన విషయం తెలిసిందే. ఈ పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలతో పాటు ఓపెన్ స్కూల్ టెన్త్ రిజల్ట్ విడుదలైనాయి. ఈ ఫలితాల్లో విచిత్ర ఘటన చోటుచేసుకుంది. చిత్తూరు జిల్లా రొంపిచెర్లకు చెందిన షబ్బీర్ 1995-1996లో పదో తరగతిలో ఫెయిలయ్యాడు. షబ్బీర్ ప్రమాదవశాత్తు దివ్యాంగుడిగా మారారు. తన తండ్రి ఆర్టీసీలో పనిచేస్తూ మృతి చెందడంతో పదో తరగతి పాసయితే తనకు ఏదో ఒక ఉద్యోగం వస్తుందని షబ్బీర్ భావించారు.

ఈ క్రమంలో నిరాశ చెందకుండా మళ్లీ ఓపెన్ టెన్త్ పరీక్షకు ప్రిపేరయ్యాడు. ఈ తరుణంలో ఇటీవల ఓపెన్ స్కూల్ పరీక్షలు రాశారు. ఆయన కూతురు కూడా ఇటీవల పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాసింది. ఇక నిన్న వెలువడిన ఫలితాల్లో ఇద్దరు పాసై సంచలనం సృష్టించారు. షబ్బీర్ 319, ఆయన కూతురు 309 మార్కులతో ఉత్తీర్ణులయ్యారు.

ఇదే రీతిలో అన్నమయ్య జిల్లా ఆవుల శెట్టివారిపల్లెకు చెందిన మోడెం వెంకటేష్ 9వ తరగతి వరకు చదివి ఆపేశారు. కానీ, చదువు మీద ఆసక్తి తగ్గలేదు. దీంతో మళ్లీ ఇప్పుడు పదో తరగతి చదివి పరీక్షలు రాయగా 268 మార్కులు వచ్చాయి. ఆయన కూతురు పూజిత 585 మార్కులు సాధించింది.

## మోదీపై అనుచిత వాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి



- భాజపా మండల అధ్యక్షుడు అనంతరెడ్డి.

చేవెళ్ల, ఏప్రిల్ 25(మనం న్యూస్ ):ప్రధాని మోదీపై అనుచిత వాఖ్యలు చేస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ భాజపా మండలాధ్యక్షుడు అనంతరెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు శుక్రవారం చేవెళ్ల ఠాణాలో ఫిర్యాదు చేశారు. జమ్మూ కశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి హతమార్చడంలో మోదీ ప్రమేయం ఉందని అనుమానం కలుగుతుందంటూ పూడూరు మండలం మేడిపల్లికలాన్ కు చెందిన పత్తి మల్లేష్ సామాజిక మాధ్యమాల్లో వీడియో పోస్ట్ చేశాడు. వాట్సాప్, ఫేస్ బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఆ వీడియో వైరల్గా మారడంతో అతనిపై చర్యలు తీసుకోవాలంటూ చేవెళ్ల ఇన్స్పెక్టర్ భూపాల్ శ్రీధర్ ను కోరారు. ప్రధానిపై అనుచిత వాఖ్యలు చేస్తే సహించేది లేదని అన్నారు. నాయకులు కుంచం శ్రీనివాస్, శర్వలింగం, ఆడ్జెట్ల శ్రీనివాస్, కృష్ణాగౌడ్, ఇంద్రసేనారెడ్డి, మధుసూదన్రెడ్డి, మధుకర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, జయసింహా రెడ్డి, ప్రకాష్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హామీలను అమలు చేయాలి

- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.రామస్వామి.



గ్రామ శాఖ నూతన కమిటి ఎన్నిక. సహాయ

చేవెళ్ల, ఏప్రిల్ 25(మనం న్యూస్): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. రామస్వామి డిమాండ్ చేశారు. చేవెళ్ల మండలంలోని అంతారం గ్రామంలో గ్రామ శాఖ కార్యదర్శి జయమ్మ అధ్యక్షతన గ్రామ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ 11 సంవత్సరాలు గడుస్తున్న కోటి ఉద్యోగాలు కూడా కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరుద్యోగం నాలుగు శాతం పెరిగిందని, ఉద్యోగాలు లేక యువత చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. గ్రామాలలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని, ఇప్పటికే గ్రామాలలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఒక ప్రకటనల తెలిపారు .

కార్యదర్శిగా జయమ్మ, సహాయ కార్యదర్శిగా లక్ష్మి, అమృత, నరసింహ, చంద్రయ్య, గంగమ్మ ,పద్మమ్మ, చంద్రమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి సత్తిరెడ్డి, సహాయ కార్యదర్శి ఎండి మక్బూల్ , ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా ప్రెసిడెంట్ వడ్ల మంజుల పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం .. ముఖ్యమంత్రి సహాయనిధి

- మాజీ సర్పంచ్ సామ మాణిక్య రెడ్డి



చేవెళ్ల, ఏప్రిల్ 25(మనం న్యూస్): నిరుపేదలను ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్నహస్తంలా ఆదుకుంటోందనీ దేవుని ఎర్రవల్లి మాజీ సర్పంచ్ సామ మాణిక్య రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దేవుని ఎర్రవల్లి వార్డుకు చెందిన ఎదిరే రాములు కు ఇటీవల గొంతు ఆపరేషన్ అయ్యింది. దీంతో వారు హైదరాబాద్ బిఎస్ఎన్ఎల్ బోర్డు సభ్యుడు సామ మాణిక్య రెడ్డి సహకారంతో సీఎం సహాయనిధికి ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మంజూరైనా రూ.60వేల సీఎం సహాయనిధి చెక్కును నగరంలోని ఎంపీ కార్యాలయంలో బాధిత రాములకు హైదరాబాద్ బిఎస్ఎన్ఎల్ బోర్డు సభ్యులు సామ మాణిక్య రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వైద్య ఖర్చుల కోసం పేద ప్రజలు అప్పులపాలు కాకుండా, కార్పొరేట్ స్థాయి వైద్యం కోసం సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు .



## కాంగ్రెస్ పాలనలో ప్రజలు అసంతృప్తిగా ఉన్నారు

- మళ్ళీ అధికారంలోకి
- బిఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయం.
- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.

చేవెళ్ల, ఏప్రిల్ 24(మనం న్యూస్):కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు పూర్తిగా నమ్మకం పోయిందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని రావులపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు 25 మంది డిసిఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ప్రభాకర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి కార్తీక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందని. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని, కేసీఆర్ పాలనలో ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా ఉన్నామన్నారు. పార్టీకోసం పనిచేసిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల లో ఏడిఎస్ డాన్స్ స్టూడియో ప్రారంభం

- డాన్స్ స్టూడియో ను ప్రారంభించిన మోయిన్ మాస్టర్



చేవెళ్ల , ఏప్రిల్ 25(మనం న్యూస్): చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రం లో కేసారం గ్రామానికి చెందిన కాసుల రామ్ లక్కీ గౌడ్ ఏర్పాటు చేసిన ఏడిఎస్ డాన్స్ స్టూడియో ను శుక్రవారం మొయిన్ మాస్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చేవెళ్ల పరిసర ప్రాంతాల యువతి యువకులు డాన్స్ స్కూల్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు తమ సమయాన్ని వృథా చేసుకోకుండా డాన్స్ శిక్షణ పట్ల దృష్టి పెట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ గెస్ట్ క్రాంతి కుమార్, నరేష్ న్యరో,సాయి చైతన్య హై స్కూల్ ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి,ఏడియస్ డాన్స్ స్టూడియో నిర్వాహకుడు కాసుల రామ్ లక్కీ గౌడ్, కేసారం గ్రామస్తులు కాసుల రాము గౌడ్, సుధాకర్, విఠల్ ప్రసాద్ గౌడ్, రాఘవేందర్ రెడ్డి, శ్రీనివాస్, నాగార్జున రెడ్డి, మహేందర్ రెడ్డి, పృధ్వీరాజ్, ఖలీల్ , కుటుంబ సభ్యులు లహరి, అంజయ్య, కిష్టయ్య, రిథమ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా బైక్ నడుపుతున్న బీటెక్ విద్యార్థులు

- ఓకే బండి పై నలుగురు విద్యార్థులు ప్రమాదకరంగా ప్రయాణం

రంగారెడ్డి,ఏప్రిల్25(మనం న్యూస్) ప్రమాదకరంగా బైక్ నడుపుతూ బీటెక్ విద్యార్థులు శుక్రవారం ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డారు. ఈ ఘటనపై సిఐ వెంకటేశ్వర్లు తెలిపిన కథనం ప్రకారం... వాహనాల తనిఖీల్లో భాగంగా శుక్రవారం చింతలకుంటలో తనిఖీలు నిర్వహిస్తుండగా వాసవి కాలేజీకి చెందిన మూడో సంవత్సరం బిటెక్ విద్యార్థులు ఓకే బండిపై నలుగురు విద్యార్థులు ఎలాంటి భద్రత ప్రణాళికలు పాటించకుండా ఫ్యాషన్ బండి పై హెల్మెట్ ధరించకుండా ఎల్బీనగర్ నుండి వైపు వెళ్తుండగా ట్రాఫిక్ వెంకటేశ్వర్లు చిక్కారు. 2014 నుండి 21 చలాన్ కలిపి మొత్తం 9860/- రూపాయలు పెండింగ్లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. అట్టి బైక్ ను స్వాధీనపరచుకొని తల్లిదండ్రులను కౌన్సెలింగ్ హాజరు కావాల్సిందిగా సూచించారు. తనిఖీల్లో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



## భూ హక్కులపై రైతులకు భద్రత కల్పించేలా భూ భారతి చట్టం రూపకల్పన



- వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్
- అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే

వైరా, ఏప్రిల్ 25(మనం న్యూస్): భూ హక్కులపై రైతులకు భద్రత కల్పించేలా భూ భారతి చట్టం రూపకల్పన చేశామని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. శనివారం వైరా మండల కేంద్రంలోని కామిశెట్టి కల్యాణ మండపంలో నిర్వహించిన తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల) చట్టం- 2025 పై అవగాహన కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, ఆర్డీఓ నరసింహా రావు లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ రాజకీయాల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం ఇది కాదని, రైతాంగానికి భూ సమస్యల పరిష్కారం, భూ హక్కులు కల్పించే విధంగా భూ భారతి చట్టం రూపొందించామని అన్నారు. భూ హక్కులపై రైతులకు ఉన్న అభద్రత తొలగించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గత ప్రభుత్వం అనుభవదారు కాలం తొలగించి చిన్న రైతుల పొలాలను ఆసాములకు అప్పగించిందని, నేడు ఆ రికార్డులను భూ భారతి ద్వారా సరి చేస్తామని అన్నారు. గతంలో ఉన్న విఆర్ఓ వ్యవస్థ, అనుభవ దారు కాలం మళ్ళీ వస్తుందని, ఎప్పుడైనా తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి పహాణి రాసి తీసుకునేలా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రజలు అందించిన సూచనలు కూడా తీసుకొని అవసరమైన మార్పులు తీసుకుని వస్తామని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ జి. నరసింహా రావు భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూ భారతి చట్టం ద్వారా పక్కాగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వారసత్వం, వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యుటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యుటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యుటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మండల తహసీల్దార్ కే.వి. శ్రీనివాస్ రావు, ఎంపీడీఓ సరస్వతి, వ్యవసాయ శాఖ అధికారిణి కరుణ శ్రీ, మునిసిపల్ కమీషనర్ వేణు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో

- ముఖ్యఅతిథిగా మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి



తుర్కయంజాల్, ఏప్రిల్ 25( మనం న్యూస్):తుర్కయంజాల్ మున్సిపాలిటీ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త కుర్మ శివకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం జై భాపు..జై భీమ్.. జై సంవిదాన్...కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు, మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, టెస్కాబ్ వైస్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. భారత రాజ్యాంగ పీఠిక ను ప్రమాణ స్వీకారం చేసి, అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుండి శ్రీరామ్ నగర్ కాలనీ వరకు ర్యాలీ తీశారు.ఈ కార్యక్రమంలో, టిపిసిసి సభ్యులు కాకుమాను సునీల్, సీనియర్ నాయకులు కుంట గోపాల్ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి,సామ భీంరెడ్డి, వొంగేటి గోపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు కొత్త కుర్మ యశ్వంత్, గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సి.హెచ్ భాస్కర చారీ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సేవదాల్ వైస్ ప్రెసిడెంట్ మంకాల దాస్, మున్సిపాలిటీ కార్యదర్శి శ్యామల, కాంగ్రెస్ నాయకులు గుడ్ల అర్జున్ గుడ్ల శ్రీశైలం, ఎరుకలి రవి, వెంకట్ రెడ్డి, భద్రయ్య, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లెలగూడలో బైక్ ఇంజన్ క్లినిక్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



రంగారెడ్డి ఏప్రిల్ 25 (మనం న్యూస్): మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడలో 'శ్రీకృష్ణ ఇంజన్ క్లినిక్ సెంటర్'ను మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే, సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి అవకాశాలు సృష్టించుకోవడం అభినందనీయం అని పేర్కొన్నారు. ఈ సంధర్భంగా వారిలో కొందరు వృత్తి పరంగా వివిధ కారణాలతో గాయపడిన ఇద్దరికి 25,000/-(50,000)రూపాయల చొప్పున ఆర్థికసాయం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, అర్కల భూపాల్ రెడ్డి, బొక్క రాజేందర్ రెడ్డి, అనిల్ యాదవ్ , మేకల రవీందర్ రెడ్డి, సిద్ధాల లావణ్య బీరప్ప, సిద్దాల భరత్, జంగయ్య యాదవ్, నరసింహ, అధ్యక్షులు నరేందర్ యాదవ్ పాల్గొన్నారు.

## పహల్గమ్ ఉగ్రవాదుల దాడి అమానుషం



రంగారెడ్డి,ఏప్రిల్25(మనం న్యూస్) కాశ్మీర్ లోని పహల్గమ్ లో ఉగ్రవాదులు చేసిన దాడి అమానుషం అని వివిఎం హోమ్స్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. ఈ దాడిని నిరసిస్తూ శుక్రవారం వివిఎం హోమ్స్ నుండి కొత్తపేట చౌరస్తాలోని మార్కెట్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ... హిందువులపై, ముఖ్యంగా నవ వధువులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పులు అమానుష్మం అని.. ఈ అమానుషకాండను భారతదేశంలోని ప్రతి ఒక్క భారతీయుడు తీవ్రంగా కండిస్తారు అని అన్నారు. ఇలాంటి క్లిష్టమైన పరిస్థితుల్లో ప్రధాని మోడీ కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలని వాటికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్టు తెలిపారు. అనంతరం కొత్తపేట చౌరస్తా పివిటి మార్కెట్ వద్ద నిర్వహించిన సభలో వివిఎం హోమ్స్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బేర బాల కిషన్(బాలన్న) మాట్లాడుతూ.... దేహం ముక్కలైన దేశం ముక్కలు కానివ్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ నోముల కబీర్దాస్ గౌడ్, కోశాధికారి జక్కుల శ్రీశైలం యాదవ్, ఆర్గనైజర్ ఐలయ్య యాదవ్, పివిటి మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు కైరంకొండ ధనుంజయనేత, జనరల్ సెక్రెటరీ, భువనగిరి శ్రీనివాస్ నేత, ఉపాధ్యక్షులు బొడ్డు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

- మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి

వలిగొండ, ఏప్రిల్ 25 (మనం న్యూస్): ఈనెల 27న ఆదివారం రోజున బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు లక్షలాది ప్రజలు విచ్చేసి విజయవంతం చేయాలని కోరిన వలిగొండ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ ఏర్పడి 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25వ వసంతంలో వస్తున్న సందర్భంగా మన ప్రియతమ నాయకులు భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ ఆధ్వర్యంలో రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. వలిగొండ మండలంలోని అన్ని గ్రామాలలో ఉదయం 9 గంటలకుపార్టీ జెండా ఆవిష్కరణ చేసి బయలుదేర వలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వలిగొండ మండలం నుంచి నాయకులు కార్యకర్తలు అభిమాను లు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## చిల్లర రాజకీయాలు చేస్తున్న లింగోజిగూడ కార్పొరేటర్

- ఫోటో మార్ఫింగ్ చేసి సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం
- సరూర్ నగర్, ఎల్బీనగర్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు
- తప్పుడు ప్రచారం చేసిన కార్పొరేటర్ పై కఠిన చర్యలు తీసుకోవాలి



రంగారెడ్డి, ఏప్రిల్25(మనం న్యూస్) ఇటీవల జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాది దాడులను నిరసిస్తూ ఎల్బీనగర్ చౌరస్తాలో చేసిన నిరసనను లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి దానిపై చిల్లర రాజకీయాలు చేశారని బిజెపి కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి అన్నారు. పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడులని నిరసిస్తూ బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో... ఉగ్రవాదుల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఉగ్రవాదుల దిష్టిబొమ్మలకు ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోతో మార్ఫింగ్ చేసి సామాజిక మాధ్యమాలలో తప్పుడు ప్రచారం చేసిన కాంగ్రెస్ జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి చేసిన చర్యలను బిజెపి కార్యకర్తల నాయకుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. ఈ ఘటనపై మండిపడ్డ బిజెపి నాయకులు... ఎల్బీనగర్ లో ఫిర్యాదు చేశారు. సరూర్ నగర్ పోలీస్ స్టేషన్లో ప్రేమ మహేశ్వర్ రెడ్డి ఫిర్యాదు చేశారు.

**మార్ఫింగ్ కి పాల్పడిన కార్పొరేటర్ పై కఠిన చర్యలు తీసుకోవాలి....**

మార్ఫింగ్ చేయడం అనేది చట్టరీత్యా నేరం, బాధ్యత గల పదవిలో ఉండి ఇలాంటి పనులకు చేయడం సిగ్గుచేటని బిజెపి నాయకులు ధ్వజమెత్తారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి బండి సంజయ్ ఏకవచనంతో మాట్లాడడం సిగ్గుచేటని వారు పేర్కొన్నారు. లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు లిఖితపూర్వకంగా సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ తో పాటు ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## ఆహ్వానం

**యోధ -కథా సంకలనం విజయోత్సవ సభ**
**శ్రామిక మహిళ - అవగాహన సదస్సు**
సమయం : 27 ఏప్రిల్, 2025 ఆదివారం
ఉ. 11 - సా. 5 గం .
వేదిక: ఐలమ్మ హాల్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాగ్ లింగంపల్లి, హైదరాబాద్
యోధ విజయోత్సవ సభ ఉ. 11 -11.30
అధ్యక్షత : భండారు విజయ
గౌరవ అతిధి : ఓల్గా
నిర్వహణ: గిరిజ పైడిమర్రి
శ్రామిక మహిళ - అవగాహన సదస్సు
ఉ. 11.30 -1. 30 గం
అధ్యక్షత : ఎస్. ఆశాలత, మకాన్
ప్రధాన వక్త : ఓల్గా, రచయిత
వక్తలు : డా. యు. వింధ్య, ఫెమినిస్ట్ స్కాలర్,
డా.బి.వి.విజయలక్ష్మి,పూర్వ జాతీయకార్యదర్శి, ఎఐటియుసి,
వి. సంధ్య, పీఓ డబ్ల్యూ
భోజన విరామం 1. 30 - 2. 30 గం
అసంఘటిత రంగాలలో మహిళలు - శ్రమదోపిడి 2.30 - 5.30 గం
అంశం : వక్తలు
డొమెస్టిక్ వర్కర్స్ : సిస్టర్ లిజి
భవన నిర్మాణ కార్మికులు : అనూరాధ
బీడీ కార్మికులు : అరుణ
పారిశుధ్య కార్మికులు : జయ
స్కావెంజర్ కార్మికులు : సరస్వతి
చేనేత కార్మికులు : ముళ్ళపూడి సుధారాణి
వ్యవసాయ కార్మికులు : ఉషాసీతాలక్ష్మి
మోచీ వర్కర్స్ : డా. చిలుకా భాస్కర్
విశ్వకర్మ కార్మికులు : బ్రహ్మచారి (నిధి )
కుమ్మరి కార్మికులు : నాంపల్లి సుజాత
ఇతర వృత్తుల మహిళా కార్మికులు : ఎడ్ల జయ
మేదర కార్మికులు : డా. లక్ష్మీ సుహాసిని
వందన సమర్పణ : వి శాంతి ప్రబోధ
**- హస్మిత ప్రచురణలు, హైదరాబాద్**

**ఎడిట్ పేజీ కోసం మీ సామాజిక విశ్లేషణలు, సాహిత్య వ్యాసాలు manamlekhalu@gmail.com మెయిల్ అడ్రస్‌కు పంపగలరు.**
**- ఎడిటర్**

# మేధో సంపత్తితోనే భవిష్యత్ ఆర్థిక అభివృద్ధి



మేధో సంపత్తి హక్కులు (IPR) అనేది ఆవిష్కరణలు, సాహిత్యం, కళాత్మక రచనలు, వాణిజ్యంలో ఉపయోగించే చిహ్నాలు వంటి సృష్టిని రక్షించే చట్టపరమైన హక్కులు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆవిష్కరణ-ఆధారిత వృద్ధి వైపు మారుతున్నందున మేధో సంపత్తి హక్కులు (IPR) గత కొన్ని దశాబ్దాలుగా గణనీయమైన దృష్టిని ఆకర్షించాయి. ఈ హక్కులు ఆవిష్కర్తలు తమ పనిని ఎలా ఉపయోగించాలో నియంత్రించడానికి ప్రయోజనం పొందడానికి సహాయం చేస్తాయి. ఈ హక్కుల ప్రధాన రకాల్లో పేటెంట్లు, కాపీరైట్లు, ట్రేడ్‌మార్క్‌లు, వాణిజ్య రహస్యాలు, పారిశ్రామిక డిజైన్లు, భౌగోళిక సూచనలు ఉన్నాయి. ఈ హక్కులు సృష్టికర్తలకు ఒక నిర్దిష్ట కాలానికి వారి సృష్టిపై ప్రత్యేక నియంత్రణను ఇస్తాయి. ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవాన్ని ఏటా ఏప్రిల్ 26న. 'పేటెంట్లు, కాపీరైట్, ట్రేడ్‌మార్క్‌లు, డిజైన్‌లు రోజువారీ జీవితంపై ఎలా ప్రభావం చూపుతాయో అవగాహన పెంచడానికి జరుపుకుంటారు. 2000లో ప్రపంచ మేధో సంపత్తి సంస్థ (WIPO) ఏప్రిల్ 26ని ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవంగా ఎంపిక చేసింది. ఈ 2025 సంవత్సర వేడుక మేధో సంపత్తి మరియు సంగీతంపై దృష్టి పెడుతుంది. సంగీత పరిశ్రమలో హక్కులు, ఆవిష్కరణ విధానాలు సృష్టికర్తలు, వ్యవస్థాపకులు సంగీత పరిశ్రమకు తాజా ఆలోచనలను తీసుకురావడానికి, పాటల రచయితలు, స్వరకర్తలు, ప్రదర్శకుల పనిని రక్షించడానికి ఎలా శక్తినిస్తాయో అన్వేషించడం లక్ష్యంగా ఉన్నాయి.

మేధో సంపత్తి వ్యక్తులు, వ్యాపారాలు సమాజానికి చట్టపరమైన రక్షణ, పోటీ ప్రయోజనం, ఆదాయ అవకాశాలు, పెట్టుబడులను ఆకర్షించడం, ఆవిష్కరణ, సృజనాత్మకతను ప్రోత్సహించడం, ఆర్థిక వృద్ధి, ప్రపంచ గుర్తింపు, విస్తరణ, వ్యక్తిగత గుర్తింపు మొదలైన అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా పేటెంట్ గ్రాంట్లు, దరఖాస్తుల సంఖ్యను పరిగణనలోకి తీసుకున్నప్పుడు 2023లో చైనా అత్యధిక మేధో సంపత్తిని కలిగి అత్యధిక సంఖ్యలో పేటెంట్లను జారీ చేసి, యునైటెడ్ స్టేట్స్‌ను అధిగమించింది. అంతర్జాతీయ మేధో సంపత్తి సూచికలో, యునైటెడ్ స్టేట్స్ 95.48% స్కోరుతో సూచికలో ముందుంది, తరువాత యునైటెడ్ కింగ్‌డమ్, ఫ్రాన్స్ ఉన్నాయి. అభివృద్ధి చెందిన దేశాలు వాటి ఆర్థిక, విద్యా , సాంకేతిక ప్రయోజనాలతో ముడిపడి ఉన్న కొన్ని ముఖ్య కారణాల వల్ల ఎక్కువ మేధో సంపత్తి హక్కులను పొందడంలో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. వారి సంపత్తి హక్కులఆధిపత్యాన్ని కొనసాగించడానికి ప్రపంచ మేధో సంపత్తి హక్కుల సంస్థ, ప్రపంచ వాణిజ్య సంస్థ, (WTO) యొక్క వాణిజ్య మేధో సంపత్తి హక్కులు ఒప్పందం ద్వారా ప్రపంచ మేధో సంపత్తి నియమాలపై విధాన ప్రభావంతో పాటు బలమైన పరిశోధన మరియు అభివృద్ధి పెట్టుబడి, అధునాతన విద్య, ఆవిష్కరణ వ్యవస్థలు, బలమైన చట్టపరమైన మేధో సంపత్తి మౌలిక సదుపాయాలు, జ్ఞాన-ఆధారిత ఆర్థిక వ్యవస్థ, వనరులు ప్రపంచ వ్యాపార వ్యూహం ఉన్నాయి.

భారతదేశం యొక్క పనితీరును చూసినప్పుడు, భారతదేశం 38.64% స్కోరుతో 42వ స్థానంలో స్థిరంగా ఉంది. ఇది స్థిరమైన మేధో సంపత్తి చట్రాన్ని సూచిస్తుంది, 64,480 దరఖాస్తులతో భారతదేశం పేటెంట్ దాఖలులో ప్రపంచవ్యాప్తంగా 6వ స్థానంలో ఉంది. ట్రేడ్‌మార్క్ దాఖలులో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా 4వ స్థానంలో ఉంది, గత సంవత్సరంతో పోలిస్తే 6.1% పెరుగుదల. ఇది భారతదేశం బ్రాండ్‌పై పెరుగుతున్న ప్రాధాన్యతను సూచిస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో, భారత పేటెంట్



కార్యాలయం 1 లక్షకు పైగా పేటెంట్లను మంజూరు చేసింది, ఇది మునుపటి సంవత్సరం కంటే గణనీయమైన పెరుగుదల. ఇప్పటికీ భారతదేశంలో మేధో సంపత్తి హక్కులు చారిత్రాత్మకంగా ఆర్థిక, చట్టపరమైన, విద్యా మరియు సాంస్కృతిక కారణాల వల్ల అభివృద్ధి చెందిన దేశాల కంటే వెనుకబడి ఉన్నాయి. భారతదేశం తన స్థూల దేశీయోత్పత్తిలో సాపేక్షంగా తక్కువ శాతాన్ని పరిశోధన మరియు అభివృద్ధిలో 0.7% పెట్టుబడి పెడుతుంది. ఇది అభివృద్ధి చెందిన దేశాలలో దాదాపు 2-3%. భారతదేశంలో అగ్రశ్రేణి సంస్థలు ఉన్నప్పటికీ, ఆవిష్కరణ మేధో సంపత్తి హక్కుల అవగాహన కోసం మొత్తం పర్యావరణ వ్యవస్థ అసమానంగా ఉంది. భారతదేశంలో మేధో సంపత్తి హక్కుల దాఖలు అమలు ప్రక్రియ సంక్లిష్టంగా, తక్కువ వనరులతో కూడుకున్నది. పేటెంట్ ఆమోదాల కోసం ఎక్కువసేపు వేచి ఉండటం బలహీనమైన అమలు మేధో సంపత్తి హక్కుల దాఖలు చేయడానికి ప్రేరణను తగ్గిస్తుంది. మేధో సంపత్తి హక్కుల నమోదు ముఖ్యంగా పేటెంట్లు అంతర్జాతీయ దాఖలు ఖరీదైనది. విద్యార్థులు, నిపుణులలో కూడా మేధో సంపత్తి హక్కుల విలువ గురించి అవగాహన లేకపోవడం ఒక లోపమే. భారతదేశ ఆర్థిక వ్యవస్థ హైటెక్ ఉత్పత్తి ఆవిష్కరణల కంటే సేవల ద్వారా ఎక్కువగా నడపబడుతోంది. భారతదేశం దాని మేధో సంపత్తి విధానాలపై అంతర్జాతీయంగా, ముఖ్యంగా అమెరికా వంటి దేశాల నుండి విమర్శలను ఎదుర్కొంది.

దేశంలో మేధో సంపత్తి పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి, భారత ప్రభుత్వం 2016లో అన్ని మేధో సంపత్తి హక్కుల లను ఒకే దార్శనిక పత్రంలోకి చేర్చి, మేధో సంపత్తి హక్కుల చట్టాల అమలు, పర్యవేక్షణ సమీక్ష కోసం ఒక సంస్థాగత యంత్రాంగాన్ని ఏర్పాటు చేసింది. స్టార్టప్‌లు తమ పేటెంట్, డిజైన్ లేదా ట్రేడ్‌మార్క్ అప్లికేషన్లను దాఖలు చేయడానికి, ప్రాసెస్ చేయడానికి 2016లో స్టార్టప్‌లు మేధో సంపత్తి రక్షణ పథకం వంటి కొన్ని కీలక చర్యలు ప్రారంభించబడ్డాయి. నేషనల్ లా యూనివర్సిటీలు, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు సహా 38 విశ్వవిద్యాలయాలలో మేధో సంపత్తి హక్కుల అధ్యయనం, విద్య, పరిశోధన, అవగాహనను ప్రోత్సహించడానికి డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ ఉన్నత విద్యా సంస్థలలో ప్రొఫెసర్లను నియమించింది. మేధో సంపత్తి హక్కుల రిజిస్ట్రేషన్/గ్రాంట్ ప్రక్రియలపై వినియోగదారులకు తక్షణ మద్దతు మార్గదర్శకత్వం అందించడానికి మేధో సంపత్తి హక్కుల సారథి చాట్బాట్ రూపొందించబడింది. భారతదేశంలో ప్రభావవంతమైన మేధో సంపత్తి హక్కుల అమలును గుర్తించడానికి ప్రోత్సహించడానికి 13 విభాగాలలో జాతీయ మేధో సంపత్తి అవార్డులను ఏటా ప్రదానం చేస్తారు. పేటెంట్ సముపార్జనను సులభతరం చేయడానికి పేటెంట్స్ (సవరణ) నియమాలు, 2024 ను నోటిఫై చేశారు. మేధో సంపత్తి హక్కుల పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచడానికి, స్టార్టప్‌లు తమ ఐపీని రక్షించుకోవడానికి ప్రోత్సహించడానికి ఫీజు రాయితీలు ఇవ్వబడ్డాయి. స్టార్టప్‌లు మరియు చిన్న సంస్థలకు పేటెంట్లలో 80% వరకు, ట్రేడ్మార్క్‌లలో 50% మరియు డిజైన్లలో 75% వరకు ఫీజు రాయితీ ఇవ్వబడుతోంది. మేధో సంపత్తి దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది కాబట్టి, దీర్ఘకాలిక వ్యూహంతో మరిన్ని మేధో సంపత్తి హక్కులని సాధించాలి.

**(ఏప్రిల్ 26న ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవం)**

**- డాక్టర్. పి ఎస్. చారి**
8309082823

# రంగు మారుతున్న మామిడి





వేసవి కాలం రాగానే పండ్ల మార్కెట్లు రంగురంగుల మామిడి పండ్లతో కళకళలాడుతుంటాయి. 'పళ్లల్లో రారాజు' అని ముద్దుగా పిలుచుకునే ఈ పండు కోసం అందరూ ఎదురుచూస్తుంటారు. అయితే, ఈ మధ్యకాలంలో అంతా మాయాబజార్ అన్న చందంగా, సహజ సిద్ధంగా కాకుండా కృత్రిమ పద్ధతుల్లో మామిడి పండ్లను త్వరగా పండించేస్తున్నారు. ఇలాంటి 'పైపూతలు' పూసిన పండ్ల వల్ల ప్రజల ఆరోగ్యం 'ఆగం' అవుతోందని ఆరోగ్య నిపుణులు గగ్గోలు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో, మామిడి పండ్లను కృత్రిమంగా ఎలా పండిస్తున్నారు, వాటి వల్ల కలిగే నష్టాలేమిటి, వాటిని ఎలా గుర్తించాలి, ఈ విషయంలో చట్టాలు ఏం చెబుతున్నాయి, అధికారులు తీసుకుంటున్న చర్యలు ఏమిటో 'కళ్లకు కట్టినటు' విశ్లేషిద్దాం.

**అధికోత్పత్తి రాష్ట్రాలివే!**

భారతదేశంలో మామిడి పండ్ల ఉత్పత్తి ఏటికేడాది గాలివాటం లా ఉంటుంది కానీ సగటున చూస్తే మాత్రం రెండు కోట్ల టన్నుల పైనే పంటపండుతుంది. ఇక రాష్ట్రాల విషయానికొస్తే, ఉత్తరప్రదేశ్ తలమానికంగా మొదటి స్థానంలో నిలుస్తుంది. దేశంలో పండే ప్రతి నాలుగు మామిళ్లలో ఒకటి అక్కడ పచ్చగా కళకళలాడుతూ ఉంటుంది. మాలిహాబాద్, లక్నో, సహరాన్పూర్ ప్రాంతాల మామిడికైతే నోరూరని వారుండరు.. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో తనదైన ముద్ర వేస్తుంది. కోస్తా జిల్లాల్లో మామిడి సాగు పువ్వుల్లో తేనె లా విస్తరించి ఉంటుంది. బంగానపల్లి, నీలం, తోతాపురి వంటి రకాలు ఇక్కడ పలుకుబడి కలిగినవి.

కర్ణాటక కూడా ఏమీ తక్కువ తినలేదు అంటోంది. కోలార్, బెంగళూరు ప్రాంతాల్లో అల్ఫోన్సో వంటి రకాలు పండగ చేసుకుంటాయి. బీహార్ కూడా తానూ ఉన్నానంటూ తన ఉనికిని చాటుకుంటుంది. గంగా మైదానంలో రకరకాల మామిళ్లు గుబాళిస్తాయి. తెలంగాణ కూడా మామిడి ఉత్పత్తిలో పోటీ పడుతోంది. నల్లగొండ, ఖమ్మం ప్రాంతాల్లో మామిడి తోటలు 'కనుచూపు మేర' కనిపిస్తాయి. తమిళనాడులో నీలం, ఇతర రకాలు స్థానికంగా పేరు తెచ్చుకున్నాయి. ఇక గుజరాత్ కేసర్ మామిడికి చిరునామా లాంటిది. భావ్నగర్, సూరత్ ప్రాంతాల్లో దీని హవా నడుస్తుంది. మహా రాష్ట్రలో రత్నగిరి అల్ఫోన్సో ఒక బ్రాండ్ అయినప్ప టికీ, ఉత్పత్తిలో మాత్రం మిగతా వారికంటే కాస్త వెనుకడుగు వేస్తుంది. ఒడిశా, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలు కూడా తమ వంతు మామిడిని పండిస్తాయి. ఇలా ఈ రాష్ట్రాలన్నీ కలిసి భారతదేశ మామిడి ఉత్పత్తిని తారాస్థాయికి చేరుస్తాయి.

అయితే, వాతావరణం ఒక్కోసారి ఒక్కోలా ఉండ టం వల్ల ఈ స్థానాల్లో కాస్త మార్పులు చేర్పులు జరుగుతుంటాయి.

**నిగనిగల నిజాలివే!**

మామిడి కాయలను నిమిషాల్లో నిప్పులు కక్కేలా పండించడానికి వ్యాపారులు ఎక్కువగా వాడుతున్న రసాయనం క్యాల్షియం కార్బైడ్, దీనినే కాల్షియం క్యాడ్ అని కూడా అంటారు. ఇది చూడటానికి పైకి మెత్తగా లోపల వెన్నపూస అన్నట్లు తెల్లగా లేదా బూడిద రంగులో ఉంటుంది. ఈ క్యాడ్ను మామిడి కాయల మధ్యలో పెట్టి నీళ్లు చల్లితే చాలు, అగ్గి రాజుకున్నట్టు ఎసిటిలీన్ అనే వాయువు విడుదలవుతుంది. ఇది సహజంగా పండ్లు పండడానికి కారణమయ్యే ఇథిలీన్ వాయువును పోలి ఉన్నప్పటికీ,అసలు సిసలైనది కాదండోయ్ బాబూ. ఇది అనేక ఆరోగ్య సమస్యలకు దారి చూపిస్తుంది.

**అమ్మో నిషేధిత రసాయనాలా?**

కొంతమంది వ్యాపారులు తక్కువ ఖర్చు ఎక్కువ లాభం అనే సూత్రంతో నిషేధిత రసాయనమైన ఇథిఫోన్ ను కూడా అధిక మోతాదులో వాడుతున్నారు. ఈ రసాయనాన్ని మామిడి పండ్లు ముగ్గేందుకు ప్రత్యక్షంగా ఉపయోగించడానికి అనుమతి లేదు. ఇది కూడా ఇథిలీన్ను విడుదల చేస్తుంది, కానీ దీని అధిక వినియోగం పండ్ల నాణ్యతను మట్టి కొట్టేలా చేస్తుంది. ఆరోగ్యానికి చేటు చేస్తుంది. భారతదేశంలో పండ్లను సహజంగా పండించడానికి అనుమతించిన ఏకైక అస్త్రం ఇథిలీన్ గ్యాస్. కాల్షియం క్యాడ్ వంటి ప్రమాదకర రసాయనాల వాడకాన్ని నివారించడానికి ఇథిలీన్ ఆధారిత పద్ధతులను అధికారులు ప్రోత్సహిస్తున్నారు. ఇది సహజమైన హార్మోన్, ఆరోగ్యానికి ఏమీ కాదు.

కానీ క్యాడ్, ఇథిఫోన్ వంటి వాటి వాడకం ఖచ్చితంగా నేరం. ఇథిలీన్ గ్యాస్ ను మాత్రమే సురక్షితమైన పద్ధతిగా అనుమతించారు. అది కూడా నిర్దిష్ట మోతాదులో ఉండాలి. ఇథిఫోన్ను పొడి రూపంలో చిన్న సాచెట్లలో ప్యాక్ చేసి పండ్లతో నేరుగా సంబంధం లేకుండా ఉపయోగించవచ్చు. ఈ సాచెట్లు ఇథిలీన్ గ్యాస్ను విడుదల చేస్తాయి. తద్వారా పండ్లు పండుతాయి. అయితే, ఇథిఫోన్ను నేరుగా పండ్లపై చల్లడం లేదా అధిక మోతాదులో ఉపయోగించడం ఆహార భద్రత ప్రమాణాల సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఎఐ) నిబంధనలకు విరుద్ధం. ఎఫ్ఎస్ఎస్ఎఐ చట్టాల ప్రకారం కాకుండా విరుద్ధంగావీటిని వాడితే మూల్యం చెల్లించక తప్పదు. ఈ విషయంలో కోర్టులు కూడా 'తమ వంతు బాధ్యత' నిర్వర్తించాయి. కాల్షియం క్యాడ్ వాడకాన్ని తీవ్రంగా పరిగణించాయి. ఢిల్లీ హైకోర్టు దీనిని విషం ఇవ్వడంతో సమానమని తీర్పు చెప్పింది. ఇతర రాష్ట్రాల కోర్టులు కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించాయి.

**అనారోగ్యం ఫుల్ :**

క్యాడ్, ఇథిఫోన్ వంటి కంటికి కనపడని శత్రువులతో పండించిన మామిడి పండ్లను తింటే ఆరోగ్యం గుల్ల అవుతుంది. క్యాడ్లో ఆర్సెనిక్, ఫాస్ఫరస్ వంటి విషపు కుంపటు ఉంటాయి. వీటి ప్రభావంతో తలనొప్పి, కళ్లు తిరగడం, వికారం, వాంతులు, కడుపు నొప్పి, అతిసారం వంటి సమస్యలు చుట్టుముడతాయి. దీర్ఘకాలికంగా ఇది నాడీ వ్యవస్థను కుప్పకూల్చే ప్రమాదం ఉంది. గర్భిణులు, పిల్లలపై దీని ప్రభావం నిప్పుతో చెలగాటం లాంటిది. కొన్ని అధ్యయనాల ప్రకారం, బాడ్ క్యాన్సర్‌కు కూడా నాంది పలకవచ్చు. ఇక ఇథిఫోన్ అధిక మోతాదులో వాడితే చర్మంపై దద్దుర్లు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, కడుపులో మంట వంటి నరకం చూడాల్సి వస్తుంది. ఇది కాలేయం, మూత్రపిండాలపై కూడా తిరుగులేని ప్రభావం చూపుతుంది.

**కపట నాటకం గుర్తించేదెలా?**

చూపుడు వేలితో గుచ్చితే కానీ నిజం తెలియదు అన్నట్లు కొన్ని గుర్తులు ఉన్నాయి. సహజంగా పండిన పండ్లు ఒక్కలాంటి రంగు కాదు అక్కడక్కడ కొద్దిగా ఆకుపచ్చగా ఉంటాయి. కృత్రిమంగా పండించినవి మాత్రం మెరుగు పెట్టినటు ఒకే రంగులో మెరిసిపోతుంటాయి. సహజ పండ్లకు నోరూరించే తీయటి వాసన ఉంటుంది, కానీ వీటికి అంత వాసన ఉండదు లేదా రసాయనాల ముక్కు చీదుకునే వాసన వస్తుంది. సహజ పండ్లు మెత్తగా ఉంటే, కృత్రిమ పండ్లు పైకి మెత్తగా ఉన్నా లోపల రాయిలా గట్టిగా ఉంటాయి. కొన్నిసార్లు వాటిపై నల్లటి మచ్చలు కూడా కనిపిస్తాయి. రుచిలో కూడా తేడా ఉంటుంది, సహజ పండ్లు పూర్తిగా తియ్యగా ఉంటే, వీటికి రుచి అంతగా ఉండదు లేదా పుల్లగా అనిపించవచ్చు.

**నిఘా నేత్రాలు చూస్తున్నాయి**

అధికారులు మార్కెట్లలో నిఘా నేత్రాలతో తనిఖీలు చేస్తూ, అనుమానాస్పద నమూనాలను ల్యాబ్లకు పంపి నిజం నిగ్గు తేలుస్తున్నారు. ఉల్లంఘించిన వ్యాపారులపై జరిమానాలు, లైసెన్సులు రద్దు వంటి చర్యలు కొరడా ఝుళిపిస్తున్నాయి. ప్రజల్లో అవగాహన కల్పించడానికి కూడా అధికారులు అహర్నిశల కృషి చేస్తున్నారు.

**రసాయనాలు తొలగింపు సాధ్యమా!**

ఒకవేళ మీరు పొరపాటున ఇలాంటి పండ్లను కొంటే, చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం లాభంఅన్నట్లు కాకుండా, వాటిపై ఉండే రసాయనాలను కొంత వరకు తగ్గించడానికి కొన్ని చిట్కాలు ఉన్నాయి. నీటితో బాగా కడగడం, ఉప్పు నీటిలో, వెనిగర్ లేదా బేకింగ్ సోడా ద్రావణంలో నానబెట్టడం వల్ల ఉపరితలంపై ఉండే రసాయనాలు కొంత వరకు పారిపోతాయి. కానీ పూర్తిగా తొలగించలేమని గుర్తుంచుకోండి. అనుమానం ఉంటే దూరంగా ఉంటేనే మంచిది.

**అప్రమత్తతే రక్ష :**

చివరగా చెప్పేది ఒక్కటే. కృత్రిమంగా పండించిన పండ్లు ఆరోగ్యానికి పెను భూతం. సహజంగా పండిన వాటిని ఎంచుకోవడం లేదా విశ్వసనీయమైన చోట కొనడం శ్రేయస్కరం. అధికారులు కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల్లో సరైన అవగాహన పెరగాలి. అనుమానం ఉంటే కొనకండి, తింటే తగిన జాగ్రత్తలు తీసుకోండి. ఆరోగ్యమే మహాభాగ్యం కదా!

**- జనక మోహన రావు దుంగ**
8247045230

## రాలిన స్వర్గం



'ఈ భూమి పై స్వర్గం ఎక్కడైనా ఉందంటే అది ఇదే
అది ఇదే'
కాశ్మీరం - ప్రకృతి సృజియించిన అందమైన దృశ్యం
కుంకుమపువ్వు యాపిల్ తోటలు చినార్ చెట్ల నీడలు
లోయంతా విరిసిన తులిప్ పూల హరివిల్లులు
సుందర జలాశయాల్లో లాహిరి లాహిరి
పడవ షికారులు
ఆప్యాయత ఆలింగనమయ్యే పశ్మీనా శాలువలు...
అయినా, ఎపుడూ సరిహద్దుల కావల మతఛాందసత్వపు
ఆరనికుంపటీలు
కాశ్మీరియత్ భావన తుదముట్టించే మూర్ఖపుటాచరణలు
కూడూ గూడు గుడ్డ ఆలోచన దాటి గర్జించే అజ్ఞానపు తుపాకులు
పహల్గాం ఆకుపచ్చ తివాచీపై పారిన రక్తపుటేరులు
అందరై బయలెల్లిన విహారం ఒక్కరై మిగిలిన విషాదం
కోల్పోయిన జీవితాలు దుఃఖం మిగిలిన కుటుంబాలు
చుట్టూత హిమాలయాలు ఆపలేని ఆవేదనతో కరుగుతున్నాయి
ఆగ్రహంతో భారతీయుల కళ్ళు రుధిరజ్వాల
లవుతున్నాయి.
పల్లె పట్నం చౌరస్తాలో కులమతాల కతీతమై
క్యాండిల్ దీపం వెలుగుతోంది

**- అశోక్ గుంటుక**
9908144099

## ఆకాంక్ష

జరిగింది మహా దారుణమే.
మనిషన్నవాడు
ఖండించాల్సిన దుశ్చర్యే.
అవసరమైతే యుద్ధమూ చేయాలి.
అయితే సమస్యకు పరిష్కారం
యుద్ధమా?
అదేమీ చిన్న విషయం కాదు
దాని పర్యవసానాలు తెలుసుగా!
అశాంతి,విభేదాలు,విద్వేషాలు
అంతర్యుద్ధాలు...
ఇరువైపులా ఎన్నో నష్టాలు,
సమస్య మరింత జటిలం.
ఓ మనిషీ ఆలోచించు!
మనలో మనం గొడవలుపడే పరిస్థితిని
విచక్షణతో తిప్పికొట్టు.
స్థైర్యం కోల్పోక మంచి నిర్ణయంతో
మనిషిని మనిషిగా బ్రతికించు.
ద్వేషాన్ని ప్రేమతో జయించు.
నా దేశమంటే
నాకు ఎనలేని ప్రేమ.
నా దేశమెన్నటికీ సుభిక్షంగా
ఉండాలన్నదే నా ఆకాంక్ష.

**- వేమూరి శ్రీనివాస్**
9912128967

## శాంతి సామ్రాజ్యం లో.......

అమానుషత్వం తుపాకీ
తూటాలకు మేమ్ భయపడం
ఇది విప్లవ జ్యోతి
అల్లూరి సీతారామరాజు
రగిలించిన పౌరుషాగ్ని
కాశ్మీర్ సంఘటన
ఎంతో విషాద కరం
మరెంతో బాధాకరం
ఉగ్ర కసాయి మూకల దాడులు
సహించము ! సహించము !
వీర జవాన్లను పొట్టన బెట్టుకున్నారు
పసుపు పారాణి దూరం చేశారు
ఉగ్రవాదుల కిరాతకం ఘోరం
ఉగ్రదాడులను ఖండించండి
మతోన్మాదుల కిరాతకం
చరమ గీతం పాడండి..
జాతీయ సమైక్యత ధ్యేయం
మనదేశం భారత దేశం
అఖండ భారతం లో
ఉగ్ర దాడులు విచారకరం
జయహో భారత్
శాంతి సామ్రాజ్యం లో విషాదమా
ఉగ్ర కల్లోలం తిప్పి కొడతా
జయహో భారత్

**- ఎల్. ప్రఫుల్ల చంద్ర**
6300546700

# హింసాత్మక చర్యల వెనుక మానసిక వ్యథ



బెంగళూరులో ఇటీ వల సంభవించిన ఒక మాజీ డి.జి.పి. హత్య కేసు సమాజంలోని కుటుంబ హింస మరియు మానసిక ఆరోగ్య సమస్యలపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తింది. ఈ సంఘటనలో భార్య తన భర్తను భోజన సమయంలో కత్తితో పొడిచి హత్య చేసిన విషయం దేశం లోనే సంచలనం సృష్టించింది. వార్తా పత్రికలలో ప్రచురించిన సమాచారం ఆధారంగా ఇటువంటి హింసాత్మక చర్యలకు కారణమయ్యే మానసిక అంశాలను లోతుగా విశ్లేషిద్దాం.

**హత్యాకాండకు దారితీసిన మానసిక కారణాలు**

ఆవేశ నియంత్రణ లోపం (ఇంటర్ మిట్టెంట్ ఎక్స్ ప్లోజీవ్ డిజార్డర్) తక్షణ కోపం, చిన్న విషయాలపై అత్యధిక ప్రతిచర్య, ఈ సందర్భంలో కారంపొడి చల్లడం, ఆకస్మికంగా కత్తితో పొడవడం లాంటి సంఘటనలు ఇంటర్ మిట్టెంట్ ఎక్స్ ప్లోజీవ్ డిజార్డర్ గా చెప్పవచ్చు.



**దీర్ఘకాలిక మానసిక ఒత్తిడి:** దాంపత్య జీవితం లోని అసంతృప్తి, భార్యకు దక్కవలసిన ప్రేమ అనురాగం లోపించడం ఇక్కడ ప్రత్యేకంగా దీర్ఘ కాలిక మానసిక ఒత్తిడికి దారి తీస్తుంది. వివాహంలోని అసంతృప్తి/అణచివేత, ఆర్థిక లేదా సామాజిక ఒత్తిడులు ఇందుకు ఉదాహరణలుగా చెప్పవచ్చు.

**రిలేషన్ షిప్:** నిరంతరం గొడవలు, అవమానాలు, శారీరక/మానసిక గాయాలు. ఇతర అమ్మాయిలతో రిలేషన్ షిప్ కొనసాగించడం.

**మానసిక రుగ్మతలు:** డిప్రెషన్, లేదా బార్డర్లైన్ పర్సనాలిటీ డిసార్డర్, మానసిక చికిత్స తీసుకోకపోవడం వల్ల ఏమి జరుగుతుందో, ఏమి చేస్తున్నానో అనే విచక్షణ కోల్పోవడం తో ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయి.

**హింసకు దారితీసే సామాజిక కారకాలు**

**లింగ అసమానత:** స్త్రీలు అణచివేయబడ్డ భావాలు సహాయ సేవల లభ్యత లేమి: మానసిక సంక్షోభ సమయంలో కౌన్సెలింగ్ లేకపోవడం, తీసుకొంటే మెంటల్ అని సమాజం హేళనగా భావిస్తుందేమోననే ఆలోచన విధానం.

**న్యాయ వ్యవస్థపై అవిశ్వాసం:** హింస ద్వారా మాత్రమే న్యాయం దొరుకుతుందని భావించి స్వయంగా పరిష్కరించుకునే ప్రయత్నాలు చేయడం.

**నివారణ మార్గాలు**

**మానసిక ఆరోగ్య సేవలు:** మానసిక ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండడం, మొహమాటం పడకుండా కౌన్సెలింగ్ తీసుకోవడం.

**భావోద్వేగాలను బ్యాలన్స్ చేసుకోవడం:** భావోద్వేగాలను నియంత్రించే సామర్థ్యం కోసం యోగా ద్యానం లాంటివి ప్రతి రోజు తప్పకుండ చేయడం.

**సామాజిక భద్రతా కేంద్రాలు:** సమీపంలోనే ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ లు అందుబాటు లో ఉండాలి.

**చట్టపరమైన అవగాహన:** హింసను నివారించడానికి చట్టాలు ఎలా సహాయపడతాయో తెలియజేయడం, చట్టం నేనున్నానే భరోసాను కల్పించే అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం చేయాలి.

**ఈ సంఘటన నుండి నేర్చుకోవాల్సిన పాఠాలు**

కుటుంబ వివాదాలను అణచివేయడం ప్రమాదకరం, మానసిక ఆరోగ్య సమస్యలు ఎటువంటి రూపంలోనైనా ప్రొఫెషనల్ సహాయం అవసరం, పొరుగువారి కుటుంబ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండ సమాజం సామూహిక బాధ్యత గా తీసుకోవాలి.

**ముగింపు:** ఈ ఘటన కేవలం నేర కథనం కాదు. ఇది మన సామాజిక వ్యవస్థలోని మానసిక ఆరోగ్య అవగాహన లోపాలకు ఒక ముఖ్యమైన సందేశం. ప్రతి కుటుంబం మానసికంగా ఆరోగ్యంగా ఉండటమే నిజమైన సురక్షిత సమాజానికి మూలం.

హింస ఎప్పుడూ పరిష్కారం కాదు - ఇది కేవలం మరింత బాధను సృష్టిస్తుంది.

**- డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి**
9703935321

# పహాల్గాం ఉగ్రదాడిపై సర్వత్ర నిరసనలు

- వర్తక సంఘం, హిందూ ఐక్యవేదిక, బిజెపి ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపు
- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



జిన్నారంలో మూతబడిన దుకాణాలు

జన్నారం ఏప్రిల్ 25(మనం న్యూస్): జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం లో హిందువులపై ఉగ్రవాదుల దాడులకు నిరసనగా హిందూ ఐక్యవేదిక ఇచ్చిన బందు ప్రశాంతంగా ముగిసింది.ఉగ్రవాదుల దాడులలో మరణం పొందిన వారికి వర్తక సంఘం, హిందు ఐక్య వేదిక, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జమ్ముకాశ్మీర్లోని పహిల్గంలో హిందువులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపి చంపి వేయడం చాలా బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలను మళ్ళీ జరగకుండా కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ,ఉగ్రవాద దాడుల్లో మృతి చెందిన వారికి పరిహారం అందించాలని కోరారు.

## మానకొండూర్ లో..

మానకొండూర్ మనం న్యూస్: మానకొండూర్ మండల కేంద్రంలో తూర్పు దర్వాజా చౌరస్తా నుండి గ్రామపంచాయతీ అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొతుల ర్యాలీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొండ్ర సురేష్ ఆధ్వర్యం లో భారీ ర్యాలీ చేయడం జరిగింది. జమ్ము కాశ్మీర్ పహల్గామ్ లోని ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వాళ్ళ ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎం డీ ఇర్ఫాన్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అట్లా అనిల్ కుమార్, తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు మణికంఠ, కేశపట్నం అధ్యక్షుడు అజయ్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు నరేష్, ముక్కెర సతీష్, వాసాల సాయి చరణ్ ,రుద్రారం అశోక్ ఆరెల్లి సాయి, కిట్టు, వికాస్, ఆరెపెల్లి సుమన్ , సాగర్ రాజు, రాజశేఖర్, కాంపెల్లి అశోక్, కొండ్ర రాజ్ కుమార్, శ్రీకాంత్, ఆజార్ మహమూద్ ,అవినాష్, ఆకాష్ ,సునంద్, శర్మ, అరవింద్ మానకొండూర్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### మతం అడిగి దాడి చేసి కాల్చి చంపడం అమానుషం

రుద్రంగి, ఏప్రిల్ 25 ( మనం న్యూస్ ): కాశ్మీర్ పహల్గామ్లో జరిగిన ఉగ్ర దాడిలో అసువులు బాసిన అమాయక హిందువుల కుటుంబాలకు సంఘీభావంగా భారతీయ జనతా పార్టీ రుద్రంగి మండల శాఖ ఆధ్వర్యంలో శాంతియుత కొవ్వొత్తుల ర్యాలీని ఇందిరా చౌక్ లో నిర్వహించారు.అనంతరం మరణించిన వారికి నివాళులు అర్పించి,మౌనం పాటించారు.ఈ సందర్భంగా బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్ గారు మాట్లాడుతూ మతం పేరు అడిగి మరి కాల్చి చంపడ న్నీ తీవ్రంగా ఖండిస్తూ,తీవ్రవాదానికి మతం లేదు అన్న కొంతమంది కుహానా మేధావులు, ఈ దేశం తిండి తిని పాకిస్తాను పాట పాడే వెదవలు ఎందుకు మౌనంగా ఉన్నారని అడుగుతున్నాం,కొన్ని పార్టీ లు ఇప్పటివరకు ఈ సంఘటనపై మాట్లాడకపోవడం అంటే ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే తప్ప ఈ దేశం పై ప్రేమ లేదు,అమాయక హిందువులు చనిపోతే కనీసం స్పందించడం లేదు అంటే మీ వైకరెంటో అర్థం అయ్యిందని, అలాగే పాకిస్థాన్ తీవ్రవాదులపై ప్రతీకార చర్యలు తీసుకోవడానికి ప్రధాని మోడీ కఠిన నిర్ణయాలు తీసుకోబోతున్నారని వారు తీసుకునే నిర్ణయానికి అందరం ఏకీభవించాలీ అని అన్నారు.అనంతరం పాకిస్థాన్ జండాను దహనం చేశారు.శనివారం రోజున రుద్రంగి మండల వ్యాప్తంగా శాంతియుత బంద్ ను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పడల గణేష్, బోయిని రాజు గడ్డం రవీందర్, పెద్ది శ్రావణ్, కర్నవతుల వేణు ,బొబ్బిలి గణేష్ ,పడాల గజనంద్ మరియు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మానకొండూరులో..



రుద్రంగిలో..

## రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించండి



- కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, ఏప్రిల్ 25( మనం బ్యూరో): ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు రాకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఇల్లందకుంట లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందిని అడిగి కేంద్రానికి వచ్చిన ధాన్యం, సన్న రకాలు, కల్పిస్తున్న సౌకర్యాలు తెలుసుకున్నారు. అనంతరం ధాన్యంలో తేమశాతం స్వయంగా పరిశీలించారు. నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. తహసీల్దార్ రాణి, కేంద్ర ఇన్చార్జి అశోక్ తదితరులు ఉన్నారు.

### ఆర్థిక సహాయం అందజేత

మల్యాల, ఏప్రిల్ 24, (మనం న్యూస్) : మల్యాల మండలం సర్వాపూర్ గ్రామంలోని మృతుడు మర్రిపెల్లి అరవింద్ కుటుంబానికి గ్రామ ప్రజలు ఆర్థిక సహాయం అందజేశారు. అరవింద్ మూడు రోజుల క్రితం అకాల మరణం చెందడంతో గ్రామ ప్రజలు మృతుడు తండ్రి గంగయ్యను పరామర్శించి ఆ కుటుంబానికి 21,500 రూపాయలను ఆర్థిక సహాయం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# వేర్వేరుచోట్ల ప్రపంచ మలేరియా దినోత్సవం




సుల్తానాబాద్‌లో ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ



తపాలాపూర్‌లో..

సుల్తానాబాద్, 25(మనం న్యూస్): ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని శుక్రవారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి, గర్రెపల్లి వీధుల గుండా మలేరియా వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యులు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని నిర్వహించామని, ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఉదయ్ కుమార్ తో పాటు సూపర్వైజర్ వెంకట్ రెడ్డి, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### తపాలాపూర్ గ్రామంలో ..

జన్నారం,ఏప్రిల్ 25(మనం న్యూస్): జన్నారం మండలంలోని తపాలాపూర్ గ్రామంలో శుక్రవారం రోజున ప్రపంచం మలేరియా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో మలేరియా వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మలేరియా వ్యాధి ఆడ అనాఫిలిస్ దోమ కుట్టడం వల్ల వ్యాధి వ్యాప్తి చెందుతుందని, దోమలు పుట్టకుండా, దోమలు కుట్టకుండా , చూసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని . పాత టైర్లు కొబ్బరి చిప్పలు ,కుండలు , కూలర్లు ,పూల కుండీలలో నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, మలేరియా వ్యాధి వ్యాప్తి ,వ్యాధి లక్షణాలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి సందీప్, హెల్త్ అసిస్టెంట్ కొల్లూరి కమలాకర్ , శ్రీ పెల్లి రమేష్, విజయ, ఆశ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఏమి సాధించారని రజతోత్సవాలు చేస్తున్నారు

- ఎస్సీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్ ధ్వజం



సుల్తానాబాద్ ఏప్రిల్ 25(మనం న్యూస్): అసలు ఏం సాధిం చారని సిల్వర్ జూబ్లీ పేరుతో రజతోత్సవాలు నిర్వహి స్తున్నారని ఎస్సీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్ ధ్వజమెత్తారు. శుక్రవారం శ్యాంసుందర్ విలేకరులతో మాట్లాడుతూ బి ఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసి మూడు సంవత్సరాలు కావస్తున్న, సిల్వర్ జూబ్లీ ఎలా అవుతుందని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల మయంగా మార్చారని విమర్శించారు.

## పోషకాహారం పై అవగాహన సదస్సు



శంకరపట్నం ( ఏప్రిల్ 25) మనం న్యూస్: శంకరపట్నం మండలంలోని కేశవపట్నం 4 అంగన్వాడి కేంద్రం లో ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు.సూపర్వైజర్ అరుణ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన దగ్గర నుండి మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. 3-6 సంవత్సరంలో పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపాలని పోషకాహారం పై అవగాహన కల్పించారు.

## వన్య ప్రాణుల కోసం నీటి కుంట ఏర్పాటు

జైపూర్: ఏప్రిల్ 25 (మనం న్యూస్): వన్య ప్రాణుల కోసం నీటి కుంటను శుక్రవారం ఏర్పాటు చేశారు.జైపూర్ మండల కేంద్రంలోని ఎండలు తీవ్రంగా ఉండడం తో ప్లాంటేషన్ లలో అటవీ ప్రాంతంలో సంచరించే వన్యప్రాణుల దాహార్తి తీర్చడానికి నీటి కుంటలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ(టీజీ ఎఫ్ డీసీ) మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ పేర్కొన్నారు.కాన్కూర్ గ్రామ సమీపంలో ఉన్న టీజీ ఎఫ్ డీసీ నీలగిరి ప్లాంటేషన్ లో నీటి కుంట తవ్వించారు. ఈ సందర్భంగా ప్లాంటేషన్ మేనేజర్ మాట్లాడుతూ ఎండలు తీవ్రమై నీటి కోసం వన్యప్రాణులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో నీటి ఊటలు ఉన్న ప్రాంతాలను గుర్తించి నీరు నిల్వ ఉండే విధంగా తవ్వించి నీటి కుంటలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కాన్కూర్, ముదికుంట అటవీ ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేశామన్నారు.



## బస్సు సౌకర్యం కల్పించాలి

రామకృష్ణాపూర్,ఏప్రిల్ 25 ( మనం న్యూస్): రామకృష్ణపూర్‌లో నూతనంగా ప్రారంభమైన రైల్వే ఓవర్ బ్రిడ్జి వల్ల మంచిర్యాల,రామకృష్ణాపూర్ మధ్య రవాణా మార్గం సులువు కావడంతో పట్టణ ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించాలని పట్టణ కాంగ్రెస్ నాయకులు మంచిర్యాల ఆర్టీసి డిపో అధికారులకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పిన్నిటి రఘునాథ రెడ్డి,టౌన్ ప్రెసిడెంట్ పల్లె రాజు,గోపు రాజం, కనకరాజు, భాస్కర్,రాంసాయి పాల్గొన్నారు.



### రాష్ట్రస్థాయి సీనియర్ మహిళల

# హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలు



మందమర్రి ఏప్రిల్ 25 (మనం న్యూస్) : రాష్ట్రస్థాయి 54వ సీనియర్ మహిళల హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలను ఈనెల 28 29 30 తేదీలలో మందమర్రి సింగరేణి హై స్కూల్ మైదానంలో నిర్వహిస్తున్నట్లు హ్యాండ్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కనపర్తి రమేష్ తెలిపారు. ఈరోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హ్యాండ్ బాల్ అసోసియేషన్ సభ్యులు మరియు జనరల్ సెక్రెటరీ కనపర్తి రమేష్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ సౌజన్యంతో ఈనెల 28 29 30 తేదీల్లో సింగరేణి హై స్కూల్ మైదానంలో నిర్వహించే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ ఛాంపియన్స్ షిప్ పోటీలకు రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల నుంచి 20 మంది క్రీడాకారుల చొప్పున 200 మంది పోటీల్లో పాల్గొన్నారని అదనంగా 50 మంది క్రీడల శిక్షకులు సిబ్బంది హాజరు అవుతారని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తరఫున 20 మంది సీనియర్ మహిళా క్రీడాకారులను ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ ఛాంపియన్షిప్ పోటీలకు సింగరేణి సంస్థ అవసరమైన ఏర్పాట్లు చేస్తుందని అందుకు సంస్థ యాజమాన్యానికి మేనేజర్ దేవేందర్ కు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ క్రీడలను ముందుండి నడిపేందుకు జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు గోనే శ్యాంసుందర్రావు అసోసియేషన్ చైర్మన్ సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు లు ఉంటారని వారి ఆధ్వర్యంలోనే చాంపియన్షిప్ పోటీలు విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో విజేతలు గుజరాత్ లో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్ బాల్ అసోసియేషన్ కోశాధికారి అలుగువెల్లి రమేష్ రెడ్డి కోచ్ సొనార్కర్ అరవింద్ ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షులు కాంపల్లి సమ్మయ్య ఆర్గనైజింగ్ నెంబర్ కర్ర మహేందర్ రెడ్డి ఎగ్గటి రాజేశ్వర్ రాజమౌళి లు పాల్గొన్నారు.

# డీజే లతో మా బతుకులు ఆగమైనాయ్

- ప్రభుత్వం ఆదుకోవాలి
- బ్యాండ్ అసోసియేషన్ అధ్యక్షులు రసూల్



మందమర్రి ఏప్రిల్ 25 మనం న్యూస్ : సాంకేతికత పెరిగిపోతున్న ఈ కాలంలో శుభకార్యాలైన ఫంక్షన్లో సభలు సమావేశాల్లో డప్పులు మంగళ వాయిద్యాలు బ్యాండ్ బృందాల అవసరం లేకుండా ఈవెంట్ ఆర్గనైజర్లు అతి శక్తివంతమైన డీజేలను ఉపయోగిస్తూ బ్యాండ్ కార్మికుల కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారు. ఈ సందర్భంగా మందమర్రి ప్రెస్ క్లబ్ లో బ్యాండ్ కార్మికులు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మందమర్రి పట్టణ అధ్యక్షులు రసూల్ ప్రధాన కార్యదర్శి ఎండి షరీఫ్ లు మాట్లాడుతూ శుభకార్యాలకు ఫంక్షన్లకు ఈవెంట్ ఆర్గనైజర్ లను ఆశ్రయించడంతో వారు నిర్వాహకులను ఆకర్షించడానికి పవర్ఫుల్ టూ పిన్ ఫోర్ పిన్ డీజే లను వాడుతూ శబ్ద కాలుష్యానికి పాల్పడుతున్నారని డీజేలో మ్యూజిక్ మోజులో డాన్సులు చేస్తూ యువకులు ఎందరో గుండెపోటుతో మరణించడం కూడా జరుగుతుందని అన్నారు. ఈ డీజేల ఉపయోగంతో బ్యాండ్ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఉపాధి లేకపోవడంతో తీసుకువచ్చిన అప్పులను తీర్చలేక కుటుంబాన్ని పోషించలేక మానసికంగా కృంగిపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మందమర్రి ఏరియా బ్యాండ్ కార్మికులమందరం ఒక అసోసియేషన్ గా ఏర్పడినామని మా హక్కులు సాధించడానికి పోరాటం చేస్తామని అన్నారు . డీజే లను ప్రభుత్వ అధికారులు నిషేధించాలని పర్మిషన్ ఇవ్వరాదని మేము అందరం కలిసి అధికారులను ప్రజా ప్రతినిధులను మీడియా వారిని వేడుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో మ్యూ జికల్ బ్యాండ్ మందమర్రి అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ తాజుద్దీన్ బాబా కోశాధికారి ఎండి అక్బర్ బాషా ఎండి సలాం సహాయ కార్యదర్శి వినోద్ సాయి కృష్ణ చోటు మియా పడగల అఖిల్ ఎండి సుకూర్ ఎండి అబ్జల్ శశిధర్ దుర్గం శ్రీనివాస్, పాల్గొన్నారు.

## కొబ్బరికాయలు వేలం కైవసం

చిగురుమామిడి, ఏప్రిల్ 25,(మనం న్యూస్): చిగురుమామిడి మండలంలోని సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మే 8 నుండి 16వ తారీకు జరిగే శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం నిర్వహించిన కొబ్బరికాయల సీల్ టెండర్ కం బహిరంగ వేలం పాటను సుందరగిరి గ్రామస్తుడు గందే అనిల్ కుమార్ రూ.40వేలకు కైవసం చేసుకున్నట్లు దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ పాము సత్యనారాయణ,ఈవో కొండపర్తి రాజకుమార్ తెలిపారు.జాతర సందర్భంగా భక్తులు కొట్టే కొబ్బరి ముక్కలను ప్రోగు చేసుకునే హక్కును ఓదెల మండలానికి చెందిన పరుశురాములు రూ.6వేలకు కైవసం చేసుకున్నట్లు చెప్పారు. ఈ టెండర్ మే 1 నుండి 31వరకు అమలులో ఉంటుందన్నారు. .ఈ కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ బూట్ల కవిత శ్రీనివాస్, భక్తులు,ప్రజలు పాల్గొన్నారు.



## వేసవిలో నీరందించాలి

### మున్సిపల్ కమిషనర్ టీ మోహన్

మెట్ పల్లి ఏప్రిల్ 25 (మనం న్యూస్) : ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని. ప్రతిరోజు మొక్కలకు సరిపడా నిరందించాలని. మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ అన్నారు. శుక్రవారం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా రేగుంటలో ఉన్నటువంటి నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వచ్చే వర్షాకాలంలో మొక్కలు నాటడానికి బ్యాగ్ ఫీలింగ్స్ చేసి (నారు) వేయడం జరుగుతుందన్నారు. నర్సరీలో ఉన్నటువంటి మొక్కలను పరిశీలించి ఎండాకాలం దృశ్య మొక్కలకు నీడ ఉండేందుకు గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ నాగేశ్వరరావు , ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ , జూనియర్ అసిస్టెంట్ విజయ్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, అనిల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- **అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి**
- **ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు**



**నంగునూరు, ఏప్రిల్ 25, మనం న్యూస్:** ధాన్యం కొనుగోలును ప్రభుత్వ వేగవంతం చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. శుక్రవారం నాడు మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా , రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం సేకరణ వివరాలను సెంటర్ నిర్వాహకులను హరీష్ రావు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వడ్లను అమ్ముకొని వారం రోజులు గడిచినా ఇంత వరకు వారి అకౌంట్లలో డబ్బులు జమ కాలేదని పలువురు రైతులు ఎమ్మెల్యే హరీష్ రావు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారంగా రెండు రోజుల్లోగా రైతుల అకౌంట్లలో డబ్బులు పడే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం రైతులకు రెండు రోజుల్లోనే అకౌంట్లో డబ్బులు వేయడం జరిగిందని, అదే మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అకౌంట్లలో డబ్బులు వేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అన్నారు. వడ్ల కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని, ముఖ్యంగా చాలా జిల్లాల్లో నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం తదితర జిల్లాల్లో వడ్ల కొనుగోలు ప్రారంభం చేయకపోవడం వల్ల సగం వరకు ధాన్యాన్ని దళారులకు అమ్ముకోవడం జరిగిందని పేర్కొన్నారు. దీంతో 2320 రూపాయల ప్రభుత్వ మద్దతు ధరను పొందలేక 2100 రూపాయలకే చాలా మంది రైతులు అమ్ముకోవడం జరుగుతుందని అన్నారు. ఒకవైపు అకాల వర్షాలు, వరదలతో భయాందోళనలో ఉన్న రైతులకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. వడగండ్ల వర్షంతో రాష్ట్ర వ్యాప్తంగా 3 నుంచి 4 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని, పంట నష్టపరిహారం కింద ప్రతి ఎకరాకు 20 వేల రూపాయలను ఇన్పుట్ సబ్సిడీ అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, నాయకులు వేణు చక్రవర్తి, వేల్పుల ఐలయ్య, దుంబాల శ్రీనివాస్, పంగ రవి, గంగుల రవి, సీసీలు వివో లీడర్లు సి.ఎ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

### వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి దయతో బాగా పంటలు పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావును ఆలయ నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లింగం గౌడ్, మాజీ సర్పంచులు రవీందర్ రెడ్డి, కుమార్, మాజీ ఉపసర్పంచ్ ఓజాల్, నాయకులు వేణు చక్రవర్తి, వేల్పుల ఐలయ్య, శామంతుల కనకరాజు, దుంబాల శ్రీనివాస్, కొమురయ్య, పంగ రవి, గంగుల రవి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# సాయి ప్రణీత్ మృతి బాధాకరం



- **కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

**తొగుట, ఏప్రిల్ 25, మనం న్యూస్:** విద్యుత్ షాక్ కు గురై సాయి ప్రణీత్ చనిపోవడం ఎంతో బాధాకరమని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తొగుట మండలం తుక్కాపూర్ గ్రామంలో చిక్కుడు స్వామి కుమారుడు సాయి ప్రణీత్ ఇటీవల విద్యుత్ షాక్ తో ప్రమాదవశాత్తు మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. చిన్నారి ప్రణీత్ మరణంతో ఆ కుటుంబం ఎంతో మనో వేదనకు గురైందని, స్వామి కుమారుడు మరణించిన లోటు తీర్చలేనిదనీ, చదువులో ఎంతో తెలివి తేటలు కలిగి అందరితో కలివిడిగా ఉండే ప్రణీత్ బ్రతికి ఉంటే మంచి భవిష్యత్ ఉండేదని, ఇంతలోనే బాబు అకాల మరణం తనను తీవ్రంగా కలిచి వేసిందన్నారు. మృతుని కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని కోరుకుంటున్నానని తెలిపారు. పరామర్శించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, దుబ్బాక నియోజకవర్గ కో ఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బరెంకల స్వామి, తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయి కుమార్, ఉప్పలయ్య, లింగాల కృష్ణ, చిక్కుడు గోపాల్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# పాత్ర ఏదైనా బిఆర్ఎస్ ప్రజల పక్షమే

- **నేటి పాదయాత్ర రేపటి జైత్ర యాత్రకు నాంది**
- **రేవంత్ అరాచకాలను ఎదిరించేందుకు కదిలిన గులాబీ దండు**
- **మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు**



**సిద్దిపేట, ఏప్రిల్ 25, మనం న్యూస్ ప్రతినిధి:** ఉద్యమమైనా, ప్రభుత్వంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా బిఆర్ఎస్ ఎప్పుడు ప్రజల పక్షమేనని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. నాడు లంకలోని రావణుని సంహరించేందుకు రామదండు కదిలితే, నేడు రేవంత్ సర్కార్ వైఫల్యాలను ఎండగట్టేందుకు గులాబీ దండు సిద్దిపేట నుండి కదిలింది అన్నారు. ఈ నెల 27వ తేదీన ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు హాజరయ్యేందుకు శుక్రవారం నాడు సిద్దిపేట కేంద్రంగా 1500 మంది విద్యార్థి, యువజన విభాగం నేతలు పాదయాత్రగా కదిలారు. పట్టణంలోని మూడవ వార్డు రంగదాంపల్లి స్థూపం నుండి ప్రారంభమైన పాదయాత్రను మాజీ మంత్రి హరీష్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేటకు పేగు బంధం ఉందని, సిద్దిపేటలో మొదలైన ఉద్యమం నాడు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిందన్నారు. నేటి పాదయాత్ర రేపటి రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి విజయ యాత్ర కాబోతుందన్నారు. నాడు వరంగల్ సభకు కేసిఆర్ సిద్దిపేట కేంద్రంగా ప్రారంభించిన సైకిల్ యాత్ర రాష్ట్రాన్నే కదిలించిందని, నేటి విద్యార్థి యువజన విభాగం ప్రతినిధుల పాదయాత్ర రేవంత్ సర్కారు వైఫల్యాలకు చెంపపెట్టు కాబోతుందన్నారు. ఎన్నో పార్టీలు పుడుతుంటాయి కానీ లక్ష్యాన్ని ముద్దాడిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ మాత్రమేనన్నారు. కోట్ల గొంతులను ఏకం చేసి అందరిని స్వరాష్ట్ర స్వప్నం వైపు కదిలించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా సభకు వెళ్లాలనే లక్ష్యంతో యువకులు పాదయాత్రకు పూనుకోవడం సంతోషంగా ఉందని, పాదయాత్ర ఎలాంటి ఆటంకాలు ఇబ్బందులు తలెత్తకుండా ముందుకు సాగేలా ఇన్చార్జిలు బాధ్యత వహించాలని, మూడు రోజులపాటు తాను కూడా ఏదో ఒక సందర్భంలో మిమ్మల్ని అందరిని కలుసుకుంటానన్నారు. అంబేద్కర్, మహాత్మా గాంధీలు సూచించిన మార్గంలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధించుకున్నామని, ఆచార్య జయశంకర్ ఆశయ సాధనకు ఒక్కో అడుగు ముందుకేసి విజయం సాధించామన్నారు. 1969లో ఎంతోమంది తెలంగాణ ఉద్యమం కోసం అసువులు బాసారని ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని నడిపిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కేసీఆర్ పాలనలో అభివృద్ధి సంక్షేమాల్లో రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ధాన్యం ఉత్పత్తిలో, తలసరి ఆదాయంలో, జి ఎస్ డి పి లో తెలంగాణను నెంబర్ వన్ గా నిలిపారని, రాష్ట్రంలో ప్రారంభించిన పథకాలు దేశానికి ఆదర్శమయ్యాయన్నారు. అలవిగాని హామీలతో మోసపూరిత మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ 18 నెలల సమయం దాటినా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఏ ఒక్క హామీ అమలు చేయకుండా ఫోజులు కొడుతున్న కాంగ్రెస్ వైఖరిని ఎక్కడికక్కడ ఎండ కట్టాల్సిన అవసరం ఉందన్నారు. అవ్వ తాతలతో గ్రామ గ్రామాన చర్చలు జరిపి పాదయాత్రను ముందుకు సాగించాల్సిన అవసరం ఉందన్నారు. అంతకుముందు పెహల్గావ్ లో జరిగిన టెర్రరిస్టుల హత్యాకాండ నిరసిస్తూ రెండు నిమిషాల పాటు మౌనాన్ని పాటించారు.

# కొనుగోలు కేంద్రాల పరిశీలన



**కొండపాక, ఏప్రిల్ 25, మనం న్యూస్:** కొండపాక మండలం దుద్దెడలోని పి.ఎస్.సి.ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని సివిల్ సప్లై అధికారులు శుక్రవారం పరిశీలించారు. సివిల్ సప్లై సి ఆర్ ఓ ఐఏఎస్ అధికారి ఫణిందర్ కేంద్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సెంటర్లో విద్యుత్ లైట్లు, నీటి , నీడ వసతి కల్పించాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల వద్ద నుంచి ఎలా కొనుగోలు చేస్తున్నారని విషయాన్ని అధికారులు తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా సివిల్ సప్లై అధికారులు తనుజ పిఏసిఎస్ సిబ్బంది ఉన్నారు.

# మృతురాలు లక్ష్మీ ప్రసన్న కుటుంబాన్ని ఆదుకోవాలి




- **బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి డిమాండ్**

**మంచిర్యాల, 25, ఏప్రిల్, ( మనం న్యూస్):** మంచిర్యాలలోనీ సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్న లక్ష్మీ ప్రసన్న కుటుంబాన్ని ఆదుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ విద్యార్థినీ ప్రభుత్వ ఆసుపత్రిలో చనిపోయింది. మృతురాలు లక్ష్మీ ప్రసన్న కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఆమె తల్లిదండ్రులతో కలిసి ధర్నా చేశారు. లక్ష్మీ ప్రసన్న మృతిపై విచారణ జరిపి బాధ్యులపై చర్య తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థిని కుటుంబ సభ్యులకు 50 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని, కుటుంబ సభ్యులకు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలనీ అన్నారు. విద్యార్థిని లక్ష్మీ ప్రసన్న ఉదయం చనిపోతే సాయంత్రం వరకు ఒక్క అధికారి కూడా రాకపోవడం దురదృష్టకరమని, జిల్లా కేంద్రంలో జరిగినా కనీసం పట్టించుకోలేదని విమర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సభావత్ మోతిలాల్ సంఘటన స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం తరపున కుటుంబ సభ్యులను ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు వేంకటేశ్వర గౌడ్, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, కృష్ణ, నవీన్, నర్సింగ్, శీతల్, సంగీత, స్రవంతి, కమల, దుర్గం ఎల్లయ, వాణి, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# క్యాటగిరి వారీగా దరఖాస్తుల సేకరణ



- **కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి, ఏప్రిల్ 25 ( మనం ప్రతినిధి ):** లింగంపేట్ మండలంలో జరుగుతున్న రైతు సదస్సులలో రైతులు సమర్పించిన దరఖాస్తులను క్యాటగిరి వారీగా సేకరణ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం లింగంపేట్ మండల తహసీల్దార్ కార్యాలయంలో రైతు సదస్సుల దరఖాస్తులను పొందుపరచడం తీరును కలెక్టర్ పరిశీలించారు. మండలంలో గురువారం వరకు 12 రెవిన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించినట్లు, ఇప్పటి వరకు పలు రకాల సమస్యలపై 1416 దరఖాస్తులు రావడం జరిగాయని తెలిపారు. ప్రతీ దరఖాస్తును పరిశీలించాలని సూచించారు. సదస్సుల అనంతరం దరఖాస్తులపై ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఎల్లారెడ్డి ఆర్డీఓ మన్నే ప్రభాకర్, తహసీల్దార్ సురేష్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల రక్షణ కోసమే షీ టీం

- **కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**




**కామారెడ్డి, ఏప్రిల్ 25 ( మనం ప్రతినిధి ) :** మహిళలు, యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీంలను సంప్రదించాలని, కామారెడ్డి జిల్లా షీ టీం మహిళల రక్షణలో ముందుంటోందని, మహిళల రక్షణ కొరకే షీ టీంలని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అన్నారు. కామారెడ్డి జిల్లాలోని విద్యార్థినులు, మహిళా భద్రత కోసం నిరంతరం కృషి చేస్తున్న షీ టీం సభ్యులు సౌజన్య, ప్రవీణలను ఆయన అభినందించారు. పాఠశాలలు, కాలేజీల్లో గుడ్ టచ్ బ్యాడ్ టచ్' లాంటి కీలక అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, విద్యార్థులకు సరైన మార్గదర్శనం అందించినందుకు ఈ ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లకు క్యాష్ రివార్డు ప్రదానం చేశారు. షీ టీం నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు కొత్త చట్టాలపై సమాచారం ఇవ్వడమే కాక, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని, అవసరమైన కౌన్సిలింగ్ అందిస్తున్నారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతూ, నిబంధనల ప్రకారం సున్నితంగా పరిష్కారాలు కనుగొంటున్నారు. జిల్లా ప్రజలకు షీ టీం అందుబాటులో ఉండే నంబర్: 8712686094 మీ రక్షణ మా బాధ్యత అన్న నినాదంతో, కామారెడ్డి షీ టీం విద్యార్థినులు మరియు మహిళా భద్రత కోసం నిరంతరం పనిచేస్తుందని అన్నారు. విద్యార్థినులు, మహిళలు ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు భయపడకుండా ధైర్యంగా ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదు చేసిన వారిని రక్షించడమే కాక, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# రేషన్ కార్డుల వెరిఫికేషన్ వేగవంతం చేయాలి

- **కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్**



**కరీంనగర్,ఏప్రిల్25( మనంబ్యూరో):** రేషన్ కార్డుల వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసిఅర్హులు, అనర్హుల జాబితాను అందించాలని కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ వార్డు ఆఫీసర్లను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో శుక్రవారం వార్డు ఆఫీసర్లతో సమీక్షా సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నూతన రేషన్ కార్డుల జారీ, 5% రిబెట్ ఆస్తి పన్నుల వసూళ్ళు, అండర్ అసెస్మెంట్ల రివైజ్డ్ తదితర అంశాల పై వార్డు ఆఫీసర్లతో కమీషనర్ సుదీర్ఘంగా చర్చించారు. వార్డు ఆఫీసర్ వారిగా రేషన్ కార్డు వెరిఫికేషన్ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు సలహాలు సూచనలు చేస్తూ వార్డు ఆఫీసర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్బంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల జారీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీస్కోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన నియమ నిబంధనల ప్రకారం నూతన రేషన్ కార్డులు, నూతన పేర్ల నమోదు కోసం దరఖాస్తు చేస్కున్న వారిని వెరిఫికేషన్ చేయాలని కోరారు. వార్డు వారిగా దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల ఆధారంగా ఫీల్ వెరిఫికేషన్ చేసి అర్హులు, అనర్హులను గుర్తించాలన్నారు. ఈ సమావేశం లో డిప్యూటీ కమీషనర్లు స్వరూప రాణీ, ఖాధర్ మొహియుద్దీన్, సివిల్ సప్లై అధికారి నర్సింహారావు, రెవెన్యూ అధికారి శ్రీనివాస్, నగరపాలక సంస్థ ఆర్వో భూమానందం,ఆర్ఐలు, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

# నగర పరిశుభ్రతను మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలి

- **కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్**



**కరీంనగర్,ఏప్రిల్25 (మనంబ్యూరో):** నగర పరిశుభ్రతను మరింత మెరుగు పరిచేలా పారిశుధ్య అధికారులు సిబ్బంది చర్యలు తీస్కోవాలని కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా శుక్రవారం నగరంలోని 5,26,27 డివిజన్ పరిదిలో పర్యటించి పారిశుధ్య పనులను తనిఖీ చేసి పరిశీలించారు. పారిశుధ్య కార్మికుల బయోమెట్రిక్, హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేసిజవానులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. డివిజన్లలో జరుగుతున్న పారిశుధ్య పనుల పై ఆరా తీశారు. అనంతరం పారిశుధ్య జవానులకు పలు సలహాలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. మరో వైపు నగరపాలక సంస్థ ద్వారా నిర్వహించే అన్నపూర్ణ 5 రూపాయల భోజనం ఏర్పాటు కు స్థల పరిశీలన చేశారు. ఈ సంధర్బంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ లో నగరపాలక సంస్థ కు మంచి ర్యాంకు వచ్చేలా కార్మికులు సిబ్బంది కృషి చేయాలన్నారు. నగరాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీస్కుంటు సెగ్రిగేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చెత్త ఇంట్లోనే బుట్టల్లో వేరు చేసి వచ్చేలా పారిశుధ్య సిబ్బంది చర్యలు తీస్కోవాలని కోరారు. తడి చెత్తను వర్మికంపోస్టు కేంద్రాలకు పొడి చెత్త డబ్బాలు, అట్ట ముక్కలను డీఆర్ సీసీకి తరలించేలా చూడాలన్నారు. డంపు యార్డులు వీలైనంత చెత్తను తగ్గించి తరలించాలని జవానులను ఆదేశించారు. కాలనీల్లో ఓపెన్ డ్రైనేజీల్లో సిల్ట్ తొలగించి డ్రైనేజీ పరిసర ప్రాంతాలను మరియు చెత్త కలెక్షన్ పాయింట్లను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున కార్మికులు సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.

# ఉగ్రవాదుల కాల్పులకు వ్యతిరేకంగా నినాదాలు

**నిజామాబాద్ మనం న్యూస్ ఏప్రిల్ 25:** భారత దేశంలో పర్యటక కేంద్రంగా ఉన్న జమ్ము కాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదులు తరుపున కాల్పులకు నిరసనగా నిజామాబాద్ వాకర్స్ యోగ అసోసియేషన్ ఆఫ్ తిలక్ గార్డెన్ అధ్యక్ష కార్యదర్శులు టి గంగాధర్ ఎడ్ల ధనరాజ్ లు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్యంలో ఎంతో స్వచ్ఛంగా బతుకుతున్న ప్రజలను ఇబ్బంది పెడుతున్న తీవ్రవాద సంస్థలపై భారత దేశ పౌరులు తగిన బుద్ధి చెప్పాలని వారు అన్నారు. చేతగానితనంగా అమాయకులైన పర్యాటకులపై ఇలా దాడిలు జరపడం సరైన పద్ధతి కాదని వారన్నారు. తీవ్రవాదులు హిందువు ప్రజలను టార్గెట్ చేసుకొని ఇలా కాల్పులు జరపడం ఎంతవరకు సమంజసం అని వారన్నారు. తీవ్రవాదుల ముస్లిం అయితే అదే జమ్ము కాశ్మీర్లో నివసిస్తున్న ముస్లిం సోదరులు హిందూ పర్యాటకులను ఒక మానవ దృక్పథంతో రక్షించడం తోపాటు వారికి వారి వారి ఇంట్లో ఆశ్రయించడం ఎంత గొప్ప విషయమని వారన్నారు. ఇతర దేశాలలో ఉన్న ముస్లిం తీవ్రవాద సంస్థలు మాత్రమే ఇలాంటి పిరికితనానికి పాల్పడతారన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ యోగ అసోసియేషన్ ఆఫ్ తిలక్ గార్డెన్ కోశాధికారి పెంటన్న దయానంద్ కిష్టన్న మదన్ మోతిలాల్ రమేష్ సాయన్న విజయ్ కుమార్ కుసురుస్ హందన్ భాయ్ రావుపోద్దిన్ ముంతాజ్ ఆఫ్టర్ విశ్వనాథ్ శంకర్ నాగోజి సుధాకర్ ఆకాష్ గంగాధర్ తో పాటు సీనియర్ సిటిజెన్లు పాల్గొన్నారు



# నయా ఫాసిస్టు విధానాలపై పోరాటం

- బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడితే విద్యార్థి నేతలపై వేటు
- హిందూ..హిందుస్థానీ అంటూ పాఠ్యపుస్తకాలలో మార్పు
- ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షుడు వీపీ సాను
- జనం కోసం ప్రాణమిచ్చేవాడే నిజమైన హీరో
- సినీ నటుడు, అభ్యుదయవాది డాక్టర్ మాదాల రవి
- ఖమ్మంలో ప్రారంభమైన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఐదవ మహాసభలు
- ఖమ్మం నగర వీధుల్లో ర్యాలీగా కదం తొక్కిన విద్యార్థులు




ఖమ్మం, ఏప్రిల్ 25(మనం బ్యూరో): నయా ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా భారత విద్యార్థి ఫెడరేషన్ అలుపెరుగని పోరాటం చేస్తుందని ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు వీపీ సాను తెలిపారు. హిందూ హిందుస్తానీ అంటూ కేంద్ర ప్రభుత్వం పాఠ్యపుస్తకాల్లో మార్పులు తీసుకొస్తుందని అన్నారు. బీజేపీ, మోడీకి వ్యతిరేకంగా మాట్లాడిన విద్యార్థి నేతలను విద్యాలయాల నుంచి సస్పెన్షన్ చేస్తుందన్నారు. వేలాది మంది కోసం పోరాడేవాడే నిజమైన హీరో అని సినీ నటుడు, అభ్యుదయవాది డాక్టర్ మాదాల రవి అన్నారు. ఖమ్మంలో మూడు రోజులపాటు కొనసాగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఐదవ మహాసభలు స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం (సీతారాం ఏచూరి నగర్)లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్. మూర్తి అధ్యక్షతన శుక్రవారం ప్రారంభమయ్యాయి. దీనికి ముందు కళాక్షేత్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వీపీ సాను మాట్లాడారు. కాశ్మీర్లో పర్యాటకులపై దాడికి భద్రత వైఫల్యమే కారణమని పేర్కొన్నారు. పార్లమెంటు మొదలు పుల్వామా వరకు అనేక చోట్ల ఉగ్రదాడులు జరుగుతున్నాయని, ప్రధానిగా మోడీ, హోం మినిస్టర్ గా అమిత్ షాకు కొనసాగే అర్హత లేదన్నారు. పెహల్ గామ్ లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చారంటే ఇది పూర్తిగా భద్రత వైఫల్యమేనన్నారు. నరేంద్ర మోడీ, బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడారని యూనివర్సిటీ విద్యార్థి నేతలపై వేటు వేస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ హెచ్ సీయూ భూముల కాజేస్తున్నారన్నారు. విద్యార్థి సమస్యలపై ప్రశ్నించినందుకు విద్యార్థి నేతలపై దేశద్రోహం కేసు నమోదు చేస్తున్నారని తెలిపారు. టీఐఎస్ఎస్ రీసెర్చ్ స్కాలర్ రాందాస్ పై రెండేళ్లు వేటు వేసిన విషయాన్ని ప్రస్తావించారు. నయా ఉదారవాద విధానాలు పెట్రేగుతున్నాయని చెప్పారు. కాశ్మీరీ ప్రజలపై ఆర్ఎస్ఎస్, హిందుత్వ మతోన్మాద శక్తులు దాడి చేస్తున్నాయన్నారు. ఫాసిస్టు, మతోన్మాద విధానాలను రూపుమాపాలని కోరారు.

### పోరాటాలకు ఏకైక మార్గం చైతన్యం: మాదాల రవి



పోరాటాలకు చైతన్యం ఏకైక మార్గమని సినీ నటుడు, నిర్మాత డాక్టర్ మాదాల రవి అన్నారు. అభ్యుదయ శక్తులు, వామపక్షాలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. పోరాటాల ఖిల్లా ఖమ్మం జిల్లాకు రెడ్ సెల్యూట్ అంటూ ఉపన్యాసాన్ని ప్రారంభించారు. చదువు ఎందుకు? చదువు ఎందుకు?? చదువు ఎందుకురా..??? నలుగురిలో దీపమై నిలిచేందుకు రా..! అంటూ ఉర్రూతలూగించారు. వేలాది మంది కోసం ప్రాణమిచ్చే వాడు నిజమైన హీరో.. దాస్య శృంఖలాల నుంచి దేశానికి విముక్తి కల్పించిన భగత్ సింగ్, ప్రపంచ విప్లవాన్ని ముందుకు నడిపిన చే గువారా...బడుగు జీవుల కోసం పాటుపడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిజమైన హీరోలని వ్యాఖ్యానించారు. ఒక్క రూపాయి కూడా పంచకుండా ఎంపీ, ఎమ్మెల్యేలు ఎప్పుడు ఎన్నికవుతారో ఆరోజే నిజమైన స్వాతంత్రం వచ్చినట్టని పేర్కొన్నారు. కళ కళ కోసం కాదు... కాసుల కోసం కాదు.. సమాజ చైతన్యం కోసమని 'ఎర్రమల్లెలు' పూయించిన మాదాల రంగారావు ప్రజానాట్యమండలి నుంచి వచ్చిన వారేనని చెప్పేందుకు గర్వపడుతున్నానని అన్నారు. ప్రజా కళాకారుడు సమాజానికి పట్టిన జబ్బును వదలగొట్టాలి అని పిలుపునిచ్చారు. పుచ్చలపల్లి సుందరయ్య నేతృత్వంలో గరికపాటి రామ్మోహన్ రావు నిర్మించిన పుట్టిల్లు సినిమా ఈ కోవలోనిది అని చెప్పారు. శ్రమజీవుల రక్తం నుంచి ఎర్ర జెండా పుట్టింది... ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని స్పష్టం చేశారు. ఏ వ్యవస్థ మారాలన్నా సాంస్కృతిక విప్లవం రావాలని పిలుపునిచ్చారు.

### ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి: టి. నాగరాజు




విద్యా రంగంతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు అన్నారు. విశ్వవిద్యాలయాల్లో పోస్టులు భర్తీ చేయాలని, రాష్ట్రంలో 1800 పాఠశాలలు ఏకో ఉపాధ్యాయులతో కొనసాగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో 4 వేల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఆరేళ్లుగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్ చేయాలన్నారు. రాష్ట్రంలో నూతన విద్యా విధానం అమలు కాకుండా అడ్డుకోవాలన్నారు. కొత్త నిర్ణయాలతో పోరాటాలకు వెళ్లాలని ఆహ్వాన సంఘం వైస్ చైర్మన్ ఐవీ రమణారావు, రిసెప్షన్ కమిటీ గౌరవ అధ్యక్షులు రవిమారుత్ సూచించారు. అధ్యయనం కొరవడితే తప్పుడు సమాచారం వ్యాప్తి చెందుతుందని హెచ్చరించారు. అధ్యయనం లేకుంటే సోషల్ మీడియా తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టలేమని అన్నారు. ఈ బహిరంగ సభలో ఎస్ఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు నితీష్ నారాయణ్, విద్యావేత్తలు మువ్వా శ్రీనివాసరావు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గరల్స్ కన్వీనర్ ఎం.పూజ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్, తుడుం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### ఖమ్మం వీధుల్లో కదంతొక్కుతూ ర్యాలీ..

ఎస్ఎఫ్ఐ ఐదవ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఖమ్మం నగర వీధుల్లో విద్యార్థులు కదం తొక్కుతూ ర్యాలీ నిర్వహించారు. స్థానిక జడ్పీ సెంటర్ వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ వైరా రోడ్ మీదుగా మహాసభల ప్రాంగణం భక్త రామదాసు కళాక్షేత్రం వరకు సాగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ.. నినాదాలు చేస్తూ విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జెండాలు, భగత్ సింగ్, చే గువారా ప్లకార్డులు, కోలాటం, డప్పు నృత్యాలు, కోయ కళాకారుల రేల నృత్యాలతో ఆద్యంతం ఆకట్టుకునేలా ప్రదర్శన సాగింది. బహిరంగ సభ అనంతరం ఐద్వా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహిళలు భోజనాలు వడ్డించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు మూర్తి జెండా ఆవిష్కరించటంతో మహాసభలు ప్రారంభమయ్యాయి. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. నాగరాజు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు.

## నేలకొండపల్లి డిసిఎంఎస్ కేంద్రాన్ని రైస్ మిల్లును సందర్శించిన సీపి



ఖమ్మం(నేలకొండపల్లి), ఏప్రిల్ 25(మనం న్యూస్): నేలకొండపల్లి మండలంలో గల జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) కేంద్రాన్ని, రాజేశ్వరపురం లోని అరుణచల రైస్ మిల్లును శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. దాన్యం, కొనుగోలు, ట్రాన్స్పోర్ట్, కాంటాలు, బిల్లులు తదితర అంశాలపై రైతులతో మాట్లాడారు. మిల్లర్లతో మాట్లాడారు. రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని, మిల్లర్లకు, అధికారులకు సూచించారు. దాన్యం కొనుగోలు నుండి రైస్ మిల్లులకు తరలింపు వరకు కొనసాగుతున్న ప్రక్రియలో ఏలాంటి సమస్యలు తలెత్తకుండ ప్రశాంతంగా కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో సిఐ సంజీవ్, ఎస్ఐ సంతోష్ పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో ముస్లింల నిరసన



గార్ల, ఏప్రిల్ 25(మనం న్యూస్): పహల్గాంలో టెర్రరిస్టుల దాడిని నిరసిస్తూ శుక్రవారం గార్లలో ముస్లిం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. శుక్రవారం గార్ల జమా మసీదు ఎదుట నిలుచోని టెర్రరిస్టులకు వ్యతిరేకంగా మండల ముస్లింలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ అమాయకులైన టూరిస్టులపై టెర్రరిస్టులు కాల్పులు జరిపి హత్యలు చెయడం ఘాతుకమైన చర్యని, ఈ సంఘటన పాల్పడిన టెర్రరిస్టులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గార్ల జమా మసీదు కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మహ్మద్ షఫీయోద్దీన్, షేక్ బుడాన్, ఉపాధ్యక్షుడు మహ్మద్ రహీం, సభ్యులు మహ్మద్ జల్ఫేఖర అలీ, షేక్ యాకుబ్ జానీ,ఎస్కే ఆఫ్జల్, మహ్మద్ అజారుద్దీన్, మహ్మద్ అబ్దుల్ హకీం, మహ్మద్ హైమద్, షేక్ సత్తార్, షేక్ యాకుబ్ పాష, తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా నివారణకై అవగాహన ర్యాలీ

తేకులపల్లి, ఏప్రిల్25,(మనం న్యూస్): ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కంచర్ల వెంకటేష్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ముత్యాలంపాడు క్రాస్ రోడ్డులో అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రపంచంలో ఇప్పటికీ అధిక మరణాలు కేవలం చిన్న కీటకం అయినా దోమ కాటు ద్వారానే జరుగుతున్నాయని ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువు దోమ అని మన ఇంటి పరిసరాలలో అనాఫిలిస్ క్యూలెక్స్ ఈడిస్ మాన్సోనియా అర్మిజరస్ రకం దోమలు పెరుగుతాయని ఇవి వ్యాధిగ్రస్తుడిని కుట్టి ఆరోగ్య వంతులను కుట్టడం ద్వారా వ్యాధులను చాలా సులభంగా అంటిస్తాయని దోమకాటు ద్వారా ప్రధానంగా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, బోదకాలు, జికా, వంటి వ్యాధులు వ్యాపిస్తాయని వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స తీసుకునే బదులు వ్యాధులు వ్యాపించే విధానంపై అవగాహనే ముఖ్యం అని దోమలు పుట్టకుండా, కుట్టకుండా ఉండడానికి ఇంటి పరిసరాలలో దోమలు పెరగడానికి అవకాశం ఉన్న నీటి నిల్వలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ ప్రతి శుక్రవారం, మంగళవారం డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని, దోమతెరలు వాడాలని గృహంలోకి దోమలు ప్రవేశించకుండా కిటికీలకు డోర్లకు జాలీలు అమర్చుకోవాలని నిండుగా బట్టలు ధరించాలని దోమ నిరోధక రసాయనాలు వంటివి వాడడం వల్ల దోమ కాటుకు దూరంగా ఉండవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, సూపర్వైజర్లు కౌసల్య సింగ్, నాగుబండి వెంకటేశ్వర్లు, పోరండ్ల శ్రీనివాస్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు ధరణి, శైలజ, రుక్సానా, ఇంద్రజ, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'స్ఫూర్తి' సేవలు ప్రశంసనీయం...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- నిరుపేద విద్యార్థి తల్లిదండ్రులకు చెక్ అందజేత



ఖమ్మం, ఏప్రిల్ 25(మనం న్యూస్): విద్యారంగంలో 'స్ఫూర్తి ఫౌండేషన్' అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లాలోని కామేపల్లికి చెందిన పేద విద్యార్థి తేజవత్ శ్రీనివాస్, కాన్పూర్ ఐఐటి లో విద్యను అభ్యసించడానికి ప్రవేశం పొందాడు. ఆర్థిక పరిస్థితి కారణంగా ఆ కోర్సు చదివే అవకాశం లేకుండా పోవడంతో, అతని తల్లిదండ్రులు ఖమ్మంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే పరిష్కృతి కార్యక్రమానికి వెళ్లి అధికారులకు తన ఆవేదన తెలిపారు. ఆవేదన విన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సదరు విద్యార్థికి ఆర్థిక సాయం విషయమై జిల్లా విద్యాశాఖ సీఎంఓ రాజశేఖర్ కు బాధ్యతను అప్పగించారు. విద్యాశాఖ సీఎంఓ సూచన మేరకు స్ఫూర్తి ఫౌండేషన్ వారు సదరు విద్యార్థికి ఐఐటి చదువు పూర్తయ్యేంతవరకు అయ్యే మొత్తం ఖర్చును భరిస్తామని ముందుకు వచ్చారు. దీంతో స్ఫూర్తి ఫౌండేషన్ అధికార ప్రతినిధి వరక రామారావు తమ సంస్థ తరపున తొలివిడతగా రూ. 50 వేల చెక్కును శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా విద్యార్థి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరక రామారావు తమ సంస్థ చైర్మన్ శ్రీవ్యాల్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాల నిర్వహణకు అందిస్తున్న సహకారాన్ని, సేవలను లబ్ధి పొందిన విద్యార్థుల వివరాలను ఇతర సేవా కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో విద్యారంగ అభివృద్ధికి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రభుత్వపరంగా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. నిరుపేద విద్యార్థికి సకాలంలో సాయం అందేలా కృషిచేసిన విద్యాంజలి జిల్లా నోడల్ అధికారి అయిన జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి (సీఎంఓ) యలగందుల రాజశేఖర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ వాలంటీర్లు ఉబ్బన బాబురావు, జల్ది రామకృష్ణ, బైర్ల వెంకటేశ్వర్లు, శిరసాని ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.

## దోమతెరలు వాడండి దోమకాటు నివారించండి




- పరిశుభ్రత పాటించండి మలేరియా ని తరిమి కొట్టండి....
- ఆళ్లపల్లిలో మలేరియా నివారణకు ర్యాలీ....
- ప్రభుత్వ వైద్యాధికారిని కే.వీ. సంఘమిత్ర

ఆళ్లపల్లి, ఏప్రిల్ 25 (మనం న్యూస్): దోమల నియంత్రణ మనందరి బాధ్యత అని దోమతెరలు వాడడం వలన దోమ కాటు నివారించి మలేరియా బారిన పడకుండా రక్షించుకోవచ్చని ప్రభుత్వ విద్యాధికారిని కేవీ సంఘమిత్ర అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణంలో వైద్య సిబ్బందితో కలిసి మలేరియా నివారణ పై అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అనాఫిలిస్ అనే ఆడ దోమలు కుట్టడం వల్ల మలేరియా జ్వరాలు వస్తాయని అన్నారు. మలేరియా వ్యాధి సోకిన వారికి వణుకుతో కూడిన తీవ్రమైన చలి జ్వరం, వాంతులు, చెమటలు పోయుట, తలనొప్పి, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు ఉంటాయన్నారు. ఈ లక్షణాలతో కూడిన జ్వర లక్షణాలు ఎవరిలోనైనా కనబడితే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకొవలన్నారు. వ్యాధి నిర్ధారణ అయితే వెంటనే చికిత్స చేయించుకోని విధిగా మందులు వాడాలని సూచించారు. మలేరియా బారిన పడకుండా ప్రతి ఒక్కరు తమను తాము కాపాడుకోవాలంటే ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల న్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే ను పాటించడం వల్ల దోమల నియంత్రణ చేయవచ్చునని ఆమె తెలిపారు. ర్యాలీ అనంతరం ప్రజలకు దోమతెరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ టి రమాదేవి, హెచ్. బి. సులోచన, పార్వతీ, ఫార్మసిస్ట్ మురళీమోహన్, ఏఎన్ఎం సుగుణ, స్టాఫ్ నర్స్ సంజితారాణి, హెల్త్ అసిస్టెంట్ ఎం నరేష్, యాకోబి తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మధిర, ఏప్రిల్ 25(మనం న్యూస్): మధిర మండలం పరిధిలోని చిలుకూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం కోసం ఐకెపి వారి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మధిర మండల తహసిల్దార్ రాంబాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిడమనూరు వంశీకృష్ణ కృష్ణ,పతేపరపు సంగయ్య, మువ్వా వెంకయ్య బాబు, పులిబండ్ల చిట్టిబాబు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రావిరాల సత్యనారాయణ,కాంగ్రెస్ నాయకులు కోట డేవిడ్, సునీల్, జీవరత్నం, సువర్ణ, నందిని, ఆంజనేయులు, రాంబాబు సెక్రటరీ కొండలరావు, ఏపిఎం శ్రీనివాసరావు, ఏఈఓ సుష్మ, ఏవో సాయి, దీక్షిత్, షేక్ బాషా, దూదేకుల జానీ పాల్గొన్నారు.



## ఫామ్ పాండ్స్ ద్వారా భూగర్భ జలాల అభివృద్ధి

- రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 25 (మనంప్రతినిధి): వ్యవసాయ భూముల్లో ఫామ్ పౌండ్స్ నిర్మాణాల ద్వారా భూగర్భ జలాల అభివృద్ధితో పాటు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చునని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చంద్రుగొండ పర్యటనలో భాగంగా స్థానికంగా ఉపాధి హామీ పథకంలో రైతు చేపల మడుగు తిరుపతి వ్యవసాయ క్షేత్రంలో



20/20 విస్తీర్ణంలో సుమారు రెండు లక్షల 25 వేల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ఫామ్ పాండ్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రైతు తన వ్యవసాయ క్షేత్రంలో ఈ ఫామ్ పౌండ్ నిర్మాణాలు కచ్చితంగా చేపట్టాలని, దీని ద్వారా భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ ఫామ్ పాండ్ లద్వారా చేపల పెంపకం చేపట్టి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం పరుచుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతులు ఒక్క పంట పైనే ఆధారపడకుండా అంతర పంటగా చేపల పెంపకం, మునగ, అజోల్ల వంటివి సాగు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు.

### మునగ సాగు పరిశీలన

చేపలమడుగు నాగేంద్ర బాబు అనే రైతు ఉపాధి హామీ పథకం ద్వారా ఒక ఎకరంలో సాగు చేస్తున్న మునగ సాగును కలెక్టర్ పరిశీలించారు. మునగ సాగు చేయడానికి ముందుకు వచ్చినందుకు రైతుని అభినందించారు . ఈ సందర్భంగా కలెక్టర్ రైతుకు మునగ సాగు లో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు పద్ధతులు గురించి వివరించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఎకరం పొలంలో 1000 మొక్కలను నాటినట్లు ఆయన తెలిపారు. మునగ మొక్కలు నిటారుగా పెరగడం ద్వారా గాలి దుమ్ము వంటి సమయాల్లో మొక్కలు విరిగిపోయే అవకాశం ఉందని, కాబట్టి చిన్న ముక్కలుగా ఉన్నప్పుడే తలవిరుపు చేపట్టాలని రైతుకు సూచించారు. మునగ సాగు వలన వచ్చే లాభాలను గురించి వివరించారు. మునగాకు పౌడర్ ద్వారా లాభాలు ఆర్జించవచ్చని రైతులకు తెలిపారు. మునగ సాగు చాలా లాభసాటి మరియు పర్యావరణ అనుకూలమైన పంట అని అన్నారు. మునగ ఆకులు, కాయలు, విత్తనాలు, పూలు, వేర్లు అన్నింటిలోనూ పోషకాలు సమృద్ధిగా ఉంటాయన్నారు. ఇది చిన్న, సన్నకారు రైతులందరికీ ఒక మంచి ఆదాయ మార్గమని, దీనికి తక్కువ నీరు, కూలీల అవసరం ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా, ఎరువులు, పురుగు మందులు కూడా ఎక్కువగా వాడాల్సిన అవసరం ఉండదన్నారు. తక్కువ విస్తీర్ణంలో సాగు చేసుకుంటారని,, కాయలను సులభంగా, తకువ కాలంలోనే స్థానిక మారెట్లకు తరలించవచ్చు అని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట చంద్రుగొండ తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో అశోక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 27న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్




- పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలు
- ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం, ఏప్రిల్ 25(మనం బ్యూరో): ఈ నెల 27న జరిగే కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలులో ఉంటుందని ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మోడల్ స్కూల్ లలో 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాలు, 7 నుంచి 10వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం ఏప్రిల్ 27న నిర్వహిస్తున్న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్షల కేంద్రాల సమీపంలో గల ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ సెంటర్లు, స్టేషనరీ షాప్ లకు 200 మీటర్ల రేడియస్ లో సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలులో ఉంటుందని అన్నారు. 27న ఉదయం 8.00 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు పరీక్షా కేంద్రాల సమీపంలో ఈ సెక్షన్ అమలులో ఉంటుందని, ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడటానికి వీలు లేదని, ఎవరైనా ఈ ఆదేశాలను అతిక్రమిస్తే సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# భూ భారతి చట్టంతో విస్తృత ప్రయోజనాలు

- **అవగాహన సదస్సులలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**



**నిజామాబాద్, ప్రతినిధి మనం న్యూస్ ఏప్రిల్ 25 :** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి' (ఆర్.ఓ.ఆర్) చట్టంతో రైతులకు విస్తృత ప్రయోజనాలు కలుగుతాయని, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. నిజామాబాద్ జిల్లా సిరికొండ, ఇందల్వాయి మండల కేంద్రాలలోని రైతు వేదికలలో భూభారతి నూతన చట్టంపై రైతులకు శుక్రవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. భూభారతి చట్టంపై, అందులో పొందుపర్చిన అంశాల గురించి కలెక్టర్ రైతులకు అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం చారిత్రక మార్పు దిశగా ఈ నూతన ఆర్ఓఆర్ చట్టం ఉపకరిస్తుందని, రైతుల భూములకు భరోసా కల్పిస్తుందని సూచించారు. భూ సమస్యలు కలిగిన రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని నాలుగు మండలాలలో దీనిని ఈ నెలాఖరు వరకు ప్రయోగాత్మకంగా అమలు చేస్తారని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వం దృష్టికి వచ్చే ఇతర ఏవైనా అంశాలు, సమస్యలను కూడా పరిశీలించి ఈ చట్టంలో చేర్చడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మే మొదటి వారంలో ప్రతి జిల్లాలో ఒక మండలంలో ప్రయోగాత్మక అమలు జరిపిన మీదట అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహిస్తారని అన్నారు. అధికారులు గ్రామాలకు వచ్చి రైతుల నుంచి భూ సమస్యలపై అర్జీలు స్వీకరించి పరిష్కరించడం జరుగుతుందని సూచించారు. నిర్ణీత కాల వ్యవధిలోపు వాటిని పరిష్కరిస్తారని అన్నారు. తమకు న్యాయం జరగలేదని భావిస్తే రైతులు ఆర్డీఓకు, అనంతరం కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాండ్ ట్రిబ్యునల్ ను కూడా అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. భూ వివాదాల విషయంలో అప్పీలు చేసుకున్న పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం సమకూరుస్తారని సూచించారు. ఈ చట్టం ప్రవేశపెట్టిన ఏడాది కాలం లోపు భూ సంబంధిత సమస్యలపై అర్జీలు పెట్టుకునే అవకాశం కల్పించారని వివరించారు. ఆన్లైన్లో ధరణి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచెల వ్యవస్థ ఉంటుందని, ఈ. చట్టం ద్వారా రైతులకు వారి భూముల వివరాలతో కూడిన భూధార్ కార్డులను కేటాయిస్తారని తెలిపారు. భూ సమస్యలు తెలుసుకుని సులభతరంగా పరిష్కరించేందుకు భూభారతి చట్టం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర, మిగితా అన్ని రకాల భూముల రికార్డులు రెవెన్యూ కార్యాలయంలో నమోదు అయి ఉంటాయని అన్నారు. ఇదివరకటి ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పిల్ వ్యవస్థ లేదని సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిలలో అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ లో ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టంలోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. కాగా, సాదాబైనామా దరఖాస్తుల క్రమబద్ధీకరణకు సంబంధించి కూడా త్వరలోనే ప్రభుత్వం సమగ్ర మార్గదర్శకాలను జారీ చేయనుందని తెలిపారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంలోని కీలక అంశాలైన భూ రికార్డులలో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసు పుస్తకాలు, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, గ్రామ రెవెన్యూ రికార్డులు, రికార్డుల నకలు పొందడం ఎలా అనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.

### సమస్యలు పరిష్కరించాలని వినతి

కాగా, స్థానికంగా నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ప్రజాప్రతినిధులు, రైతులు కలెక్టర్ ను కోరారు. సిరికొండలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో పాల్గొన్న సందర్భంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ మాట్లాడుతూ, కాళేశ్వరం 21, 22 ప్యాకేజీ పెండింగ్ పనులను పూర్తి చేసి, సిరికొండ దర్పల్లి మండలంలోని 50 వేల ఎకరాలకు సాగునీటి వసతి సమకూర్చేలా ప్రభుత్వానికి నివేదిక పంపాలని కలెక్టర్ ను కోరారు. అలాగే, చెరువుల నుంచి నల్లమట్టి తరలించేందుకు రైతులకు అనుమతించాలని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కూడా మట్టి తరలింపునకు అవకాశం కల్పించాలని, రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట ఎరువు విత్తనాలు పంపిణీ చేయాలని, రైతులకు ఇదివరకు 522 సర్వే నెంబర్ లో పంపిణీ చేసిన అసైన్డ్ భూముల సమస్యలు పరిష్కరించి సమగ్ర సర్వే ద్వారా భూముల హద్దులు చూపాలని కోరారు. వీటిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాల ఆధారంగా భారత్ సమ్మిట్



**మంచిర్యాల, 25, ఏప్రిల్, ( మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాలపై ఆధారపడి నేడు ఈ భారత్ సమ్మిట్ నిర్వహించబడుతున్నదని హైదరాబాద్లో నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్ లో ముఖ్యమైన పాత్ర వహిస్తున్నదని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు . శుక్రవారం హైదరాబాద్లో నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్ లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ సామల కిరణ్, ఎమ్మెల్సీ వెంకట్ లతో పాటు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ మాట్లాడారు .సమ్మిట్ ఉద్దేశ్యాలను వివరిస్తూ శాంతి, అహింస, ఆర్థిక సమానత్వం వంటి అంశాలపై చర్చలు జరిగే కీలక వేదికగా ఇది నిలుస్తుందన్నారు . ప్రపంచవ్యాప్తంగా ఉన్న 100 దేశాలకు చెందిన 450 మంది ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరవుతుండటం గర్వకారణమని, తెలంగాణ రాష్ట్రం ఇలాంటి గ్లోబల్ సమ్మిట్ను నిర్వహించడం ఒక గొప్ప గౌరవమని ఎంపీ అన్నారు . ఈ సమ్మిట్ వల్ల యువతకు ఆత్మవిశ్వాసం పెరిగి, అవకాశాలు విస్తరిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ పేరు ప్రపంచ మ్యాప్ లో నిలిపే ఈ కార్యక్రమంలో ఎం.పి ఆసక్తితో పాల్గొన్నారు. విదేశీ ప్రతినిధులతో సమావేశమై అభిప్రాయాలు పంచుకున్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో ప్రభుత్వ రంగ సంస్థలకు ముప్పు

- **తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు**



**మంచిర్యాల, 25, ఏప్రిల్, ( మనం న్యూస్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల ప్రభుత్వ రంగ సంస్థల ఉనికికే పెను ప్రమాదం ఏర్పడిందని బిఆరేస్ పార్టీ అనుబంధ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్ ) నాయకులు అన్నారు . సెంట్రల్ కమిటీ పిలుపుమేరకు శుక్రవారం టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో పర్మనెంట్ ఉద్యోగుల సంఖ్య రోజురోజుకు తగ్గిపోతు న్నదని, కాంట్రాక్టు కార్మికుల సంఖ్య పెరిగిపోతున్నారని ప్రజల జీవన విధానంలో అనేక ఒడిదుడుకులను ఇది సృష్టిస్తుందని, ఆర్థికంగా కార్మికులను తీవ్రంగా దెబ్బతిస్తున్నదని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడి ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంపొందించాలని తమ సంఘం టీబీజీకేఎస్ పలు విధానాలుగా పోరాడుతున్నట్లు తెలిపారు. తెలంగాణ గుండెకాయగా నిలుస్తున్న సింగరేణి సంస్థను కాపాడుకోవడం కోసం కార్మికులు వారి కుటుంబాల సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా తమ కార్మిక సంఘం పని చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో టిబిజిక్స్ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి , బండి రమేష్ , సత్తయ్య , పొగాకు రమేష్ ,అయ్యగారు రమేష్ , మారం శ్రీనివాస్ ,గొర్ల సంతోష్ ,ఉత్తేజ్ రెడ్డి ,మల్లయ్య ,మహిపాల్ రెడ్డి ,రమణ రెడ్డి ,రవి,రాజూ నాయక్ ,గడ్డం సుధాకర్ ,వికాస్ ,పాదం శ్రీనివాస్ ,పాపి రెడ్డి ,మల్లయ్య ,బుస్స రమేశ్ ,వెంగళ కుమారస్వామి,తిరుపతి రావు ,అన్వేష్ ,జాడి శ్రీనివాస్ ,గోవిందగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణే మనందరి లక్ష్యం

- **డీఎంహెచ్ఓ డాక్టర్ బి రాజశ్రీ**




**నిజామాబాద్ మనం న్యూస్ ఏప్రిల్ 25:** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవ మ్ ను పురస్కరించుకొని జిల్లా స్థాయి ర్యాలీ నీ నిజాంబాద్ పట్టణంలోని స్థానిక దుబ్బ పట్టణ ఆరోగ్య కేంద్రం వద్ద జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ మేడం గారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా దుబ్బ ప్రాంత వీధుల్లో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా దోమల నివారణ పై, మనందరి పంతం దోమల అంతం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం, నీటి నిల్వలను తొలగించుడి, మన ఆరోగ్యం మన చేతుల్లో, దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోండి, దోమతెరలను వాడండి, లాంటి నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీనీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం దుబ్బా పట్టణ ఆరోగ్య కేంద్రం యందు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ దోమల వల్ల వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చిగున్గున్యా, ఫైలేరియా, మెదడువాపు లాంటి వ్యాధులను అరికట్టాలని సూచించారు. దోమల నివారణకై తిరిగి పెట్టుబడులు పెట్టాలని, తిరిగి ఊహించాలని, తిరిగి ప్రతి ఒక్కరిని ప్రేరేపించేలా చర్యలు చేపట్టేల ఈ సంవత్సరం నినాదం ఉందన్నారు. ఆశాలు ,ఏఎన్ఎంలు ప్రతిరోజు గృహ సందర్శనలో ఏ రకమైన జ్వరం అయినా రక్తనమోనాలు సేకరించి, మలేరియా నిర్ధారణ పరీక్షలు నిర్వహించి చికిత్స అందించాలని తెలియజేశారు. అదేవిధంగా ఫీవర్ సర్వేను నిర్వహిస్తూ ప్రతి శుక్రవారం నీటి నిల్వలను తొలగించుటకై ఫ్రైడే డ్రైడే ని నిర్వహించాలని, యాంటీ లార్వల్ మెజర్స్ ను క్రమం తప్పకుండా చేస్తూ దోమల నివారణ కై అబెట్ ,టెమీపాస్ లాంటివి స్ప్రే చేయాలన్నారు. జిల్లా కీటక జనీత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ మాట్లాడుతూ జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా ఒక్క మలేరియా కేసు నమోదు కాలేదని మలేరియా నిర్మూలనకై పకడ్బందీ గా చర్యలు తీసు కుంటున్నామన్నారు. రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల నుండి ఒక్క మలేరియా కేసు నమోదు కాని మూడు జిల్లాల్లో నిజామాబాద్ ఒకటి అని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైద్యాధికారినిలు డాక్టర్ శ్రీలత ,డాక్టర్ సుసేన, డాక్టర్ శిఖరా, డాక్టర్ చంద్రకళ, జిల్లా ఆరోగ్య విద్య బోధకులు ఘన్పూర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ మలేరియా అధికారి మహమ్మద్ సలీం, సబ్ యూనిట్ అధికారి గోవర్ధన్, హెచ్ ఇ ఓ లు నటరాజ్, సంతోష్, లింగారెడ్డి, నాగరాజు, ఆరోగ్య పర్యవేక్షకులు శాంతా కుమారి, స్వామి, మధుసూదన్, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

# మేనిఫెస్టో ప్రకారం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

- **పార్ట్ టైం టీచర్ల డిమాండ్**



**కామారెడ్డి, ఏప్రిల్ 25 ( మనం ప్రతినిధి ):** తమ ఉన్నత డిగ్రీలైనా పీహెచ్డీ, నెట్ , సెట్ ప్రదర్శిస్తూ మా ఉన్నత డీగ్రీలతో మాకు న్యాయం చేయండని శుక్రవారం తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలోని పార్ట్ టైం అధ్యాపకులు నాలుగవ రోజు నిరవధిక సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్ట్ టైం అసోసియేషన్ అధ్యాపకులు మాట్లాడారు. తాము అనేక కష్టాలను పడి దేశం, రాష్ట్రంలోనే ఉన్నత చదువులైన పీహెచ్డీ, నెట్, సెట్ లను సాధించామని తెలిపారు. అంతేకాకుండా వివిధ రంగాల్లో పరిశోనలు చేసి ఉన్నత అర్హతలను పొందమని అన్నారు. యూనివర్సిటీల వారు నిర్వహించిన అన్ని రకాల పరీక్షలలో ఉతీర్ణత సాధించి తాము పార్ట్ టైం అధ్యాపకులుగా వివిధ విభాగాలలో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నామని తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు తనిఖీ



**హైదరాబాద్, 25 ఏప్రిల్ (మనం న్యూస్):** దేవరకద్ర మండలంలో శుక్రవారం చౌదర్పల్లి గ్రామంలో ఐ.కె.పి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ను మండలం వ్యవసాయ మార్కెట్ యార్డు లో ఏర్పాటు చేసిన పి. ఏ.సి.ఎస్.ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని,శుక్రవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేశారు. చౌదర్ పల్లి లో ఐ.కె.పి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోళ్లు పరిశీలించారు.ధాన్యం కొనుగోళ్లు మంద గతిన ఉండడం గమనించి కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం ఎప్పటికప్పుడు రైస్ మిల్లకు తరలించాలని ఆదేశించారు. ప్యాడి క్లీనర్ గురించి నిర్వాహకులను కలెక్టర్ ప్రశ్నించారు.ప్యాడి క్లీనర్ రిపేరింగ్ వచ్చింది తీసుకుని రావాలి చెప్పడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే ప్యాడి క్లీనర్ ఏర్పాటు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు.రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని అన్నారు .ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూ.లు బోనస్ అంద చేస్తున్నట్లు తెలిపారు. రైతునుండి ధాన్యం కొనుగోలు తర్వాత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పూర్తి బాధ్యత వహించాలని, ట్యాగ్ చేసిన మిల్లుకు రవాణా చేయాలని సూచించారు. వర్షాల వలన ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.దేవరకద్ర మండల వ్యవసాయ మార్కెట్ యార్డు లో పి. ఏ.సి.ఎస్. సెంటర్ లో ధాన్యం నిల్వలు పరిశీలించారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- **దేవకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**




**హైదరాబాద్, 25 ఏప్రిల్ (మనం న్యూస్):** రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని దేవరకద్ర శాసన సభ్యులు జి.మధు సూధన్ రెడ్డి అన్నారు.శుక్రవారం దేవరకద్ర మండలం శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బిడ్డ ఎ.రేవంత్ రెడ్డి సి.ఎం.గా ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం తీసుకువచ్చిన భూ భారతి చట్టం రైతుల చుట్టం అన్నారు. ఈ చట్టం పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు..గ్రామాల్లో చర్చించాలని రైతులు,మహిళా సంఘాలను కోరారు. ధరణి అనే మహమ్మారిని కె.సి.అర్ నెత్తిన రుద్దారని, ధరణి లో లక్షల భూములు నిషేధిత జాబితా లోకి వెళ్లినట్లు తెలిపారు. కబ్జాలో ఉన్న భూమి రికార్డు లో ఎక్క లేదని అన్నారు ధరణి చట్టం గత ప్రభుత్వం లో నాయకులకు మాత్రమే ఉపయోగ పడినట్లు,సామాన్య ప్రజలకు ఉపయోగ పడ లేదని అన్నారు ధరణి చట్టం ద్వారా అధికారులతో కుమ్మక్కు అయి గత ప్రభుత్వంలో కొందరు భూములు కబ్జా చేశారని తెలిపారు. వాటి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.రైతులకు మేలు చేసే విదంగా క్షేత్ర స్థాయిలో అందరి అభిప్రాయాలను తీసుకుని వివిధ రాష్ట్రాల్లో చట్టం అధ్యయనం చేసి పకడ్బందీగా భూ భారతి చట్టాన్ని రూపొందించినట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజల ప్రయోజనాలు ముఖ్యంమని ఆయన అన్నారు.ధరణి లో ఉన్న లోపాలను గుర్తించిన రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తానని హామీ ఇచ్చి, అన్న మాటకు కట్టుబడి మాటను నిలబెట్టుకుని ఇప్పుడు రైతుల మేలు కోసం భూ భారతిని తెచ్చారని తెలిపారు. రైతు బిడ్డకు మాత్రమే రైతుల కష్టాలు తెలుస్తుందని ఆయన అన్నారు. భూ భారతి అమలుతో రైతులతో పాటుగా భూమి ఉన్న వారందరికీ మేలు జరుగుతుందని, భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,అర్.డి. ఓ నవీన్,నియోజక వర్గ ప్రత్యేక అధికారి,జిల్లా సహకార అధికారి శంకరాచారి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,తహశీల్దార్ కృష్ణయ్య,ఎం.పి.డి. ఓ శ్రీనివాస రావు,తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్స్ను రద్దు చేయాలి

- **ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్**

**మంచిర్యాల, 25, ఏప్రిల్, ( మనం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని, మే-20 న కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ కోరారు. శుక్రవారం కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఏఐటీయూసీ జిల్లా సదస్సు జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ లో నిర్వహించారు .ఈ సందర్భంగా భోగే ఉపేందర్ మాట్లాడుతూ, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని, కార్మికులు ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ కార్పొరేట్ల మెప్పు కోసమే కార్మిక చట్టాలను కుదించాలని చూస్తున్నదని, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని అన్నారు .దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ పతనం ప్రారంభమైందని , ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను మానుకోవాలని లేని పక్షంలో దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ -దత్తు, సురేష్పాపు రావు, రమేష్, జుగాది రావు, తుకరాం, నాయకులు పాల్గొన్నారు.



# విద్యార్థుల కోసం వేసవి విజ్ఞాన శిబిరం

- **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**




**మంచిర్యాల ఏప్రిల్25 మనం ప్రతినిధి:** విద్యార్థుల కొరకు వేసవి విజ్ఞాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా సైన్స్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సైన్స్ వేసవి శిబిరం-2025ను జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిత్య జీవితంలో సైన్స్ ఎంతగా ఉపయోగపడుతుందో విద్యార్థులు నిశితంగా గమనించాలని, వాటి వెనుక ఉన్న సూత్రాలను అర్థం చేసుకోవాలని తెలిపారు. చాలా మంది సైన్స్ సూత్రాలను తెలియకుండా వినియోగిస్తున్నారని, సైన్స్లోని సూత్రాలను తెలుసుకునేందుకు వేసవి శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ అధికారులు చౌదరి శ్రీనివాస్, సత్యనారాయణమూర్తి, జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం కార్యదర్శి మహేశ్వరెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పే స్కేలు ఏరియర్స్ వెంటనే చెల్లించాలి



**బాన్సువాడ, ఏప్రిల్ 25 ( మనం న్యూస్ ) :** ఆర్టీసీ రిటైర్మెంట్ ఉద్యోగుల సంఘం సమావేశం బాన్సువాడ లో శుక్రవారం ఉదయం ఆర్టీసీ డిపో ముందు యస్.కౌసర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముందుగా ఇటీవల పహల్గాం లో జరిగిన ఉగ్రవాదుల దాడుల ను నిరసిస్తూ అమాయకులను ఉగ్రవాదులు చంపడం చాలా దుర్మార్గం అని, ఈ దాడిని ఆర్టీసీ రిటైర్మెంట్ ఉద్యోగుల సంఘం తీవ్రంగా ఖండిస్తుందని అధ్యక్షులు యస్.కౌసర్ తెలిపారు. అనంతరం ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల కు సీనియర్ సిటిజన్స్ కార్డు లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డి.శంకర్ కార్యదర్శి మాట్లాడుతూ ఆర్టీసీ రిటైర్మెంట్ ఉద్యోగుల కు రావాల్సిన 2017 పే స్కేలు ఏరియర్స్ వెంటనే చెల్లించాలని యాజమాన్యం కు డిమాండ్ చేశారు. ఆర్టీసీ రిటైర్మెంట్ ఉద్యోగుల కు 2022 సం.రం నుండి రావాల్సిన రిటైర్మెంట్ డబ్బులు పూర్తిగా ఇంతవరకు చెల్లించక పోవడం అన్యాయం అని, అవి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. యస్.ఆర్. బి.యస్. పెన్షన్ డబ్బులు ప్రతి నెలా 5 లోపు చెల్లించేలా చర్యలు చేపట్టాలని యాజ మాన్యం ను కోరారు. ఆర్టీసీ రిటైర్మెంట్ ఉద్యోగుల కు ప్రభుత్వ పెన్షన్ లేనందున ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఆర్టీసీ రిటైర్మెంట్ ఉద్యోగులకు వర్తించే లా చూడాలని కోరారు.

# 50వ వసంతంలోకి అడుగుపెట్టిన ఆర్కే 7 గని



**మంచిర్యాల, 25, ఏప్రిల్, ( మనం న్యూస్):** నేడు ప్రత్యేకమైన రోజని , శ్రీరాంపూర్ ఆర్కే 7 గని గని 49 వసంతాలను పూర్తిచేసుకుని, నేడు 50వ సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ దినమని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ శ్రీనివాస్ , వివిధ కార్మిక సంఘాల నాయకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు . గని వద్ద ప్రస్థాన స్వర్ణోత్సవ వేడుకలను శుక్రవారం గని వద్ద గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి బాజీసైదా , ఐఎన్టియుసి , శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు లతో కలసి శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ శ్రీనివాస్ ప్రారంభించారు . 50 వ సంవత్సరాల లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గని అధికారులు, కార్మికులు పాల్గొన్నారు మంచిర్యాల జిల్లా రాంపూర్ ఏరియాలోని ఆర్కే 7 గని, తన బొగ్గు తవ్వకం ప్రస్థానాన్ని ప్రారంభించి నేటికి 50 వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భాన్ని పురస్కరించుకుని గని వద్ద స్వర్ణోత్సవాన్ని, సంబరాలను అధికారులు ,కార్మికులు నాయకులు కలసి సంతోషంగా జరుపుకున్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గని ఎన్నో తరాల శ్రమకు, పోరాటానికి, విజయానికి సజీవ సాక్ష్యమని , 1975లో ఒక చిన్న గనిగా మొదలైన ఈ ఆర్కే 7 గని నేడు ఒక పెద్ద వృక్షంగా ఎదిగి, ఎందరో కుటుంబాలకు జీవనాధారంగా నిలిచిందన్నారు . గత ఐదు దశాబ్దాలుగా ఈ గని ఎన్నో ఒడిదుడుకులను చూసిందన్నారు.

# అమెరికా కోసమే చెత్త పనులన్నీ చేశాం

- **ఉగ్రవాదులకు శిక్షణను అంగీకరించిన పాక్..!**

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 25 :** ఉగ్రవాదానికి మద్దతు విషయంలో పాక్ మంత్రి నోరు జారారు. అమెరికా కోసమే ఉగ్రవాదులను పెంచి పోషించామని వ్యాఖ్యానించారు.

తమ గడ్డపై ఉగ్రవాదులే లేరంటూ ప్రగల్భాలు పలికిన పాకిస్థాన్‌కు గట్టి షాక్ తగిలింది. ఉగ్ర సంస్థలకు నిధులు, ఉగ్రవాదులకు శిక్షణ నిజమేనంటూ స్వయంగా ఆ దేశ రక్షణమంత్రే అంగీకరించారు. ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చేసిన వ్యాఖ్యలు దాయాది బుద్ధిని బయటపెట్టాయి. అయితే, అమెరికా కోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ ఆ మంత్రి వ్యాఖ్యానించడం గమనార్హం.



పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ 'స్కై న్యూస్' మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ''ఉగ్ర సంస్థలకు నిధుల సమీకరణ, ఉగ్రవాదులకు శిక్షణ, మద్దతు వంటివి పాక్ చాలాకాలంగా చేస్తోంది? దీనిపై మీ స్పందన ఏంటీ?'' అని జర్నలిస్టు ప్రశ్నించారు. దీనికి ఖవాజా బదులిస్తూ.. ''అమెరికా, బ్రిటన్ సహా పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు మేం ఈ చెత్త పనులన్నీ చేస్తున్నాం. అయితే అది పొరబాటు అని అర్థమైంది. దానివల్ల పాక్ చాలా ఇబ్బందులు పడింది. సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో మేం చేరకపోయి ఉంటే.. పాకిస్థాన్‌కు తిరుగులేని ట్రాక్ రికార్డ్ ఉండేది'' అని అన్నారు. ఇదే ఇంటర్వ్యూలో లష్కరే తోయిబా గురించి ప్రస్తావించారు. అది పాత పేరు అని, ఇప్పుడు తమ దేశంలో దాని ఉనికిలేదని అన్నారు.

మరోవైపు, ఉద్రిక్తతల నేపథ్యంలో సరిహద్దుల్లో పాక్ తన బలగాలను పెంచుతున్నట్లు తెలుస్తోంది. అఫ్గానిస్థాన్ సరిహద్దులతో పాటు బలోచిస్థాన్‌లో ఉన్న మిలిటరీ సిబ్బందిని నియంత్రణ రేఖ వద్దకు పంపిస్తున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. అటు జవాన్‌ల సెలవులను కూడా పాక్ మిలిటరీ రద్దు చేసినట్లు సమాచారం. కొత్త సెలవులను ఆమోదించొద్దని కాప్స్ కమాండర్లను ఆదేశించినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి.

పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి వెనక ''ది రెసిస్టెన్స్ ఫ్రంట్' హస్తం ఉన్నట్లు భద్రతా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఇది పాక్ కేంద్రంగా ఉన్న లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ. దీన్ని భారత ప్రభుత్వం గతంలోనే ఉగ్ర సంస్థగా ప్రకటించింది.

## ఆర్మీ నర్సింగ్ కాలేజ్ వెబ్‌సైట్ హ్యాక్




**జమ్ము, ఏప్రిల్ 25:** పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో.. భారత్‌కు చెందిన 'ఆర్మీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్' వెబ్‌సైట్ లక్ష్యంగా పాకిస్థాన్ హ్యాకర్లు విరుచుకుపడ్డారు.

పహల్గాంలో పాశవిక దాడికి పాల్పడిన ఉగ్రవాదులు.. భారత్‌ను మరింత రెచ్చగొట్టే చర్యలకు దిగుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తాజాగా ఆర్మీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ వెబ్‌సైట్ హ్యాక్‌కు గురైంది. పాకిస్థాన్‌కు చెందిన హ్యాకింగ్ బృందం ఈ చర్యకు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. రెండు దేశాల సిద్ధాంతంపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన హ్యాకర్లు.. హోం పేజీలో ఓ ఇమేజ్‌ను పోస్టు చేశారు. దీనిని ఆర్మీ వర్గాలు అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. అయితే, ఇప్పటికే దీన్ని పరిష్కరించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు సమాచారం.

జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రదాడితో పాకిస్థాన్‌కు సంబంధం ఉందని భారత్ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆ దేశ పౌరులను వెనక్కి పంపించడంతోపాటు సింధూ జలాల ఒప్పందం రద్దు, సరిహద్దు మూసివేత, దౌత్య సంబంధాలను తగ్గించుకోవడం వంటి చర్యలతో భారత్ దీటుగా స్పందిస్తోంది. దీంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న దాయాది దేశం సరిహద్దుల్లో కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. తాజాగా అక్కడి హ్యాకర్లు కూడా భారత వెబ్‌సైట్లు లక్ష్యంగా రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తుండటం గమనార్హం.

# ప్రభుత్వం ఏం చర్యలు తీసుకున్నా.. పూర్తి మద్దతిస్తాం: రాహుల్ గాంధీ

**ఢిల్లీ, ఏప్రిల్ 25:** ఉగ్రదాడిపై కేంద్ర ప్రభుత్వం ఏం చర్యలు తీసుకున్నా తాము పూర్తి మద్దతిస్తామని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. భారతీయులందరూ ఐక్యంగా ఉండటం అవసరమని.. తద్వారా ఉగ్ర చర్యలను, వారి లక్ష్యాలను దీటుగా ఎదుర్కోవచ్చని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని విపక్షాలన్నీ ముక్తకంఠంతో ఖండించాయని, దీనిపై ప్రభుత్వం ఏం చర్యలు తీసుకున్నా తాము మద్దతిస్తామని స్పష్టం చేశారు. శ్రీనగర్‌లో పర్యటించిన రాహుల్.. లెఫ్టినెంట్ గవర్నర్, సీఎంతో భేటీ కావడంతోపాటు ఉగ్రదాడి బాధితులను కలిసి భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. ''సమాజాన్ని విభజించడం, సోదరుల మధ్య తగాదాలు సృష్టించడమే ఉగ్రవాదుల పని. ఈ ఉగ్రచర్యను జమ్మూ కశ్మీర్ మొత్తం ఖండించింది. వీరికి యావద్దేశం పూర్తి మద్దతుగా నిలిచింది. భారతీయులంతా ఐక్యంగా ఉండటం ఎంతో ముఖ్యం. అప్పుడే ఉగ్ర చర్యలను, వారి ప్రయత్నాలను దీటుగా ఎదుర్కోగలం. కశ్మీర్‌తోపాటు దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన వారిపై కొందరు దాడులు చేయడం అత్యంత బాధాకరం. మనందరం ఐక్యంగా ఉండి ఉగ్రవాదాన్ని తరిమికొట్టాలి. లెఫ్టినెంట్ గవర్నర్, ముఖ్యమంత్రితోనూ భేటీ అయ్యా. ఏం జరిగిందో వారు వివరించారు. మా పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని వారిద్దరికీ హామీ ఇచ్చా'' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.



**వరుస సమీక్షలతో ఆర్మీ చీఫ్..**

భారత ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కశ్మీర్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాతోనూ భేటీ అయ్యారు. సరిహద్దులో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులను ఆయనకు వివరించినట్లు సమాచారం. శ్రీనగర్, ఉదంపుర్‌లో పర్యటించిన ఆర్మీ చీఫ్.. కశ్మీర్ లోయలోని ఆర్మీ కమాండర్లు, ఇతర భద్రతా ఏజెన్సీల ప్రతినిధులతో చర్చలు జరిపారు. కాల్పుల విరమణ ఒప్పందానికి పాకిస్థాన్ సైన్యం తూట్లు పొడుస్తున్న వేళ ఈ వరుస సమీక్షలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# రైల్వే ఆస్తులు, కశ్మీరీ పండిట్లే లక్ష్యంగా ఉగ్రవాదుల ప్లాన్?

**జమ్ము,ఏప్రిల్ 25:** కశ్మీర్ లోయలో పనిచేస్తున్న స్థానికేతరులే లక్ష్యంగా ఉగ్రవాదులు దాడులకు ప్రణాళికలు వేస్తున్నట్లు నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. రైల్వే మౌలిక సదుపాయాలు, కశ్మీరీ పండిట్లతోపాటు కశ్మీర్ లోయలో పనిచేస్తున్న స్థానికేతరులే లక్ష్యంగా ఉగ్రవాదులు దాడులకు ప్రణాళికలు వేస్తున్నట్లు నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీంతో భద్రతా దళాలు మరింత అప్రమత్తమైనట్లు అధికారులు వెల్లడించారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం నిఘా వర్గాలు ఈ విషయాలను పసిగట్టినట్లు తెలిసింది.

జమ్మూ కశ్మీర్‌లో పనిచేసే స్థానికేతరులను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. ముఖ్యంగా అక్కడ పనిచేస్తున్న రైల్వే ఉద్యోగుల్లో ఎక్కువ మంది ఇతర రాష్ట్రాల నుంచి వెళ్లినవారే. దీంతో దాడుల ముప్పు దృష్ట్యా రైల్వే భద్రతా సిబ్బంది తమ బ్యారక్ల నుంచి బయటకు రాకుండా ఉండాలని అధికారులు సూచించారు.

మరోవైపు కశ్మీరీ పండిట్ల లక్ష్యంగా దాడులు చేసేందుకు పాకిస్థాన్ ఐఎస్ఐ ప్రణాళికలు వేస్తున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. వీరితోపాటు శ్రీనగర్, గాందెర్‌బల్ జిల్లాల్లోని పోలీసు సిబ్బందికి కూడా హెచ్చరికలు జారీ చేశాయి.



ఉగ్రదాడుల ముప్పు పొంచి ఉందన్న వార్తల నేపథ్యంలో భద్రతాబలగాలు అప్రమత్తమయ్యాయి. రైల్వే ప్రాజెక్టులను ధ్వంసం చేసే ప్రయత్నాలను అడ్డుకునేందుకు స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకుంటూ ఆర్పీఎఫ్ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశాలు వచ్చినట్లు సమాచారం.

# పరువునష్టం కేసులో మేధా పాట్కర్ అరెస్టు

**ఢిల్లీ, ఏప్రిల్ 25 :** ఓ పరువునష్టం కేసులో సామాజిక కార్యకర్త 'నర్మదా బచావో ఆందోళన్' ఉద్యమకారిణి మేధా పాట్కర్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. 2000 నాటి ఈ కేసును ప్రస్తుత ఢిల్లీ లెఫ్టినెంట్ జనరల్‌గా ఉన్న వీకే సక్సేనా దాఖలు చేశారు. దీనిపై ఇటీవల విచారణ జరిపిన న్యాయస్థానం ఆమెకు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఈక్రమంలోనే శుక్రవారం పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆమెను కోర్టు ముందు హాజరుపరచనున్నారు. మేధా పాట్కర్, వీకే సక్సేనాల మధ్య 2000 సంవత్సరం నుంచి న్యాయపోరాటం సాగుతోంది. నర్మదా బచావో ఆందోళన్‌కు వ్యతిరేకంగా ప్రకటనలు ప్రచురించారనే ఆరోపణలపై వీకే సక్సేనాపై ఆమె అప్పట్లో కేసు వేశారు. ఆ సమయంలో ఆయన అహ్మదాబాద్ కేంద్రంగా ఉన్న 'నేషనల్ కౌన్సిల్ ఫర్ సివిల్ లిబర్టీస్' అనే ఎన్జీవోకు చీఫ్‌గా ఉన్నారు. మరోవైపు.. ఓ టీవీ ఛానెల్ ఇంటర్వ్యూలో తనను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడంతోపాటు పరువునష్టం కలిగించేలా పత్రికా ప్రకటన జారీ చేశారని ఆరోపిస్తూ మేధాపాట్కర్‌పై వీకే సక్సేనా సైతం రెండు కేసులు దాఖలు చేశారు.



## సోనియా, రాహుల్‌కు నోటీసులు ఇచ్చేందుకు కోర్టు నిరాకరణ

- **నేషనల్ హెరాల్డ్ కేసు....**

**ఢిల్లీ, ఏప్రిల్ 25 :** నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు నోటీసులు ఇవ్వాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఢిల్లీ కోర్టును ఆశ్రయించింది. కాగా న్యాయస్థానం దీనికి నిరాకరించింది. కొత్త చట్ట నిబంధనల ప్రకారం నిందితులను విచారించకుండా ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోలేమని.. కాబట్టి విచారణకు హాజరయ్యేలా వారికి నోటీసులు ఇవ్వాలని ఈడీ కోరింది. ఈ విషయంలో తాము ఏమీ దాచట్లేదని.. ఈ కేసు




విచారణకు ముందు అభిప్రాయాన్ని వ్యక్తం చేయడానికి గాంధీ కుటుంబానికి అవకాశమిస్తున్నామని ఈడీ అధికారులు తెలిపారు. నోటీసులు ఇచ్చే ముందు, ఏదైనా ఆర్డర్‌ను జారీ చేసేముందు అందులో ఏదైనా లోపం ఉందా అనే విషయాన్ని న్యాయస్థానం పరీక్షించాల్సి ఉంటుందని ప్రత్యేక న్యాయమూర్తి జస్టిస్ విశాల్ గోగ్నే అన్నారు. ఛార్జిషీట్లో సరైన పత్రాలు లేవని..ఆ పత్రాలను దాఖలు చేయాలని ఈడీ అధికారులను న్యాయమూర్తి ఆదేశించారు. వాటిని పరీక్షించిన అనంతరం నోటీసుల జారీపై నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ కేసు విచారణను మే 2వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు కోర్టు పేర్కొంది.

'నేషనల్ హెరాల్డ్' మనీలాండరింగ్ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ.. అందులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురి పేర్లను పేర్కొంది. ఇప్పటికే ఈ కేసుతో ముడిపడి ఉన్న ఆస్తుల స్వాధీనానికి నోటీసులు జారీ చేసిన ఈడీ అధికారులు.. తాజాగా కాంగ్రెస్ ఎంపీలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు ఆ పార్టీ నేతలు శామ్ పిట్రోడా, సుమన్ దుబే పేర్లతో ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లయింట్ దాఖలు చేశారు. దీనిపై కోర్టు విచారణ చేపట్టింది.

# స్వాతంత్ర్య సమరయోధులను అపహాస్యం చేయొద్దు

- **రాహుల్‌కు సుప్రీం మందలింపు**



**ఢిల్లీ, ఏప్రిల్ 25 :** సావర్కర్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ వ్యాఖ్యలను సుప్రీంకోర్టు తప్పుపట్టింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. వీర్ సావర్కర్‌కు మహారాష్ట్ర ప్రజలు ఎంతో గౌరవం ఇస్తారని పేర్కొన్న జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్‌మోహన్లతో కూడిన ధర్మాసనం.. మరోసారి ఇటువంటి వ్యాఖ్యలు చేయొద్దని మందలించింది. స్వాతంత్ర్య సమరయోధులను ఎగతాళి చేయడం తగదని.. మళ్లీ ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. దేశం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులపై ఎవరూ ఇటువంటి వ్యాఖ్యలు చేయడానికి అనుమతించమని పేర్కొంది. వారిని అపహాస్యం చేస్తే ఇకపై కోర్టు సుమోటోగా విచారణ చేపడుతుందని తెలిపింది. సావర్కర్‌పై వ్యాఖ్యల విషయంలో రాహుల్‌పై దాఖలైన కేసులో ఆయనపై క్రిమినల్ చర్యలను సుప్రీంకోర్టు నిలిపివేసింది. రాహుల్‌పై ఫిర్యాదు చేసిన నృపేంద్ర పాండేకు, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి అత్యున్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో తనకు జారీ చేసిన సమన్లను రద్దు చేయడానికి నిరాకరించిన అలహాబాద్ హైకోర్టు ఆదేశాన్ని రాహుల్ గాంధీ సుప్రీంకోర్టులో సవాలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది.

మహారాష్ట్రలో 2022లో మీడియా సమావేశంలో మాట్లాడిన రాహుల్ గాంధీ.. వీర్ సావర్కర్ బ్రిటిష్ సేవకుడని, వారి నుంచి పెన్షన్ కూడా తీసుకున్నారని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు స్వాతంత్ర్య సమరయోధుడైన వీర్ సావర్కర్ను కించపరిచేలా ఉన్నాయని ఆరోపిస్తూ నృపేంద్ర పాండే అనే వ్యక్తి యూపీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా రాహుల్ వ్యాఖ్యలు ఉన్నాయని అందులో పేర్కొన్నారు. అయితే, దీనిపై అనేకసార్లు విచారణకు గైర్హాజరవుతున్న నేపథ్యంలో ఉత్తర్‌ప్రదేశ్లోని న్యాయస్థానం (ACJM) రాహుల్కు రూ.200 జరిమానా విధించింది.

## రష్యాతోనే క్రిమియా..! ట్రంప్ కీలక వ్యాఖ్యలు



**వాషింగ్టన్, ఏప్రిల్ 25:** క్రిమియా రష్యాతోనే ఉంటుందని.. ఈ విషయాన్ని జెలెన్‌స్కీ అర్థం చేసుకుంటారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధానికి ముగింపు పలకాలని ఆకాంక్షిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ... ఆ రెండు దేశాలు చర్చలు జరిపేలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే సమయంలో ఓ ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశారు. క్రిమియా రష్యాతోనే ఉంటుందని స్పష్టం చేశారు.

''క్రిమియాలో అత్యధికంగా రష్యన్ భాష మాట్లాడతారు. ఎంతో కాలంగా సబ్‌మెరైన్లను రష్యా అక్కడ మోహరించింది. ట్రంప్ కాలంలో కాదు.. ఒబామా హయాంలోనే ఇదంతా జరిగింది. ఆ ప్రాంతం రష్యాతో ఉన్న విషయాన్ని జెలెన్‌స్కీ సహా ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుంటారు'' అని టైమ్ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ పేర్కొన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో చర్చలను అడ్డుకుంటూ జెలెన్‌స్కీ యుద్ధాన్ని పొడిగిస్తున్నారని ఆరోపించారు. దక్షిణ ఉక్రెయిన్‌లో నల్ల సముద్రం వెంబడి ఉన్న క్రిమియా .. వ్యూహాత్మక ప్రాంతం. 2014లో రష్యా దానిని స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఇదే అంశంపై మాట్లాడిన ట్రంప్.. క్రిమియా రష్యాతోనే ఉంటుందని చెప్పారు. అయితే, ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులకు పాల్పడుతుండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన.. ఇది సరైన సమయం కాదన్నారు. వారానికి ఐదు వేల మంది సైనికులు ప్రాణాలు కోల్పోతున్నారని, ఇప్పటికైనా శాంతి ఒప్పందం కుదుర్చుకోవాలని పుతిన్‌కు సూచించారు.

మరోవైపు యుద్ధం ముగింపు కోసం చర్చలు జరిపేందుకు ట్రంప్ ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్ మాస్కోకు వెళ్లారు. పుతిన్‌తో ఆయన భేటీ అయ్యే అవకాశాలున్నాయి. ఈ పరిణామాలపై రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ స్పందిస్తూ.. యుద్ధానికి ముగింపు పలికేలా అమెరికాతో ఒప్పందం చేసుకోవడానికి మాస్కో సిద్ధంగా ఉందన్నారు. కొన్ని అంశాలు పరిష్కారం కావాల్సి ఉందన్న ఆయన.. అమెరికా అధ్యక్షుడు సరైన మార్గంలో ఆలోచించడం వల్లే ప్రస్తుతం ఈ చర్చలు సరైన దిశలో ముందుకెళ్తున్నాయని చెప్పారు.

## టారిఫ్లపై చర్చలు లేవ్..

- **ట్రంప్ మాటలు ఉత్తివే: చైనా**

**బీజింగ్, ఏప్రిల్ 25:** అమెరికా విధించిన సుంకాలపై ఆ దేశంతో తాము ఎలాంటి వాణిజ్య ఒప్పంద చర్చలు జరపడం లేదని చైనా పేర్కొంది. చైనా ఉత్పత్తులపై అమెరికా 145 శాతం టారిఫ్లు ప్రకటించడంతో ఇరుదేశాల మధ్య వాణిజ్యయుద్ధం తారస్థాయికి చేరింది. ఈ సుంకాలు తగ్గించడానికి చైనాతో చర్చలు సజావుగానే జరుగుతున్నాయని ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఆయన మాటలను తాజాగా బీజింగ్



ఖండించింది. అగ్రరాజ్యంతో తాము ఎలాంటి వాణిజ్య చర్చలు జరపడం లేదని స్పష్టంచేసింది. చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి గువో జియాకున్ మాట్లాడుతూ.. 'చైనా- అమెరికాల మధ్య వాణిజ్య చర్చలకు సంబంధించిన సంప్రదింపులేవీ జరగడం లేదు. మా మధ్య ఎలాంటి చర్చలు లేవు. వాణిజ్య ఒప్పందం చేసుకోలేదు' అని పేర్కొన్నారు. ఈసందర్భంగా సుంకాలపై చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అయితే, ఆ చర్చలు పరస్పర గౌరవం, సమానత్వంతో ముడిపడి ఉంటాయన్నారు.చైనాపై విధించిన సుంకాలపై ఇటీవల ట్రంప్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశం నుంచి దిగుమతి చేసుకొనే వస్తువులపై సుంకాలు గణనీయంగా తగ్గుతాయని.. కానీ, సున్నాకు మాత్రం రావన్నారు. భవిష్యత్తులో జరిగే చర్చల్లో బీజింగ్తో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించడానికి ప్రయత్నిస్తానన్నారు. ప్రస్తుతం తాము చైనాతో జరుపుతున్న వాణిజ్య చర్చలు సజావుగానే జరుగుతున్నాయని, ఎందుకంటే ప్రతి దేశం అమెరికా మార్కెట్లో ఉండాలని కోరుకుంటుందన్నారు. ఆ దేశంతో తాము ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి ఎదురుచూస్తున్నామన్నారు. ఈ మాటల పైనే చైనా తాజాగా స్పందించింది.

## నీట్ పేపర్ లీకేజీ కేసు.. ప్రధాన నిందితుడి అరెస్టు

**ఢిల్లీ, ఏప్రిల్ 25:** నీట్-యూజీ ప్రవేశపరీక్ష 2024 ప్రశ్నపత్రం లీకేజీ కేసుకు సంబంధించిన ప్రధాన నిందితుడు సంజీవ్ ముఖియాను ఈవోయూ బృందం అరెస్టు చేసింది.

వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన 'నీట్- యూజీ ప్రవేశపరీక్ష 2024'లో ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారం తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ కేసుకు సంబంధించి ప్రధాన నిందితుడైన సంజీవ్ ముఖియాను ఆర్థిక నేర విభాగం (ఈవోయూ) బృందం అరెస్టు చేసింది. గురువారం రాత్రి అతడిని పట్నాలో అరెస్టు చేశామని ఈవోయూ అధికారి నయ్యర్ హుస్సేన్ ఖాన్ వెల్లడించారు.




నీట్ పేపర్ లీకేజీ కేసులో ప్రధాన కుట్రదారుగా సంజీవ్ ముఖియా పేరు వినిపించింది. ఈ వివాదం నేపథ్యంలో అతడు పరారయినట్లు వార్తలు వచ్చాయి. ఇటీవల బిహార్ ప్రభుత్వం సంజీవ్‌పై రూ.3లక్షల నజరానా ప్రకటించింది. ఈక్రమంలోనే అతడు పట్నాలోని ఒక అపార్టుమెంట్లో ఉన్నట్లు సమాచారం అందడంతో అధికారులు అతడిని అరెస్టు చేశారు. ముఖియా అరెస్టుతో పేపర్ లీక్కు కారుకులైన మరింతమంది వ్యక్తుల పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

బిహార్‌లోని నలందా జిల్లా నాగర్‌సోనా ప్రాంతానికి చెందిన సంజీవ్ తొలుత సాబూర్ అగ్రికల్చర్ కాలేజీలో పని చేసేవాడు. అక్కడ పేపర్ లీక్ చేసినట్లు ఆరోపణలు రావడంతో 2016లో అతడిపై వేటు వేశారు. ఆ కేసులో కొన్నాళ్ల పాటు జైలు శిక్ష కూడా అనుభవించాడు. అనంతరం నలందా కాలేజీ నూర్సరయ్ బ్రాంచ్‌లో టెక్నికల్ అసిస్టెంట్‌గా చేరాడు. నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై మధ్యవర్తులు, విద్యార్థులు సహా 14 మందిని బిహార్ పోలీసులు అరెస్టు చేసి విచారించగా.. సంజీవ్ ముఖియా పేరు ప్రధానంగా బయటకొచ్చింది. కాగా.. సంజీవ్ కుమారుడు శివ్‌కుమార్‌కు ఈ వ్యవహారంలో హస్తం ఉన్నట్లు తేలింది. బిహార్ ఉపాధ్యాయ నియామక పరీక్ష పేపర్ లీక్ కేసులో అరెస్టై ప్రస్తుతం జైల్లో ఉన్నాడు. వీరిద్దరూ 'ముఖియా సాల్వర్ గ్యాంగ్' పేరుతో ఓ ముఠాను ఏర్పాటుచేసినట్లు తెలిసింది.

## దేశ ఐక్యతను సవాల్ చేస్తే.. ఊరుకోవద్దు

- **పహల్గాం ఉగ్రదాడిపై సల్మాన్ ఖుర్షిద్**

**హైదరాబాద్, ఏప్రిల్ 25 :** దేశ ఐక్యతను పదే పదే ప్రశ్నించేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే.. తగిన రీతిలో బుద్ధి చెప్పేందుకు కొన్ని నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ విదేశాంగ శాఖ మంత్రి సల్మాన్ ఖుర్షిద్ సూచించారు. హైదరాబాద్ వేదికగా గ్లోబల్ జస్టిస్, సమానత్వం, ప్రగతిశీల సహకారంపై 100కి పైగా దేశాల ప్రాతినిధ్యంతో ప్రొగ్రెసివ్ అలెయెన్స్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే భారత్ సమ్మిట్ 2025 సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'ఈటీవీ భారత్'తో ప్రత్యేకంగా మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన పహల్గాం ఉగ్రదాడి, తదనంతర పరిణామాలపై స్పందించారు. ఈ ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య పెరిగిన ఉద్రిక్తతలపై మాట్లాడుతూ ''ఇది తప్పుల గురించి మాట్లాడాల్సిన సమయం కాదు. జాతీయ ఐక్యతను ప్రదర్శించే సమయం. ఇది మన దేశంపై జరిగిన దాడి. మన సోదరభావం, సామరస్యత, సంస్కృతికి సవాల్. దేశ ప్రజలందరితో పాటు రాజకీయ పార్టీలు పూర్తిస్థాయిలో ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని నిశ్చయించుకున్నాయి. ఈ సమయంలో కేంద్రం నుంచి నిర్దిష్టమైన, దృఢమైన చర్యలు ఉంటాయని ఆశిస్తున్నాం'' అని అన్నారు. పాక్‌తో సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడంపై స్పందించిన ఖుర్షిద్.. పాక్‌ను దెబ్బకొట్టేలా ఇది కేవలం ఒక అడుగు మాత్రమే అని అన్నారు. కానీ, మనకు జరిగిన నష్టానికి ఇది ఓ నిర్ణయాత్మకమైన ప్రతిస్పందన అవుతుందని ఎవరూ విశ్వసించడంలేదని పేర్కొన్నారు. తర్వాత ఏం జరుగుతుందో వేచి చూడాల్సి ఉందని తెలిపారు. దేశ ప్రయోజనాల కోసం కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకున్నా కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి మద్దతు ఇస్తుందని తాము ఇప్పటికే చెప్పామన్నారు. బిహార్లోని మధుబనిలో నిన్న జరిగిన సభలో ప్రధాని నరేంద్ర మోదీ అకస్మాత్తుగా ఇంగ్లీష్‌లో ప్రసంగించడం అసెంబ్లీ ఎన్నికల వేళ రాజకీయ వ్యూహంలో భాగమా? అని వస్తోన్న ప్రశ్నలకు స్పందిస్తూ.. ''ఇది ఎన్నికల ర్యాలీలు లేదా ఎన్నికల సమయం అని మేం అనుకోవడంలేదు. దేశ ఐక్యతపై దాడి జరిగింది. జాతీయ ఐక్యతను బలోపేతం చేయడం మనందరి బాధ్యత. రాహుల్ గాంధీ ఈరోజు ఇక్కడికి రావడానికి బదులుగా కశ్మీర్ వెళ్లడానికి కారణం కూడా ఇదే. గాయాలను నయం చేసేలా యావత్ దేశానికి సందేశం పంపడం కోసమే రాహుల్ అక్కడికి వెళ్లారు'' అని ఖుర్షిద్ చెప్పారు.



# న్యాయవాది నాతి సవేందర్‌ను సన్మానం

- కేసుల్లో ఉన్న నేరస్తులకు శిక్షల అమలు పెరిగినది
- నాణ్యమైన దర్యాప్తు త్వరితగతిన చేస్తున్నాము
- కోర్టులతో సమన్వయంతో పని
- చట్టాన్ని ఉల్లంఘిస్తూ నేరాలకు పాల్పడితే ఏనాటికైనా శిక్షలు తప్పవు
- జిల్లా ఎస్పీ నరసింహా



సూర్యాపేట ఏప్రిల్ 25 (మనం ప్రతినిధి) జిల్లాలోని మోతే పోలీసు స్టేషన్ పరిధిలో 2021 సంవత్సరంలో మూఢనమ్మకాలకు పోయి కన్న కూతురిని నరబలి ఇచ్చిన కేసులో సూర్యాపేట జిల్లా మొదటి అదనపు సెషన్స్ కోర్టు నేరానికి పాల్పడిన తల్లికి ఉరి శిక్ష విధిస్తూ ఈనెల 11 వ తేదిన ఉత్తర్వులు ఇవ్వడం జరిగినది. ఈకేసులో భాగంగా బాధితుల తరపున కేసు వాదనలు వినిపించిన జిల్లా మొదటి అదనపు సెషన్స్ న్యాయస్థానం అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవిందర్ ను శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయం నందు ఎస్పి నరసింహ సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.... కేసుల దర్యాప్తులో పోలీస్ శాఖ సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ నాణ్యమైన దర్యాప్తును కొనసాగిస్తుంది, జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ నందు కోర్టు డ్యూటీ పోలీస్ అధికారి విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ కోర్టులతో సమన్వయంతోపనిచేస్తున్నారన్నారు. బాధితులను, సాక్షులను, నిందితులను సకాలంలో కోర్టులో హాజరుపరిస్తున్నారు అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయం క్రైమ్ రికార్డ్ బ్యూరో నుండి కోర్టులలో ఉన్న కేసుల స్థితిగతులను నిరంతరం పర్యవేక్షణ చేస్తుందని తెలిపారు. నేరాల్లో పక్కా ఆధారాలు సేకరించి రికార్డ్స్ నందు నమోదు చేసి కేసుల దర్యాప్తులో జోడిస్తున్నాము అని పేర్కొన్నారు. పోలీసు వేగవంతమైన చర్యలతో వివిధ నేరాల్లో నేరాలకు పాల్పడ్డ వారికి త్వరగా శిక్షలు అమలు అయ్యేలా పనిచేస్తున్నాము, గత కొంతకాలంగా శిక్షల శాతం పెరిగినది అని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. బాధితులు ఎవరైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీసులకు పిర్యాదు చేయాలి, చట్టపరిదిలో నడుచుకోవాలి, చట్టంపై నమ్మకం కలిగి ఉండాలి అని కోరారు, చట్టాన్ని ఉల్లంఘిస్తూ నేరాలకు పాల్పడితే ఏనాటికైనా శిక్షలు తప్పవు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు పోలీస్ లైజన్ అధికారి హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వం అప్పుల సాకుతో అన్యాయం చేయొద్దు

పి ఆర్ సి డిఎ ఇతర పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి • సీఎం హామీ 3 మాసాలు చెబితే 15 నెలలుగా వేచి చూశాం • ఉద్యోగులకు రావలసిన చట్టబద్ధమైన బిల్లులపై సర్కార్ దృష్టి సారించాలి • సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలి • ఉద్యోగుల హక్కులపరిష్కారాని కై టీఎన్జీవో జేఏసీ నిరంతర పోరాటం • జూన్ 9 న హైదరాబాదులో మహా ధర్నా • విలేకరుల సమావేశంలో జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ జగదీష్



సూర్యాపేట ఏప్రిల్ 25 (మనం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం అప్పుల సాకుతో ఉద్యోగులకు రావలసిన డి ఏ. పి ఆర్ సి . ఇతర పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని టీఎన్జీవో అలాగే జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్. జగదీష్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సెవెన్ స్టార్ హోటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే మూడు నెలలో ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని నేటికీ 15 నెలలు గడుస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు ముఖ్యంగా డి ఏ. పి ఆర్ సి . ఇతర పెండింగ్ బిల్లులు రాక ఉద్యోగులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికే గత ప్రభుత్వంలో బిల్లుల బకాయి తోపాటు గడిచిన 15 నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన ఉద్యోగుల పెండింగ్ బిల్లులకు ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించి చెల్లింపులు చేయాలని దీనిపై ఇప్పటికే ఉద్యోగ సంఘాల నేతలు పలు సందర్భాల్లో ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్కను కలిసి కోరమని గుర్తు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 3.5 లక్షల కోట్లు బిల్లులు పెండింగ్ ఉండగా 7. 5 కోట్లు కోట్ల అప్పులు ఉన్నాయని చెప్పడంతో ఉద్యోగులు ఆందోళన చెందే పరిస్థితి వచ్చింది అన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి సంవత్సరం ప్రభుత్వ విచ్చేదానితో కలిపి 20 శాతం పెరుగుతూ పోతుందని దీంతో వందల కోట్లలో బకాయి పేరుకు పోతుందని అప్పుడు రాష్ట్ర సర్కార్ చెల్లించలేని పరిస్థితి ఏర్పడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కనుక దీనిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి చలవ చూపి ఉద్యోగులకు ప్రత్యేకంగా బడ్జెట్లో నిధులు కేటాయించి చెల్లింపులు చేస్తే ఆర్థికంగా ఉద్యోగుల ఇబ్బందులు తొలగిపోతాయని విజ్ఞప్తి చేశారు అదేవిధంగా ఎన్నికల హామీల్లో భాగంగా సీఎం ప్రభుత్వం అధికారంలోకి రాగానే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ కొనసాగిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వెంటనే సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. అదేవిధంగా గత రెండు మూడు సంవత్సరాలుగా ప్రభుత్వ విధుల నుండి పదవి విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులకు ప్రభుత్వం నుండి రావలసిన బెనిఫిట్స్ అందడం లేదని ఒక పెన్షన్ మాత్రమే క్లియర్ చేస్తూ వస్తున్నారని వారి ఇబ్బందుల్ని కూడా పరిగణంలోకి తీసుకొని వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ క్లియర్ చేసి విశ్రాంత ఉద్యోగులను ఆదుకోవాలని తెలిపారు.

**సబ్ కమిటీ సమావేశం ఊసే లేదు**

ప్రభుత్వ ఉద్యోగులు ఎదురు కుంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటు చేసిందని కానీ నేటి వరకు కమిటీ ఆధ్వర్యంలో ఒక సమావేశం కూడా జరగలేదని అన్నారు. వెంటనే ప్రభుత్వ పెద్దలు స్పందించి ఉద్యోగుల రావాల్సిన అన్ని రకాల బిల్లుల బకాయి. పాత పెన్షన్ కొనసాగింపు పై సబ్ కమిటీ నిర్ణయం తీసుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా జేఏసీ చైర్మన్ ఎస్కె జానిమియా. అడిషనల్ సెక్రటరీ జనరల్. జితేందర్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ. దున్న శ్యామ్. కో చైర్మన్ పండు నాయక్ నల్గొండ జేఏసీ చైర్మన్ మురళి. పుప్పాల రవి. ప్రవీణ్ ఆకాష్ వెంకటయ్య రవి స్వప్న సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మేడేను విజయవంతం చేయాలి



- బిఆర్ఎస్కెవి నియోజకవర్గ అధ్యక్షుడు గౌడ్ చర్ల సత్యనారాయణ

తుంగతుర్తి, ఏప్రిల్ 25,(మనం న్యూస్): మేడే ఉత్సవాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా కార్మికులు, కర్షకులు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని భారత రాష్ట్ర సమితి ట్రేడ్ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌడ్ చర్ల సత్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్మిక సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు.కార్మిక, కర్షకుల హక్కుల సాధన కోసం లాల్ జెండా పోరాటాన్ని గుర్తు చేసుకునే రోజు మేడే అన్నారు.ప్రపంచ కార్మిక దినోత్సవం గా మేడే ను రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు కర్షకులు బిఆర్ఎస్ పార్టీ అభిమానులు ప్రతి గ్రామంలో హాజరై జెండాలను ఎగురవేసి పండగ వాతావరణాన్ని సృష్టించాలని, కార్మికులకు, కర్షకులకు, అభిమానులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గాజుల యాదగిరి, బద్రు, ఈరు, సుమన్, వినోద్, లచ్చు, వీరు, కాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య

- ఎండి అఖిల్ పాషా




వలిగొండ, ఏప్రిల్ 25 (మనం న్యూస్): పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అత్యంత హేయమైన చర్య అని వలిగొండ జామా మజీద్ కమిటీ అధ్యక్షులు ఎండి అఖిల్ పాషా పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ముస్లింలు పహల్గాం ముష్కర దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి నమాజ్ ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకొని దాడికి పూనుకోవడం క్రూరమైన చర్య అని, ఇలాంటి అమానవీయ సంఘటనలు పునరావృతం కాకుండా ఉగ్రముకలను అంతమొందించాలని కోరారు. హింసాత్మక సంఘటనలకు ఇస్లాం పూర్తిగా విరుద్ధమని, ఖురాన్ కు ఇస్లాంకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇమాం రహ్మాత్ రజా, ఎండి యూసుఫ్, దాదా ఫక్రుద్దీన్, ఎండి జిలాని, ఎండి ఖుర్షీద్, ఎండి షరీఫ్, ఎండి జాని పాషా, ఎండి ఎస్దాని, మక్సుద్ ఖాన్, ఎండి షనూర్, సమీయుద్దీన్, యూత్ అధ్యక్షులు ఎండి ఫయాజ్, షరీఫ్, షఫీ, మహమూద్, ఆజం, ఆరిఫ్, జాహేద్, ఆబ్బు, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని గేదెకు గాయాలు

**3800117152300 చెవిపోగు గల గేదె**



కోదాడ,ఏప్రిల్ 25(మనం న్యూస్): కోదాడ పట్టణం బైపాస్ రోడ్డు గుడిబండ ఫ్లై ఓవర్ ముందు గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడడం తో తీవ్రంగా గాయపడి తొంటి తొలగి లేవలేని స్థితి లో ఉన్న గేదెను దారిన వెళ్తూ గమనించిన కట్టకొమ్ముగూడెంనకు చెందిన గొట్టుముక్కల శివ అతని మిత్రులు గమనించి స్వంత ఖర్చులతో స్థానిక ప్రాంతీయ పశువైద్యశాలకు తీసుకురాగా అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య వైద్యం అందించారు.అది ఎవరు కొన్నారో తెలియదు అని చెప్పడం తో గేదె చికిత్స అనంతరం,గేదె సంరక్షణార్థం యజమాని ఆచూకి తెలిసేంతవరకు,శివ ఇంటికే గేదెను పంపించడం జరిగింది.ఇట్టి గేదెను గుర్తించిన వారు ఎవరైనా దాని యజమాని వివరాలు తెలిస్తే కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్ లో లేదా గేదె సంరక్షకులు శివ నెంబర్ 9505516328 కి సంప్రదించవలసినదిగా కోరనైనది.

# ఉగ్ర దాడిని ఖండిస్తూ ముస్లింల నిరసన



భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 25 (మనం న్యూస్): కాశ్మీర్ లోని పహల్గాం లో పర్యాటకులపై ఉగ్ర వాద దాడికి నిరసనగా శుక్రవారం పోచంపల్లి పట్టణ కేంద్రంలో మదీనా మస్జిద్ లో జుమా ప్రార్థనలు నిర్వహించి అనంతరం ఉగ్రవాద దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఉగ్రవాదం నశించాలి అని ముక్తకంఠంతో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఇమామ్ సాబ్ అస్గర్ అలీ మాట్లాడుతూ అమాయకుల ప్రాణాలు బలిగొన్న ఉగ్రవాదాన్ని భారతదేశ నుండి తరిమివేయాలని అన్నారు. ఇస్లాం అనేది కేవలం శాంతిని మాత్రమే బోధిస్తుందని,ఇస్లాంలో ఉగ్రవాదానికి తావులేదని అన్నారు.ప్రేమ సౌభ్రతత్వం కలిగి ఉండాలని చెప్పేది ఇస్లాం అని అన్నారు. ఖురాన్ మొత్తంలో ఎక్కడ కూడా ఎదుటివారికి అన్యాయంగా అక్రమంగా బలిగొనడం, ప్రాణ, ఆస్తి నష్టం చేయమని ఎప్పటికీ కూడా ఇస్లాంలో ఖురాన్ బోధించదు అని చెప్పారు.ఇతరులకు సాయపడాలి,పేదలకు అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ అలీ షరీఫ్,సయ్యద్ సాదక్,మొహ్మద్ అజ్గర్,అబ్దుల్ రహీమ్,మొహమ్మద్ ఖయ్యుమ్,సయ్యద్ వహీద్,సయ్యద్ ఖాజా,సయ్యద్ అబ్బాస్,సయ్యద్ ఫరాద్,సయ్యద్ ఆమ్జాద్,మొహమ్మద్ సమీర్,సయ్యద్ అన్వర్,అబ్దుల్ రెహన్,అబ్దుల్ ఫారన్,మొహమ్మద్ హాజీ తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్ ఉగ్రవాదుల దాడికి నిరసనగా సిపిఐ నాయకుల కొవ్వొత్తులతో ప్రదర్శన



- ఫోటో రైట్ అప్ నిరసన తెలుపుతున్న సిపిఐ నాయకులు

చిలుకూరు, ఏప్రిల్ 25 (మనం న్యూస్ ): కాశ్మీర్ అనంతనాద్ జిల్లాలో పహల్గంలో పర్యటిస్తున్న పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిలో 27 మంది మృతి చెందారు దానికి నిరసనగా చిలుకూరు మండల కేంద్రంలోనీ కోదాడ జడ్చర్ల జాతీయ రహదారిపై సిపిఐ నాయకులు కొవ్వొత్తులతో నివాళులు తెలిపారు.

# రజతోత్సవ సభకు తరలుదాం

- వరంగల్ సభతో కాంగ్రెస్ కు సెగ.
- ఇంటింటికీ,ఊరూరా తరలిరావాలని ప్రజలకు పిలుపు.
- కోదాడ నియోజకవర్గంలో అభివృద్ధి జాడలు ఎక్కడో.
- కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్.



కోదాడ,ఏప్రిల్ 25(మనం న్యూస్): బీఆర్ఎస్ 25 వసంతాల రజతోత్సవ సభతో కాంగ్రెస్ మోసపూరిత హామీలు,దాష్టికం వెల్లడి కానున్నాయని కోదాడ మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి బొల్లం మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు.ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రతి పల్లె, గడప నుంచి ఒక్కొక్కరు చొప్పున హాజరు కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.శుక్రవారం ఆయన వారి నివాసంలో మాట్లాడారు.అమలుకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనలో చేతులెత్తేసిందని విమర్శించారు.ముఖ్యమంత్రిని అని చెప్పుకునే ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ,హుజూర్ నగర్ లో నిధుల వరద.. అభివృద్ధి జాడ ఎక్కడ అని ప్రశ్నించారు.కోదాడలో మా ప్రభుత్వంలో చేసిన అభివృద్దే కనిపిస్తుంది తప్ప కాంగ్రెస్ చేసింది ఏమీ లేదని ధ్వజమెత్తారు.కోదాడ నియోజకవర్గం నుంచి గులాబీ దండు వేల సంఖ్యలో కదలి రావాలని,ప్రతి ఊరికి నియోజకవర్గ కేంద్రంగా బస్సులు,ఇతర వాహనాలు ఏర్పాటు చేస్తున్నామని,పెద్ద ఎత్తున హాజరై కాంగ్రెస్ పై ప్రజాగ్రహాన్ని వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు.ప్రజలు కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారని,కాంగ్రెస్ సంవత్సరన్నర కాలానికే ప్రజాగ్రహానికి గురైందని విమర్శించారు.మళ్లీ కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారని, రజతోత్సవ సభ ద్వారా ఇది స్పష్టం కానుందని పేర్కొన్నారు.కోదాడ నియోజకవర్గంలో అది చేస్తాం ఇది చేస్తామని ఎన్నికల్లో ప్రగల్భాలు పలికి ప్రజలను మోసం చేశారు తప్ప అభివృద్ధి ఏమీ జరగలేదని ఆరోపించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని ధ్వజమెత్తారు.నియోజకవర్గంలో ఎక్కడ ఏం జరుగుతుందో ప్రజలంతా గమనిస్తున్నారని తెలిపారు.ప్రజలు కూడా సభకు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారని,ఇదే కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేకతకు నిదర్శనమని స్పష్టం చేశారు.కేసీఆర్ పై అభిమానం,బీఆర్ఎస్ చేసిన పరిపాలనపై ఇప్పటికీ చర్చించుకుంటున్నారని గుర్తు చేశారు.కెసిఆర్ ప్రసంగం కోసం రాష్ట్ర ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని వివరించారు.

# ఉగ్రదాడి అమానుషం



- కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ జిల్లా అధ్యక్షుడు కాసర్ల గణేష్

తుంగతుర్తి, ఏప్రిల్ 25,(మనం న్యూస్); జమ్ము కాశ్మీర్లోని పహల్గంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య అని కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కాసర్ల గణేష్ అన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తెలియజేస్తూ... మానవత్వాన్ని మరిచి క్రూరంగా హత్యకు పాల్పడిన ఘటన యావత్ దేశాన్ని కలిచివేసింది అన్నారు. ఈ దాడిని కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ జిల్లా కమిటీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ఉగ్ర దాడిలో మృతి చెందిన 28 మంది కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన

సర్కార్ బడుల్లో చక్కగా చదువు చెప్తామని విద్యార్థులకి నమ్మకం కల్గించాలి • విద్యా ద్వారానే సమాజంలో అసమానతలు తొలగిపోతాయి • జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట ఏప్రిల్ 25 (మనం ప్రతినిధి) ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా భోదించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో కోదాడ నియోజకవర్గం పరిధిలోని కోదాడ, మునగాల, నడిగూడెం, అనంతగిరి, చిలుకూరు మండలాలకి చెందిన ఎం ఈ ఓ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో ఫౌండేషన్ లిటరసీ న్యూమరసీ (ఎఫ్ ఎల్ యన్ ) పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ బడుల్లో చక్కగా చదువు చెప్తామని విద్యార్థుల్లో నమ్మకం కల్గించి వచ్చే విద్యా సంవత్సరంకి ఎక్కువ మంది విద్యార్థులు నమోదు అయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ప్రతి రోజు విద్యార్థులకి తెలుగు రాయటం, చదవటం నేర్పించెందుకు ఉపాధ్యాయులు సమయం కేటాయించాలని తెలిపారు. మొదటగా సులభమైన పదాలు నేర్పి తదుపరి కఠినమైన పదాలు నేర్పాలని అర్థం కానీ విద్యార్థులకి వీడియోల ద్వారా తెలుగు, హిందీ భాషలు నేర్పించాలని అన్నారు కోదాడ నియోజకవర్గంలో కొన్ని మండలాలలోని పాఠశాలలో మెరుగైన ఫలితాలు ఉన్నాయని, మిగతా పాఠశాల లో కూడ మెరుగైన ఫలితాలు సాదించాలి అని, దాని కొరకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు భాద్యతగా ఉంటూ గత సంవత్సరం లో జరిగిన వైఫల్యాలు సరిచేసి వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రాథమిక పాఠశాలలో తెలుగు భాష రాయటం, చదవటం అలాగే ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ లో కనీస సామర్థ్యాలు, అలాగే జడ్పి ఉన్నత పాఠశాలలో ఎల్ టి ఐ మొదటి 60 రోజులలో నేర్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.విద్యార్థులకి నేర్పించే పద్ధతులు మారినాయి కానీ ఫలితాలు రావటం లేదని ఇక నుండి మండల స్థాయి లో, జిల్లా స్థాయి లో ఎఫ్ ఎల్ ఎన్ పై సమీక్షలు నిర్వహిస్తామని ప్రతి పరీక్షకి విద్యార్థుల చదువులో పురోగతి ఉండాలని తెలిపారు.ఇక నుండి ప్రతి సంవత్సరం మంచి గా చదివిన విద్యార్థులకి, మంచి ప్రదర్శన చూపెట్టిన ఉపాధ్యాయులకి మండల స్థాయి లో ఒక బహుమతి, జిల్లా స్థాయి లో 3 బహుమతులుఅందజేస్తామని స్పష్టం చేశారు. ప్రతి వారం వీక్లీ సెల్ఫ్ అసెస్ మెంట్ లో వెనకబడిన విద్యార్థులు ఎలా మెరుగుపర్చాలో అలోచించి మంచి సంకల్పంతో పని చేసి ఆలోచనలను ఆచరించేలా ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎఫ్ ఎల్ ఎన్ పై 60 రోజుల కార్యాచరణ లో భాగంగా బృందాలు ఏర్పాటు చేసి పేపర్లు తయారు చేసి ఆగస్టు 15 లోపు అందరికి కనీస సామర్థ్యాలు నేర్పించి జిల్లాలో తెలుగు రాయటం, చదవటం రాని వారు ఉండవద్దు అని, వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి డిజిటల్ క్లాస్ లు నిర్వహించి అర్థం అయ్యేలా భోదించాలని తెలిపారు.మంచి ప్రదర్శన చూపెట్టిన విద్యార్థులకి పెన్నులు, పుస్తకాలు ఇచ్చి అభినందించాలని అన్నారు.విద్యార్థుల పట్ల టీచర్లు స్నేహ పూర్వకంగా ఉంటూ కనీస సామర్థ్యాలు నేర్పాలని ఎం ఈ ఓ లు,కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు విద్యార్థులవారీగా, పాఠశాల వారీగా పరిశీలించాలనిపేర్కొన్నారు ఇప్పటి నుండి ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా అందరు ప్రతి విద్యార్థివి అసెస్ మెంట్ రిపోర్ట్, వార్షిక పరీక్షల రిపోర్ట్, విద్యార్థుల పని తీరు, తెలుగు ఇంగ్లీష్, గణితంలో కనీస సామర్థ్యాలు, ఎఫ్ ఎల్ ఎన్ అలాగే వార్షిక పరీక్షలు పై రిమార్కులు,విద్యా సంవత్సరం లో విద్యార్థులు ఉపాధ్యాయులు చేపట్టిన మంచి కార్యాచరణ, వెనకబడిన విద్యార్థుల జాబితా రూపొందించి వారిని ఎలా మెరుగుపర్చాలనే ప్రణాళికలు సిద్ధం చేసి హెడ్ మాస్టర్ కి అప్పగిస్తే హెడ్ మాస్టర్ పాఠశాల మొత్తం నివేదిక మండల విద్యాధికారికి సమర్పించాలని తెలిపారు. ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని తీవ్రంగా పరిగణించి విద్యార్థుల సంఖ్య పెంచాలని, పాఠశాల లో చేరిన వారికి మెరుగైన విద్యా భోదించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఈఓ ఆశోక్, క్వాలిటీ కో ఆర్డినేటర్ జనార్దన్, ప్లానింగ్ కో ఆర్డినేటర్ శ్రవణ్ కుమార్, ఇంక్లూజివ్ కో ఆర్డినేటర్ రాంబాబు, జనరల్ ఈక్వలిటీ కో ఆర్డినేటర్ పూలమ్మ, ఎం ఈ ఓ లు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పోషకాహార కిట్లను సద్వియోగం చేసుకోవాలి



- డాక్టర్ స్రవంతి

పెన్ పహాడ్ ఏప్రిల్ 25 (మనం న్యూస్): క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార కిట్టులను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్రవంతి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 22 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం పంపిణీ చేసిన పోషకాహార కిట్లను వ్యాధిగ్రస్తులకు పంపిణీ చేసి మాట్లాడుతూ క్షయ వ్యాధి బారిన పడిన బాధితులకు ప్రభుత్వం మెడిసిన్ తో కూడిన పోషకాహార కిట్లను ఉచితంగా అందజేస్తుందని వాటిని ఉపయోగించుకొని క్షయ వ్యాధి నుండి విముక్తులు కావాలని కోరారు వ్యాధిగ్రస్తులు మందులను సక్రమంగా వాడినచో ఆరు నెలల్లోనే ఈ వ్యాధికి ముగింపు పలకొచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ ఎల్.శశిరేఖ,ఎం పి హెచ్ ఈ ఓలు భూతరాజు శ్రీనివాసులు, భూతరాజు సైదులు,ఫార్మసిస్ట్ అనిల్,ఎల్ టి లింగాల రాజు, ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎం లు, హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు...

# పెండింగ్ భూ సమస్యలకు భూభారతితో మోక్షం

- కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ
- 30 రోజుల్లో మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం.
- రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు





వెంకటాపురం, ఏప్రిల్ 25, మనం ప్రతినిధి: ధరణి కారణంగా యేండ్ల తరబడి పెండింగ్ లో ఉన్న రైతు భూ సమస్యలకు భూభారతి చట్టం ద్వారా మోక్షం కలగనుందని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. వెంకటాపురం మండలం పాత్రాపురం గ్రామం లోని రైతు వేదికలో నిర్వహించిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం రైతుల పాలిట శాపంగా మారిందని అన్నారు. ఏ తప్పూ చేయకుండానే రైతులను, అధికారులను ధరణి దోషులుగా నిలబెట్టిందని పేర్కొన్నారు. ధరణి చట్టంలోని లోపాలు రైతులు, అధికారుల మధ్య గొడవలు సృష్టించేలా చేశాయని, రైతులను ఆత్మహత్యలకు ఉసిగొల్పాయని అన్నారు. ఈ నేపథ్యంలో ఎంతోమంది మేధావులు, రాజకీయ నాయకులు, రైతు సంఘాల నాయకులు, అధికారులతో చర్చించి మెరుగైన ఆర్ఓఆర్ చట్టాన్ని రూపొందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రులు నిర్ణయించారని తెలిపారు. వారి సూచనలు, సలహాలు మేరకు భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భారతి చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వివరించారు. ఈ చట్టం ద్వారా పేరుకుపోయిన భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని అన్నారు. భూభారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ ఉండడం ద్వారా రైతులు అన్ని స్థాయిల్లో ఉన్న అధికారులకు అప్పీలు చేసుకోవచ్చని అన్నారు. కోర్టుల చుట్టూ తిరగాల్సిన పనిలేదని చెప్పారు. వారసత్వ భూముల మ్యూటేషన్ కు ఈ చట్టంలో సత్వర పరిష్కారం లభిస్తుందని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కొత్త చట్టం వల్ల రైతులకు, ప్రజలకు చేకూరే ప్రయోజనాలు, చట్టంలో పొందుపర్చిన కీలక అంశాల గురించి అవగాహన కల్పించారు. ధరణి రికార్డులను భూభారతిలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా భూముల రికార్డుల విషయంలో తప్పులు ఉంటే, ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారులు గ్రామాలకు వచ్చి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. ఈ అర్జీలను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా తప్పులను సవరిస్తారని, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. మొదటి అంచెలో ఆర్డీఓ అప్పీలును పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటారని, అయినా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాండ్ ట్రిబ్యునల్ ను కూడా అప్పీలు చేసుకునేందుకు భూభారతి చట్టం అవకాశం కల్పిస్తుందని వివరించారు. రైతులు భూ సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, నిర్దిష్ట కాల వ్యవధిలో వాటిని పరిష్కరించి, రైతుల భూములపై వారికి హక్కులు ఏర్పరుస్తూ, వారికి పూర్తి భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టా పాస్ బుక్కులలో సమగ్ర వివరాలతో, హద్దులను పేర్కొంటూ భూమి పటం (మ్యాప్) పొందుపరుస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు సర్వే మ్యాప్ రూపొందించి పట్టా పాస్ బుక్కుకు జత పరుస్తారని అన్నారు. ఆధార్ తరహాలోనే భూముల వివరాలతో కూడిన భూధార్ నెంబర్ కేటాయిస్తారని తెలిపారు. ఈ చట్టంలో ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు కూడా హక్కుల రికార్డు ఉంటుందన్నారు. ఎవరైనా మోసపూరితంగా హక్కుల రికార్డులు తారుమారు చేసి ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే అలాంటి పట్టాలను రద్దు చేసే అధికారం భూభారతి ద్వారా అధికారులకు కల్పించారని వివరించారు. ధరణిలో కొన్ని భూ సమస్యల పరిష్కారానికి అవకాశం ఉండేది కాదని, అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ప్రస్తుతం తహసీల్దార్, ఆర్డీఓ లకు దరఖాస్తులు చేసుకుని సమస్యలు పరిష్కరించుకునేలా భూభారతి వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు.. సాదాబైనామా పెండింగ్ దరఖాస్తులను కోర్టు స్టే విధించడం వల్ల ధరణిలో పరిష్కరించేందుకు అవకాశం లేకపోయిందని, ప్రస్తుతం కొత్త ఆర్ ఓ ఆర్ చట్టంలో పెండింగ్ దరఖాస్తులను ఆర్డీఓలు పరిశీలించి క్రమబద్ధీకరిస్తారని తెలిపారు. అర్హులైన రైతులు ఈ చట్టంపై అవగాహనను పెంపొందించుకుని, భూ సమస్యలు ఉంటే గ్రామ సభలలో అధికారులకు అర్జీలు అందించి పరిష్కరించుకోవాలని, ధరణి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. తో కలసి మండల పరిధి లోని కళ్యాణ లక్ష్మి, షాది ముభారాక్ చెక్కులను 15 మంది లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అప్పలనాయుడు, తహసిల్దార్ లక్ష్మీ రాజయ్య, మండల వ్యవసాయ శాఖ అధికారి నవీన్, స్థానిక అధికారులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం తో షెడ్యూల్ చట్టాల ఉనికికి పెను ప్రమాదం

- ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి..
- సివిల్ కోర్టుల వలే ఎల్ టి ఆర్ కోర్టు కు ప్రాధాన్యత ఇవ్వాలి...
- పేసా చట్టానికి లోబడి భూభారతి చట్టాన్ని అమలు చేయాలి...
- సమగ్ర భూ సర్వే నిర్వహించాలని డిమాండ్..



వెంకటాపురం (మనం న్యూస్) ఏప్రిల్ 25: స్వతంత్ర అనంతరం, స్వతంత్రానికి పూర్వం వచ్చిన ఏజెన్సీ చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని, పాలకుల ఉదారవాద నిర్లక్ష్యపు విధానాల కారణంగా షెడ్యూల్ చట్టాల ఉనికికి పెను ప్రమాదం సంభవించింది అని ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. భూ భారతి చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చిన సందర్భంగా వెంకటాపురం మండలం లోని పాత్రాపురం రైతు వేదికలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, జిల్లా కలెక్టర్ దివాకరా టి ఎస్ రైతుల తో శుక్రవారం అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా కలెక్టర్ భూ భారతి చట్టాన్ని గురించి రైతులకు సమగ్రంగా వివరించారు.పార్లమెంట్ చట్టాలు అయిన ఎల్టీఆర్, పేసా చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం చేసిన చట్టాలు అతిక్రమించ రాదని నర్సింహా మూర్తి కలెక్టర్ దివాకరా టి ఎస్ ని కోరినారు.గత ప్రభుత్వం తెచ్చిన 2020 పట్టాదారు పాసు పుస్తకాల చట్టం ఎల్టీ ఆర్ చట్టాన్ని ఉల్లఘించిందన్నారు. అదే విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించడం అత్యంత బాధాకరం అన్నారు. భూ భారతి చట్టం ఆదివాసీలకు ఎలాంటి భరోసా కలిగించ నుందని నర్సింహా మూర్తి కలెక్టర్ ని ప్రశ్నించారు. నకిలీ సెటిల్మెంట్ పట్టాలను నియంత్రించడం లో నూతన చట్టం ఎలాంటి పాత్ర పోషిస్తుందని అన్నారు. షెడ్యూల్ ఏరియాలో వలస గిరిజనేతరుల అక్రమ పట్టాలను ముందుగా గుర్తించి రద్దు చేయాలనీ కోరినారు.1/59, 1/70, చట్టాలు అమల్లోకి వచ్చాక వలస గిరిజనేతరులు వేలాది ఎకరాల భూములు కబ్జా చేసారని అన్నారు. అందుకే షెడ్యూల్ ఏరియాలో సమగ్ర భూ సర్వే నిర్వహించాలని అన్నారు. రాజ్యాంగ బద్దత కలిగిన 1/70 చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన చట్టాలు ఉల్లంఘిస్తున్నాయని కలెక్టర్ కు తెలిపారు. ఆబాది, గ్రామ కంఠ భూములకు షెడ్యూల్ ఏరియాలో నూతన చట్టం ద్వారా గిరిజనేతరులకు పట్టాలు జారీ చేయరాదు అన్నారు. 2014 ముందు జరిగిన సాదా బైనామాలకు మాత్రమే ఈ చట్టం లో ప్రాధాన్యత ఉంటుందని కలెక్టర్ చెప్పడం తో ఎల్ టి ఆర్ చట్టం అమల్లో ఉన్న ఈ ప్రాంతం లో సాదా బైనామా ను ఎలా ఇంప్లిమెంట్ చేస్తారని కలెక్టర్ ని నిలదీశారు. పేసా చట్టం ప్రకారం లేదా ఎల్టీఆర్ కోర్టు ద్వారా షెడ్యూల్ ఏరియాలో భూ వివాదాలను పరిష్కరించాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినారు. ఇతర ఏ పద్ధతులు ద్వారా ఇక్కడ పరిష్కరించలేమని అన్నారు. అనంతరం కలెక్టర్ దివాకరా టి ఎస్ మాట్లాడుతూ ఎల్టీ ఆర్ చట్టానికి భూ భారతి చట్టం ద్వారా ఎటువంటి విఘాతం కలగబోదని హామీ ఇచ్చారు. భూ భారతి చట్టం లో ప్రతి సమస్యకు పరిస్కారం దొరుకుతుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమం లో నాయకులు, చింత సమ్మయ్య, కుంజ మహేష్, పాయం రాంబాబు, అలెం కృష్ణారావు, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజుపేట జామియా మజ్జిద్ అధ్యకుడిగా ఎండి ఇషాక్ ఎన్నికయ్యారు




మంగపేట, (మనం ప్రతినిధి) ఏప్రిల్ 25: మంగపేట మండలం రాజుపేట గ్రామంలో గల జామియా మజీద్ యిమామియా లో ఈరోజు శుక్రవారం నమాజ్ అనంతరం జామియా మసీద్ కమిటీని ముస్లిం సోదరులు అందరు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా ఎండి ఇషాక్, ఉపాధ్యక్షుడిగా ఎం డి అబ్దుల్, సెక్రటరీగా షేక్ అక్బర్, కోశాధికారి గా ఎండి కీసర్, జాయింట్ సెక్రెటరీ గా ఎస్ డి ఉమ్మర్ ను ఎన్నుకోవడం జరిగింది.

## మిస్సింగ్ కేసును హత్యగా గుర్తించిన పోలీసులు



- అక్రమ సంబంధమే కారణం
- వివరాలు వెల్లడించిన కామారెడ్డి సబ్ డివిజన్ ఎఎస్పీ చైతన్య రెడ్డి

కామారెడ్డి క్రైమ్, ఏప్రిల్ 25 ( మనం న్యూస్ ): అదృశ్యమైన వ్యక్తి హత్య చేయబడిన కేసుకు సంబంధించి పోలీసుల విచారణలో కీలక విషయాలు బహిర్గతమయ్యాయని కామారెడ్డి సబ్ డివిజన్ ఎఎస్పీ చైతన్య రెడ్డి తెలిపారు. ఈమేరకు ఆమె మీడియాకు వివరాలు వెల్లడించారు. కామారెడ్డి జిల్లా రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇసన్నపల్లికి చెందిన గొల్ల తిరుపతి(45) గత ఏడాది కాలం నుంచి కనిపించకపోవడంతో అతని అన్న గొల్ల నాగమల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామారెడ్డి పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదైంది. ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాలతో ఎఎస్పీ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో విచారణ బృందం ఏర్పాటు చేశారు. పోలీసుల విచారణలో మిస్సింగ్ కేసు హత్య కేసుగా గుర్తించగా అనేక అనుమానాస్పద అంశాలు వెలుగులోకి వచ్చాయి. గతంలో గల్ఫ్ దేశంలో పనిచేసిన గొల్ల తిరుపతి ఇటీవల తన గ్రామానికి తిరిగొచ్చాడు. దాంతో అతని భార్య మనెవ్వకు అదే గ్రామానికి చెందిన కందూరి లింబయ్య ( మాజీ సర్పంచి భర్త)తో ఏర్పడిన అక్రమ సంబంధం అడ్డంకిగా మారింది. దీంతో కందూరి లింబయ్య తన స్నేహితులు అయిన షేక్ హయ్యత్ అలియాస్ భాషా, దర్ని లింబయ్యకు తిరుపతిని హత్య చేయడానికి డబ్బులు ఇచ్చాడు. ఈ నలుగురు కలిసి పథకం ప్రకారం., ఫిబ్రవరి 19, 2024న రాత్రి మందు తాగుదామని చెప్పి, తిరుపతిని కారులో ఎక్కించుకుని దర్పల్లి మండలం డొంకల్ గ్రామ శివార్లలోని అటవీ ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ తిరుపతికి మందు తాగించి మత్తులో ఉన్న సమయంలోనే తిరుపతి మెడకు టవల్ తో గట్టిగా లాగి హత్య చేశారు. అనంతరం వెంట తీసుకెళ్లిన పెట్రోల్ పోసి శవాన్ని ఎవరూ గుర్తుపట్టకుండా తగులబెట్టారు. మరుసటి రోజు కాలిపోయిన ఎముకలను అక్కడే గొయ్యి తీసి పూడ్చి పెట్టారు. నిందితులు చూపిన ఆధారాలతో తహసీల్దార్ ఆధ్వర్యంలో గురువారం మృతునికి సంబంధించిన అవశేషాలు బయటకు తీశారు. కేసులో ఇంకా దర్యాప్తు కొనసాగుతుందని ఏఎస్పీ తెలిపారు. నలుగురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి హత్యకు వాడిన కారు, రెండు మోటార్ సైకిళ్లు, 3 సెల్ఫోన్లు, 10 వేల నగదు ఇతర వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## రైతులు సమర్పించిన దరఖాస్తులను క్యాటగిరి వారీగా సేకరణ



కామారెడ్డి, ఏప్రిల్ 25 ( మనం ప్రతినిధి ) లింగంపేట్ మండలంలో జరుగుతున్న రైతు సదస్సులలో రైతులు సమర్పించిన దరఖాస్తులను క్యాటగిరి వారీగా సేకరణ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం లింగంపేట్ మండల తహసీల్దార్ కార్యాలయంలో రైతు సదస్సుల దరఖాస్తులను పొందుపరచడం తీరును కలెక్టర్ పరిశీలించారు. మండలంలో గురువారం వరకు 12 రెవిన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించినట్లు, ఇప్పటి వరకు పలు రకాల సమస్యలపై 1416 దరఖాస్తులు రావడం జరిగాయని తెలిపారు. ప్రతీ దరఖాస్తును పరిశీలించాలని సూచించారు. సదస్సుల అనంతరం దరఖాస్తులపై ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఎల్లారెడ్డి ఆర్డీఓ మన్నే ప్రభాకర్, తహసీల్దార్ సురేష్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మీ సేవా కేంద్రంలో భూ సమస్యలపై దరఖాస్తు సమర్పిస్తే
# చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది

- కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




కామారెడ్డి, ఏప్రిల్ 25 ( మనం ప్రతినిధి ):14 ఏప్రిల్ 2025 నుండి మీ సేవా కేంద్రంలో భూ సమస్యలపై దరఖాస్తు సమర్పిస్తే భూ భారతి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, భూ భారతి చట్టం పై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా శుక్రవారం జుక్కల్ మండల కేంద్రంలోని రైతువేదిక, బిచ్కుంద మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని, చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్థానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసిజిలో క్రమబద్దీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ , స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్త ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఆధార్ తరహాలో రైతులకు భూదార్ కార్డుల జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఇంతే నివృత్త చేసుకోవచ్చని తెలిపారు. గతంలో ధరణీలో అప్పీలు కు ఆస్కారం లేనందున సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని, ప్రస్తుతం తహసీల్దార్ ఇచ్చిన తీర్పులో అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు, ఆర్డీఓ తీర్పులో అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు. చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. హక్కుల రికార్డుల్లో ఉన్న వ్యక్తి లైసెన్సు గల సర్వేయర్ తో భూమి సర్వే చేయించుకొని మ్యాప్ తయారు చేయించుకున్నట్లయితే మండల సర్వేయర్ సరి చూసిన తర్వాత తహసీల్దార్ పాసుపుస్తమలో సర్వే మ్యాప్ ను ఉంచడం జరుగుతుందన్నారు. ఏ మైన భూ సమస్య ఉంటే సదరు పార్టీలకు నోటీసులు జారీ చేయాలని ఎవిడెన్స్ రికార్డు చేయాలనీ స్పీకింగ్ ఆర్డర్స్ స్పష్టమైన రీమార్కులతో నమోదు చేయాలని తెలిపారు. ప్రస్తుతం మీ సేవలో దరఖాస్తు పెడితే భూ భారతి చట్ట ప్రకారం విచారణ చేపట్టి నిర్ణీత సమయంలోగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దీర్ఘకాలిక సమస్యలపై విచారణ చేసి స్పీకింగ్ ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం లింగంపేట్ మండలంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుచున్నదని తెలిపారు. ప్రజలందరూ భూ భారతి పై అవగాహన కల్పించుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పంటలు సాగు చేసే పొలాల్లో ఫాం పాండ్స్ నిర్మించుకోవాలని, భూ గర్భ జలాలు అంతరించి పోతున్న తరుణంలో వర్షపు నీటిని భూమిలోకి ఇంకిపోయేవిధంగా ఫాం పాండ్స్, ఇంకుడు గుంతలు, కాంటూరు కందకాలు ఏర్పాటుచేసుకోవాలని రైతులకు సూచించారు. వీటి నిర్మాణాలవలన భూగర్భ నీటి సాంద్రత పెరుగుతుందని తెలిపారు. ప్రతీ గ్రామ పంచాయతీలో కనీసం 5 ఫామ్ పాండ్స్ నిర్మించాలని, ఉపాధి హామీ పథకం క్రింద ఈ పనులు చేపట్టవచ్చని తెలిపారు. ఉపాధి హామీ సిబ్బంది రైతులకు వివరించి ప్రోత్సహించాలని తెలిపారు. జుక్కల్ లో జరిగిన అవగాహన సదస్సులో రైతులు రమేష్, రాములు మాట్లాడుతూ రైతుల సమస్యలు దృష్టిలో పెట్టుకొని భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. స్థానిక అధికారులు ద్వారా సమస్యలు పరిష్కరించే విధంగా చట్టం తేవడం మంచి పరిణామం అని అన్నారు. అంతకుముందు చట్టం పై రూపొందించిన వివరాలను ఆయా తహసీల్దార్లు వివరించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు భూ భారతి పై రూపొందించిన వీడియో ప్రదర్శించారు. ఈ సదస్సులో ఆయా మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు, పలువురు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం



సుల్తానాబాద్ ఏప్రిల్ 25 (మనం న్యూస్): సుల్తానాబాద్ మండలం సాంబయ్యపల్లి శివారులోని గర్రెపల్లి చెరువులో గుర్తు తెలియని మహిళ(40-45) మృతదేహం శుక్రవారం లభ్యమైంది. ఎస్సై శ్రావణకుమార్ తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని మహిళ మృతదేహం కుళ్లిన స్థితిలో ఉండగా జీన్స్ ప్యాంటు, ఒకదానిపై ఒకటిగా మూడు షర్టులు వేసుకొని ఉందని, ఆమె ప్యాంటు జేబులో మధ్యప్రదేశ్ కు చెందిన లేఖన్ సింగ్ పేరుతో కలిగిన పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన డెబిట్ కార్డు లభించింది. ఎవరైన ఆచూకి తెలిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ లేదా ఎస్సై సెల్ నెంబర్ 8712656511కు సమాచారం అందించాలన్నారు.



# అందుకు అంగీకరించినట్లే
## పాక్ ఉప ప్రధాని వ్యాఖ్యలపై డానిష్ కనేరియా ఫైర్



జమ్ముకశ్మీర్ లోని పహల్గాం ఘటనపై పాకిస్థాన్ ఉప ప్రధాని ఇషాక్ దార్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు విమర్శలకు దారితీశాయి. ఉగ్రవాదులను 'స్వాతంత్ర్య సమరయోధులు' అంటూ పిచ్చి ప్రేలాపనలు చేశారు. దీనిపై ఆ దేశ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించాడు. ఇప్పటికే పాక్ ప్రధాని మౌనంగా ఉండటంపై ప్రశ్నల వర్షం కురిపించిన సంగతి తెలిసిందే.

''పాకిస్థాన్ ఉప ప్రధాని ఉగ్రవాదులను ఫ్రీడమ్ ఫైటర్స్ అంటూ సంబోధించారు. ఇది అవమానకరమే కాకుండా.. ఉగ్రవాదానికి మేం మద్దతిస్తున్నాం, ప్రోత్సహిస్తున్నామంటూ బహిరంగంగా అంగీకరించినట్లు అయింది'' అని డానిష్ పోస్టు పెట్టాడు. ఇప్పటికే పాకిస్థాన్ ఉగ్రవాదులను కాపాడటంతోపాటు ఆశ్రయం కల్పించడంపై డానిష్ సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తూనే ఉన్నాడు. తాను పాక్ లేదా ఇక్కడి ప్రజలకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం లేదని స్పష్టంచేశాడు.

''నేను ఇక్కడ పాకిస్థాన్ లేదా దేశ ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడటం లేదు. ఉగ్రవాదం చేతిలో పాక్ తీవ్రంగా బాధపడుతోంది. శాంతి కోసం నిలబడే నాయకత్వం అవసరం ఉంది. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించేవారు కాదు. నేను గర్వంగా పాక్ క్రికెట్ జెర్సీని ధరించా. మైదానంలో నా చెమటను చిందించా. చివరికి నన్ను ట్రీట్ చేసిన విధానం కూడా పహల్గాం బాధితులకు భిన్నంగా లేదు. హిందువుగా ఉన్నందుకే లక్ష్యంగా మారా. ఉగ్రవాదాన్ని సమర్థించేవారు సిగ్గుపడాలి. హంతకులను రక్షించేవారు సిగ్గుపడాలి. నేనెప్పుడైనా మానవత్వం, వాస్తవం వైపే నిలబడతా. పాకిస్థాన్ ప్రజలు కూడా ఇలానే ఉంటారని భావిస్తున్నా. వారిని తప్పుదోవ పట్టించొద్దు'' అని సుదీర్ఘమైన పోస్టు పెట్టాడు. జమ్మూకశ్మీర్ లో చోటుచేసుకున్న ఉగ్రదాడి ఘటనపై పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్ స్పందించకపోవడంపై ఆ దేశ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా విమర్శలు గుప్పించాడు. ప్రధాని షరీఫ్ కు వాస్తవం తెలుసంటూ వ్యాఖ్యానించాడు.

## పాక్ అథ్లెట్కు ఆహ్వానంపై నీరజ్ చోప్రా ఆవేదన



పాకిస్థాన్ జావెలిన్ త్రో స్టార్ అర్షద్ నదీమ్ను భారత్కు ఆహ్వానించడంపై భారత జావెలిన్ హీరో నీరజ్ చోప్రా విమర్శలు ఎదుర్కొంటున్నాడు. పహల్గాం ఘటన నేపథ్యంలో ప్పా సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోన్న సంగతి తెలిసిందే. ఇలాంటి సమయంలో పాక్ అథ్లెట్ను ఆహ్వానించాల్సిన అవసరం లేదని పలువురు అభిప్రాయపడ్డారు. మే నెలలో బెంగళూరు వేదికగా ఎన్సీ క్లాసిక్ జావెలిన్ ఈవెంట్ జరగనుంది. ఈక్రమంలో తనపై వస్తున్న విమర్శలకు నీరజ్ చోప్రా స్పందించాడు. చోప్రా కూడా ఆర్మీకి చెందిన వ్యక్తి కావడం గమనార్హం. ఈసందర్భంగా తన కుటుంబం పైనా అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తంచేశాడు.

''సాధారణంగా నేను తక్కువగా మాట్లాడతా. అలాగని తప్పు అని భావించిన వాటికి వ్యతిరేకంగా మాట్లాడను అనే అర్థం కాదు. దేశంపై నా ప్రేమ విషయానికొస్తే ఏమాత్రం వెనకడుగు వేయను. అలాగే నా కుటుంబంపై గౌరవంగా ఉంటా. నీరజ్ చోప్రా క్లాసిక్ ఈవెంట్కు అర్షద్ నదీమ్ను ఆహ్వానించడంపై చాలామంది నాపై వ్యాఖ్యలు చేశారు. అందులో చాలావరకు అసభ్యకరమైనవి ఉన్నాయి. వారు నా కుటుంబాన్ని కూడా వదల్లేదు. నేను అథ్లెట్గానే అర్షద్ను ఆహ్వానించాను తప్ప, ఇందులో మరే ఉద్దేశం లేదు. ఎన్సీ క్లాసిక్ లక్ష్యం అత్యుత్తమ అథ్లెట్లను భారత్కు తెప్పించడమే. ప్రపంచవ్యాప్త క్రీడా కార్యక్రమాలను నిర్వహించగలమని చెప్పేందుకే. ఇదంతా సోమవారానికి ముందే జరిగింది. పహల్గాంలో ఉగ్రదాడికి ముందే ఇలాంటి నిర్ణయం తీసుకున్నాం. ఆ తర్వాత 48 గంటల్లో చాలా మార్పులు జరిగాయి. అర్షద్ ఎన్సీ క్లాసిక్కు హాజరుకావడమనే ప్రశ్నే ఉత్పన్నం కాదు. ఎప్పుడైనా నా దేశ ప్రయోజనమే నా మొదటి ప్రాధాన్యం. ఈ ఘటనలో నా దేశ ప్రజలను పోగొట్టుకున్నా. వారి కుటుంబాలకు మద్దతుగా నిలుస్తా. పహల్గాం విషయంలో నాకు బాధతోపాటు కోపమూ ఉంది.''

## IPL-2025





గతేడాది టీ20 ప్రపంచ కప్పు టీమ్ఇండియా కైవసం చేసుకుంది. టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాటర్ రోహిత్ శర్మ. ఇక ఫైనల్లో కీలక ఇన్నింగ్స్ ఆడిన ఆటగాడు విరాట్ కోహ్లీ. అనూహ్యంగా వీరిద్దరూ ఆ వెంటనే పొట్టి ఫార్మాట్కు వీడ్కోలు పలికేశారు. అంతా షాక్.. ఎందుకలాంటి నిర్ణయం తీసుకున్నారనే చర్చ మొదలైంది. ఇప్పుడు ఐపీఎల్లో వారి ఆటతీరు చూశాక.. కాస్త తొందరపడ్డారేమో అనిపిస్తోంది.

ఐపీఎల్ 2025 సీజన్లో ఆరెంజ్ క్యాప్ రేసులోకి విరాట్ కోహ్లీ దూసుకొచ్చాడు. ప్రస్తుతం 392 పరుగులతో రెండో స్థానంలో నిలిచాడు. ఇందులో ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ప్రతి బంతిని స్టాండ్స్లోకి పంపిద్దామని భావించడు. రోహిత్ మాత్రం మొదటి బంతి నుంచే ఎటాకింగ్ గేమ్ ఆడేస్తాడు. అది కొన్నిసార్లు జట్టుకు మంచి చేసినా.. త్వరగా పెవిలియన్కు చేరడం వల్ల వ్యక్తిగతంగా ఎలాంటి ఘనతలు అందుకోలేకపోతుంటాడు. ఈసారి ఐపీఎల్లో కూడా రోహిత్ ఇంపాక్ట్ ప్లేయర్గానే బరిలోకి దిగుతున్నాడు. ఒక మ్యాచ్లో బెంచ్కే పరిమితం కావాల్సి వచ్చింది. తొలి ఆరు మ్యాచుల్లో అతడు చేసిన పరుగులు 82

## రో - కో సూపర్ ఫామ్..

తొమ్మిది మ్యాచుల్లో 65.33 సగటుతో పరుగులు చేయడం గమనార్హం. గత టీ20 ప్రపంచ కప్ ఫైనల్లో కోహ్లీ 76 పరుగులు చేశాడు. మిగతా ఏడు మ్యాచుల్లో చేసినవి కేవలం 75 కావడం గమనార్హం. ఆ తర్వాత ఆడిన ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ తరఫున రెండో టాప్ స్కోరర్. అది వన్డే ఫార్మాట్. కుదురుకోవడానికి కాస్త సమయం తీసుకోవచ్చు. కానీ, తీవ్ర పోటీ ఉండే ఐపీఎల్లో తొలి బంతి నుంచే బాదుడు మొదలుపెట్టాలి. ఈ విషయంలో కోహ్లీ ఒకేసారి రెండు రకాల పాత్రలను పోషించాడు. వికెట్ పడినప్పుడు లేదా సహచర బ్యాటర్ ఎటాకింగ్కు వెళ్లినప్పుడు తాను యాంకర్ పాత్ర పోషించాడు. జట్టుకు అవసరమైన సందర్భంలో దూకుడూ ప్రదర్శించాడు. తాజాగా రాజస్థానా కీలకమైన ఇన్నింగ్స్తో కోహ్లీ అదరగొట్టాడు. ఐపీఎల్ 8వ సీజన్ లో కోహ్లీ తన జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఛాంపియన్గా నిలపాలనే ఏకైక లక్ష్యంగా ఆడుతున్నట్లు కనిపిస్తోందని మాజీల అభిప్రాయం. ప్రతి మ్యాచ్లోనూ గెలుపు కసి అతడిలో కనిపిస్తోంది.

విరాట్తో పోలిస్తే రోహిత్ శర్మ ఆటతీరు పూర్తి భిన్నం. ఇద్దరూ ఓపెనర్లుగా వస్తున్నారు. కానీ, విరాట్ పరుగులు. ఇందులో ముంబయి గెలిచినవి మూడు. ఎప్పుడైతే వరుసగా రెండు హాఫ్ సెంచరీలు చేశాడో.. అక్కడ్నుంచి ముంబయి ప్లేఆఫ్స్ రేసులో ముందుకొచ్చింది. గత రెండు మ్యాచుల్లోనూ ఆ జట్టు విజయం సాధించింది. రోహిత్ వరుసగా 76, 70 పరుగులు చేసి జట్టును గెలిపించాడు.

ప్రస్తుతం రోహిత్, విరాట్ ఫామ్ను చూస్తుంటే.. అసలు వీరెందుకు టీ20లను వదిలేశారా? అనిపిస్తోంది. అయితే, గత ఏడాది కొన్ని మ్యాచుల్లో వారి ఆటను చూశాక విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. ఫామ్ తాత్కాలికం.. క్లాస్ శాశ్వతం అనే నానుడి ఇప్పుడు రోహిత్ - కోహ్లీకి సరిగ్గా సరిపోతుంది. రోహిత్ వయసు మరో ఐదు రోజుల్లో 38 ఏళ్లకు చేరుతుంది. కోహ్లీ వయసు ఇంకా 36 ఏళ్లే. గతంలో 40 సంవత్సరాలు వచ్చినా మంచి ఆటతీరు ప్రదర్శించిన క్రికెటర్లను చూశాం. ఇటీవల విరాట్ ఓ మాట అన్నాడు.. ఒలింపిక్స్లో టీమ్ఇండియా ఫైనల్కు చేరితే తాను ఆడేందుకు సిద్ధంగా ఉంటానన్నాడు. లాస్ ఏంజెలెస్ వేదికగా 2028లో ఒలింపిక్స్ జరుగుతాయి. ఇందులో క్రికెట్కు చోటు దక్కిన సంగతి తెలిసిందే. అంటే మరో మూడేళ్లపాటు ఇదే ఫామ్ను కొనసాగిస్తూ వెళ్తానని పరోక్షంగా చెప్పినట్లైంది. ఇక రోహిత్ విషయంలో స్పష్టత లేదు. హిట్మ్యాన్ తన రిటైర్మెంట్ను వెనక్కి తీసుకోవడం అసాధ్యమే. ఎన్ని సాధించినా వన్డే ప్రపంచ కప్ గెలిస్తేనే అసలైన మజా వస్తుందని ఇప్పటికే రోహిత్ తన మనసులోని మాట వెల్లడించాడు. అంటే, మరో రెండేళ్ల తర్వాత (2027) జరగబోయే వన్డే కప్ కోసం ఇప్పట్నుంచే రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. అయితే, ఇప్పుడు వీరిద్దరి ఆటతీరు చూశాక.. వచ్చే ఏడాది పొట్టి కప్ బరిలోకి దిగాలని కోరుకునేవారూ లేకపోలేదు. మరి రో - కోఏం చేస్తారో చూడాలి మరి..!

## ప్రపంచంలో నాకు అదే పెద్ద అవార్డు : నాని



ప్రస్తుతం 'హిట్ 3' ప్రచారంలో బిజీగా ఉన్నారు నాని. మే 1న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో యాంకర్ సుమతో ఆయన ముచ్చటించారు. మిమ్మల్ని చిరంజీవి ప్రశంసించడం ఎలా అనిపించింది అని అడగ్గా.. ''ఆ ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. ఆయన ఎన్నో జనరేషన్స్ ను చూశారు. ఆయన కెరీర్ లో 75 శాతం పూర్తయిన తర్వాత నేను ఇండస్ట్రీకి వచ్చాను. అలాంటి వ్యక్తికి నాపై నమ్మకం ఉందంటే అంతకుమించిన ఆనందం ఉంటుందా.. ఆయన ప్రశంస నాకు ప్రపంచంలోనే పెద్ద అవార్డు'' అని సమాధానమిచ్చారు.

**విశ్వక్ సేన్, అడివి శేష్ 'హిట్ 3'లో కనిపిస్తారా?**

నాని: వాళ్లు ఉన్నారో, లేరో చెప్పను. కానీ, ఇందులో చాలా సర్ ప్రైజ్ లు ఉంటాయి.

**నాని ఎవరంటే ఏం చెబుతారు?అసిస్టెంట్ డైరెక్టర్, యాక్టర్, నిర్మాత?**

నాని: కచ్చితంగా యాక్టర్ అనే చెబుతాను. అదే నా వృత్తి. డైరెక్షన్ వైపు వెళ్లే ఆలోచన లేదు.

**'ది ప్యారడైజ్' గురించి చెప్పండి?**

నాని: అది చాలా డిఫరెంట్ ఫిల్మ్. యాక్షన్ డ్రామా. ఇప్పటివరకూ అలాంటి సినిమా రాలేదు.

**హీరోలకు మీరిచ్చే సలహా ఏంటి?**

నాని: సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీకి వచ్చి గుర్తింపుతెచ్చుకున్న వాళ్లు ఎంతోమంది ఉన్నారు. అప్కమింగ్ హీరోలు కూడా వాళ్లని చూసి మొదటి సినిమాకే గుర్తింపు రావాలి అనుకుంటారు. కానీ, వాళ్లు ఎంతో కష్టపడితేనే గుర్తింపు వచ్చిందనేది తెలుసుకోవాలి. 'అష్టా చమ్మా' కంటే ముందు నుంచే నేను ఇండస్ట్రీలో ఉన్నాను. 7 ఏళ్లు కష్టపడితే ఆ సినిమాలో అవకాశం వచ్చింది.

**మీరు అందుకున్న మొదటి రెమ్యూనరేషన్ ఎంత? మీరు నిర్మాత అయ్యాక ఇచ్చిన రెమ్యూనరేషన్ ఎంత?**

నాని: నిర్మాత అయ్యాక నేను ఇచ్చిన రెమ్యూనరేషన్ గుర్తులేదు. నేను తీసుకున్న మొదటి శాలరీ రూ.4000. దానికంటే ముందు ఒక సినిమాకు వర్క్ చేసినందుకు రూ.2500 చెక్ ఇచ్చారు. అది బౌన్స్ అయింది. నేను దాన్ని ఇప్పటికీ దాచి పెట్టుకున్నాను.




## 'రాజాసాబ్'.. టీజర్ అలర్ట్



కథానాయకుడు ప్రభాస్.. దర్శకుడు మారుతి కలయికలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'ది రాజాసాబ్'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ కథానాయికలు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా నుంచి మే నెలలో టీజర్ రానున్నట్లు ఇప్పటికే వార్తలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. కాగా, ఇప్పుడీ అంశంపై దర్శకుడు మారుతి సామాజిక మాధ్యమాల వేదికగా పరోక్షంగా హింట్ ఇచ్చారు. తాజాగా ఆయన ఓ ఆటో వెనకున్న 'రాజాసాబ్..' పోస్టర్ ను ఎక్స్ లో పంచుకుంటూ.. దానికి ''హై అలర్ట్.. మే మధ్య నుంచి వేడి గాలులు మరింత పెరగనున్నాయి'' అని ఓ ఆసక్తికర వ్యాఖ్యను జోడించారు. దీంతో మే నెల మధ్యలో ఈ చిత్ర టీజర్ విడుదల కానుందని పరోక్షంగా స్పష్టత వచ్చినట్లయింది. ఇప్పటికే ఈ టీజర్ కు సంబంధించిన గ్రాఫిక్స్ పనులు పూర్తయ్యాయని.. విదేశాల నుంచి ప్రభాస్ తిరిగి రాగానే తనతో డబ్బింగ్ పూర్తి చేసి టీజర్ విడుదల తేదీని అధికారికంగా ప్రకటిస్తారని తెలుస్తోంది.

రొమాంటిక్ కామెడీ హారర్ థ్రిల్లర్ గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో ప్రభాస్ రెండు విభిన్న పాత్రల్లో కనువిందు చేయనున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ సినిమా ఈ ఏడాది చివర్లో థియేటర్లలోకి వచ్చే అవకాశముంది. ఈ చిత్రానికి సంగీతం: తమన్, ఛాయాగ్రహణం : కార్తీక్ పళని.



## 'రామాయణం' ఫస్ట్ ఛాయిస్ సాయి పల్లవి కాదట!

బాలీవుడ్ లో తెరకెక్కుతున్న ప్రెస్టీజియస్ చిత్రాల్లో నితీశ్ తివారి డైరెక్ట్ చేస్తున్న 'రామాయణం' కూడా ఒకటి. ఈ సినిమాలో రణ్ బీర్ కపూర్ రాముడిగా, అందాల భామ సాయి పల్లవి సీతగా నటిస్తున్నారు. రావణాసురుడిగా యశ్ నటిస్తున్నాడు. అత్యంత భారీ బడ్జెట్ తో ఈ సినిమాను రూపొందిస్తున్నారు.

అయితే, ఈ మెగా ప్రాజెక్ట్ లో తొలుత సీత పాత్ర కోసం సాయి పల్లవి కంటే ముందు వేరొక హీరోయిన్ ఆడిషన్ ఇచ్చినట్లు తెలిపింది. ఆమె ఎవరో కాదు.. 'హిట్-3' మూవీతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తున్న శ్రీనిధి శెట్టి. 'కేజీయఫ్' చిత్రంతో పాన్ ఇండియా స్థాయిలో ఆమె మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత 'రామాయణం' సినిమాలో సీత పాత్ర కోసం ఆమె ఆడిషన్ ఇచ్చినట్లు తాజాగా పేర్కొంది.

కానీ కేజీఎఫ్ సినిమాలో యశ్ పక్కన హీరోయిన్గా చేసిన తర్వాత, ఆయన రావణుడిగా, తాను సీతగా నటిస్తే ప్రేక్షకులకు నచ్చదేమో అనే ఫీలింగ్ కలిగిందని ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో పేర్కొంది. దీంతో సీత పాత్రలో నటించే అవకాశం సాయి పల్లవి దక్కించుకున్నట్లు తెలుస్తోంది. ఇక 'హిట్-3'లో తన పాత్ర ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా ఉండబోతుందని శ్రీనిధి చెప్పుకొచ్చింది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.